

టౌన్ ప్లానింగ్‌పై ఏసీబీ ఆకస్మిక తనిఖీ

రికార్డుల నిర్వహణలో లోపాలు.. రెవెన్యూ వసూళ్లపై పర్యవేక్షణ కరువు
మధ్యవర్తులపై అనుమానాలు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఆగస్టు 18న ఏసీబీ కరీంనగర్ రేంజ్ అధికారులు చేపట్టిన తనిఖీలో పలు పరిపాలనా లోపాలు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, రెవెన్యూ వసూళ్ల పర్యవేక్షణలో లోపాలు ఉన్నట్లు గుర్తించామని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని కార్యాలయ రికార్డులు, రెవెన్యూ సంబంధిత లావాదేవీలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, విభాగం మొత్తం పనితీరును ఏసీబీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డుల పర్యవేక్షణ, నిర్వహణతో పాటు రెవెన్యూ వసూళ్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, పిటిషన్ల పరిష్కారంలో పెండెన్సీ, ఫీల్డ్ ఎంక్వైరీలకు సంబంధించిన జవాబుదారీతనం వంటి అంశాల్లో లోపాలను గుర్తించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు.

2లో



2లో

బొగ్గు... పునరుత్పాదక విద్యుత్తు.. సింగరేణి

ద్విముఖ వ్యూహం

మరో 40 ఏళ్లూ థర్మల్‌కు డిమాండ్ ఉండొచ్చు
బొగ్గు ఉత్పత్తి పెంపునకు కార్యాచరణ.. సౌర విద్యుత్తు, కీలక ఖనిజాలపై దృష్టి.. రాష్ట్ర విద్యుత్తు అవసరాలకు సమష్టి ప్రణాళికలు

గోదావరిఖని,ప్రభాతవార్త: ఒకవైపు దేశ విద్యుత్తు అవసరాలకు కీలకమైన బొగ్గు ఉత్పత్తిని పెంచడం.. మరోవైపు కాలానుగుణంగా పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరించడం.. ఇదే సింగరేణి భవిష్యత్ వ్యూహమని సంస్థ చైర్మన్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి వెల్లడించారు. దేశ ఇంధన భద్రతకు బొగ్గు ప్రాధాన్యం ఇప్పట్లో తగ్గదని, మరో నాలుగు దశాబ్దాల వరకు థర్మల్ విద్యుత్తుకు డిమాండ్ ఉండే అవకాశముందని పేర్కొన్నారు. అందుకే బొగ్గు ఉత్పత్తిని పెంచుతూనే సౌర విద్యుత్తు, కీలక ఖనిజాల రంగాల్లోనూ సంస్థ కార్యకలాపాలను విస్తరిస్తోందన్నారు.హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పోలో బుధవారం భారత ఇంధన భద్రత-విద్యుత్తు ఉత్పత్తి అంశంపై జరిగిన గోష్ఠిలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా దేశ ఇంధన అవసరాలకు సింగరేణి బొగ్గును అందిస్తోందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా భవిష్యత్తులోనూ అధిక మొత్తంలో బొగ్గును అందించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించుకుంటోందన్నారు.



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

గురువారం 20, ఆగస్టు 2026 16 పేజీలు



రహదారులే అభివృద్ధికి బాటలు..

పెద్దపల్లి అభివృద్ధికి రూ.1,700 కోట్లతో రహదారి పనులు
సుల్తానాబాద్ బైపాస్‌కు మంజూరు కోసం కృషి
రూ.219.67 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన
ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేస్తాం: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

2లో

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రహదారుల అభివృద్ధితోనే ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుందని, మెరుగైన రవాణా సౌకర్యాలతో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గత పదేళ్లలో రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,700 కోట్ల విలువైన పనులకు అనుమతులు ఇచ్చిందని తెలిపారు. సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో రూ.219.67 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి

ఆయా గ్రామాల వాసులకు సమాచారం ఇవ్వాలి.. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలో భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాల యాల సముదాయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. భూముల రీ సర్వే ప్రక్రియ, వివిధ అంశాలపై తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.



2లో

రహదారులే అభివృద్ధికి బాటలు..

పెద్దపల్లి అభివృద్ధికి రూ.1,700 కోట్లతో రహదారి పనులు

సుల్తానాబాద్ బైపాస్‌కు మంజూరు కోసం కృషి

రూ.219.67 కోట్ల రహదారి పనులకు శంకుస్థాపన

ఏడాదిలోపు పెద్దపల్లి బైపాస్ పూర్తి చేస్తాం: కోమటిరెడ్డి వెంకటరెడ్డి

సుల్తానాబాద్, ప్రభాతవార్త: రహదారుల అభివృద్ధితోనే ప్రాంతీయ ప్రగతి సాధ్యమవుతుందని, మెరుగైన రవాణా సౌకర్యాలతో పరిశ్రమలు, వ్యాపారాలు విస్తరించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. పెద్దపల్లి జిల్లాలో గత పదేళ్లలో రూ.900 కోట్ల విలువైన రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని, ప్రస్తుత ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రూ.1,700 కోట్ల విలువైన పనులకు అనుమతులు ఇచ్చిందని తెలిపారు.సుల్తానాబాద్ మండలం గరేపల్లిలో రూ.219.67 కోట్ల విలువైన హైబ్రిడ్ యాన్యుటీ మోడల్ (హెచ్ఏఎం), నాన్‌ప్లాన్ రహదారి అభివృద్ధి పనులకు బుధవారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్‌చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు, జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్‌తో కలిసి శంకుస్థాపన చేశారు.

ఏడాదిలోపు బైపాస్ పూర్తి

పెద్దపల్లి ప్రజలు మంచి నాయకుడిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. ప్రభుత్వ విప్ విజయరమణారావు ఎప్పుడూ నియోజకవర్గ అభివృద్ధిపైనే దృష్టి సారించి పనిచేస్తున్నారని ప్రశంసించారు. ప్రభుత్వం ఏర్పడిన నెలలోపే పెద్దపల్లి బైపాస్ రహదారికి నిధులు మంజూరు చేశామని, ప్రస్తుతం పనులు కొనసాగుతున్నాయని చెప్పారు. ఏడాదిలోపు బైపాస్ పనులు పూర్తి చేసి ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.రాష్ట్రంలో ఆర్‌అండ్‌బీ శాఖ పరిధిలో రూ.13 వేల కోట్లతో, పంచాయతీరాజ్ శాఖ పరిధిలో రూ.17 వేల కోట్లతో రహదారి పనులు జరుగుతున్నాయని చెప్పారు. హెచ్ఏఎం విధానంలో ప్రభుత్వం 40 శాతం, కాంట్రాక్టర్ 60 శాతం నిధులు భరించే విధంగా పనులు చేపడుతున్నామని తెలిపారు. గరేపల్లిలో శంకుస్థాపన చేసిన పనులు రెండేళ్లలో పూర్తి చేస్తామని, వారం రోజుల్లోనే క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభమవుతాయని వెల్లడించారు.

సుల్తానాబాద్ బైపాస్‌కు కృషి

హైదరాబాద్ నుంచి రామగుండం వరకు కొత్త గ్రీన్‌ఫీల్డ్ రహదారి నిర్మాణంపై కేంద్ర మంత్రితో చర్చలు జరిపామని కోమటిరెడ్డి తెలిపారు. ప్రతిపాదిత రహదారిలో సుల్తానాబాద్ బైపాస్‌ను చేర్చి మంజూరు చేయించేందుకు కృషి చేస్తామని చెప్పారు. రహదారి భద్రతా నిబంధనలను ప్రతి ఒక్కరూ పాటించాలని, ప్రమాదాల నివారణకు వాహనదారులు, ప్రజలు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

రహదారులకు భారీ నిధులు

గత పది సంవత్సరాల్లో పెద్దపల్లి జిల్లాలో రూ.900 కోట్ల రహదారి పనులు మాత్రమే మంజూరయ్యాయని మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు తెలిపారు. ప్రస్తుత ప్రభుత్వం వచ్చిన తర్వాత రూ.1,700 కోట్ల పనులకు అనుమతులు ఇచ్చిందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి సహకారంతో ఈ అభివృద్ధి సాధ్యమైందని చెప్పారు. రహదారుల అభివృద్ధితో రైతులు, వ్యాపారులు తమ ఉత్పత్తులను వేగంగా మార్కెట్లకు తరలించుకునే అవకాశం కలుగుతుందన్నారు. పెద్దపల్లి జిల్లాలో రైస్‌మిల్లులు అధికంగా ఉన్న నేపథ్యంలో గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందని తెలిపారు. గత రెండున్నరేళ్లుగా ఎలాంటి కోతలు లేకుండా రైతుల నుంచి కనీస మద్దతు ధరకు ధాన్యం కొనుగోలు చేస్తున్నామని చెప్పారు.

ప్రత్యామ్నాయ పంటల వైపు మళ్లాలి

ఎల్‌నినో పరిస్థితుల నేపథ్యంలో రైతులు నీటిని పొదుపుగా వినియోగించుకుంటూ ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించాలని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సూచించారు. ముఖ్యంగా ఆయిల్‌పామ్ సాగును విస్తరించాల్సిన అవసరం ఉందన్నారు. ఆయిల్‌పామ్ పరిశ్రమ ప్రారంభానికి మరో 6 వేల ఎకరాల సాగు అవసరమని తెలిపారు.వ్యవసాయ యాంత్రీకరణ, డ్రిప్, స్ప్రింక్లర్, రుణమాఫీ వంటి కార్యక్రమాలకు ప్రభుత్వం భారీగా నిధులు వెచ్చించిందన్నారు. రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచడంతో పాటు పంటలను కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నామని తెలిపారు.

రూ.82 కోట్లతో పెద్దపల్లి బైపాస్

పెద్దపల్లి బైపాస్ రహదారికి రూ.82 కోట్లు మంజూరు చేయించామని ప్రభుత్వ విప్ చింతకుంట విజయరమణారావు తెలిపారు. భూసేకరణకు అవసరమైన మరో రూ.27 కోట్లను ముఖ్యమంత్రి సహకారంతో త్వరలో విడుదల చేయిస్తామని చెప్పారు. ఏడాదిలోపు బైపాస్ పూర్తి చేసి ఆర్‌అండ్‌బీ మంత్రి చేతుల మీదుగా ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.జూలపల్లి మండల కేంద్రంలో రూ.15 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు, కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంలో రూ.7.35 కోట్లతో నాలుగు లేన్ల రహదారి, సెంట్రల్ లైటింగ్ పనులు చేపడుతున్నామని తెలిపారు. గంగారం, ఉషన్నపల్లి, పాండిల్ల గ్రామాల్లో రూ.17 కోట్లతో సింగిల్ లేన్ రహదారులను డబుల్ లేన్‌గా విస్తరించే పనులకు శంకుస్థాపన చేశామని చెప్పారు.

సుల్తానాబాద్ బైపాస్ అత్యవసరం

సుల్తానాబాద్ ప్రాంతంలో తరచూ ప్రమాదాలు జరుగుతున్నందున బైపాస్ నిర్మాణం అత్యవసరమని విజయరమణారావు అన్నారు. రాజీవ్ రహదారి పరిధిలో సుల్తానాబాద్ బైపాస్ నిర్మాణానికి అవకాశం ఉందని, భూసేకరణ పూర్తి చేయాల్సి ఉందన్నారు. బైపాస్ మంజూరుకు ఆర్‌అండ్‌బీ, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రులు ప్రత్యేక చొరవ తీసుకోవాలని కోరారు.పెద్దపల్లి నియోజకవర్గంలో గోదాముల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉందన్నారు. ఒక్క పంట కాలంలో 2.40 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం, 40 వేల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న కొనుగోలు చేశామని తెలిపారు. మరో 60 వేల మెట్రిక్ టన్నుల గోదాముల సామర్థం, 5 వేల మెట్రిక్ టన్నుల కోల్డ్ స్టోరేజ్ మంజూరు చేయాలని కోరారు.

సంక్షేమానికి ప్రాధాన్యం

ప్రస్తుత ప్రభుత్వం కఠిన ఆర్థిక పరిస్థితుల్లోనూ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోందని మంత్రి తుమ్మల తెలిపారు. మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం, రూ.500కే గ్యాస్ సిలిండర్, సన్నబియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డుల మంజూరు వంటి పథకాలు అమలు చేస్తున్నామని చెప్పారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో రూ.200 కోట్లతో యంగ్ ఇండియా పాఠశాలలు నిర్మిస్తున్నామని తెలిపారు.పెద్దపల్లి నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇళ్ల పథకం కింద మొదటి ఏడాదిలో 3,500 ఇళ్లు మంజూరు చేయగా, ప్రస్తుతం మరో 2 వేల ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు మంత్రి శ్రీధర్‌బాబు తెలిపారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అర్హత కలిగిన పేద కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామని చెప్పారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.శ్రీరాములు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, సుల్తానాబాద్ మున్సిపల్ చైర్మన్ రాధాకృష్ణ, పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య, గోదావరిఖని డిప్యూటీ మేయర్ పారుపల్లి ఎల్లయ్య, మార్కెట్ కమిటీ చైర్మన్లు మల్లారెడ్డి, తిరుపతిరెడ్డి, ప్రజాప్రతినిధులు, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు పునరుత్పాదక విద్యుత్తు.. సింగరేణి ద్విముఖ వ్యూహం

మొదటిపేజీ తరువాయి

థర్మల్‌కు ఇప్పట్లో ప్రత్యామ్నాయం లేదు

పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్నప్పటికీ, దేశంలో విద్యుత్తు డిమాండ్ నిరంతరం పెరుగుతోందని బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు. స్థిరమైన విద్యుత్తు సరఫరాకు థర్మల్ విద్యుత్తు కీలకంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. మరో 40 ఏళ్లపాటు బొగ్గు ఆధారిత విద్యుత్తుకు డిమాండ్ ఉండవచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిని తగ్గించడం కాకుండా అవసరాలకు అనుగుణంగా పెంచడం సింగరేణి బాధ్యతగా భావిస్తోందన్నారు.

కొత్త రంగాల వైపు అడుగులు

కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థగా కాకుండా ఇంధన రంగంలో బహుముఖ సంస్థగా ఎదగాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటికే థర్మల్, సౌర విద్యుత్తు రంగాల్లోకి అడుగుపెట్టిందని, కీలక ఖనిజాల రంగంలోనూ అవకాశాలను అన్వేషిస్తోందని తెలిపారు. సంప్రదాయ ఇంధనం, పునరుత్పాదక ఇంధనం రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

జెన్‌కో, ట్రాన్స్‌కోతో సమన్వయం

తెలంగాణ విద్యుత్తు అవసరాలను తీర్చడంలో సింగరేణి, జెన్‌కో, ట్రాన్స్‌కో సమష్టిగా పనిచేస్తున్నాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యుత్తు ఉత్పత్తికి అవసరమైన బొగ్గు సరఫరా, ఉత్పత్తి ప్రణాళికలపై పరస్పర సమన్వయంతో ముందుకు సాగుతున్నట్లు చెప్పారు. రాష్ట్ర భవిష్యత్ విద్యుత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకుని దీర్ఘకాలిక ప్రణాళికలు అవసరమన్నారు.

ఇంధన భద్రతపై విస్తృత చర్చ..

గోష్టికి ప్రొఫెసర్ పవన్‌కుమార్ పరనంది సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలంగాణ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హాజరయ్యారు. ప్యానల్ చర్చలో తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన నిగమ్ సీఎండీ దేవేంద్ర శృంగి, ఎన్టీపీసీ దక్షిణ ప్రాంత కార్యనిర్వాహక సంచాలకుడు అజయ్ శర్మ, గ్రిడ్‌కో ఎండీ డాక్టర్ సత్యప్రియ రథ్, ఒడిశా విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎండీ కేదార్ రంజన్ పాండు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎండీ సంజీవ్‌కుమార్ కటియార్ తదితరులు పాల్గొన్నారు. బొగ్గు, థర్మల్ విద్యుత్తు, పునరుత్పాదక ఇంధనం, భవిష్యత్ విద్యుత్తు డిమాండ్‌పై చర్చించారు.





టౌన్ ప్లానింగ్‌పై ఏసీబీ ఆకస్మిక తనిఖీ

రికార్డుల నిర్వహణలో లోపాలు..

రెవెన్యూ వసూళ్లపై పర్యవేక్షణ కరువు

మధ్యవర్తులపై అనుమానాలు

కరీంనగర్ కార్పొరేషన్, ప్రభాతవార్త: కరీంనగర్ నగరపాలక సంస్థ టౌన్ ప్లానింగ్ విభాగంలో అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) ఆకస్మిక తనిఖీ నిర్వహించింది. ఆగస్టు 18న ఏసీబీ కరీంనగర్ రేంజ్ అధికారులు చేపట్టిన తనిఖీలో పలు పరిపాలనా లోపాలు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం, రెవెన్యూ వసూళ్ల పర్యవేక్షణలో లోపాలు ఉన్నట్లు గుర్తించామని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ ప్లానింగ్ విభాగంలోని కార్యాలయ రికార్డులు, రెవెన్యూ సంబంధిత లావాదేవీలు, పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులు, విభాగం మొత్తం పనితీరును ఏసీబీ అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డుల పర్యవేక్షణ, నిర్వహణతో పాటు రెవెన్యూ వసూళ్లపై సరైన మానిటరింగ్ లేకపోవడం, పిటిషన్ల పరిష్కారంలో పెండెన్సీ, ఫీల్డ్ ఎంక్వైరీలకు సంబంధించిన జవాబుదారీతనం వంటి అంశాల్లో లోపాలను గుర్తించినట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. అధికారిక యూజర్ క్రెడెన్షియల్స్ వినియోగానికి సంబంధించి కూడా లోపాలు ఉన్నట్లు తనిఖీలో గుర్తించినట్లు తెలిపింది. కార్యాలయానికి వచ్చే ప్రజలకు అవసరమైన సమాచారం, సహకారం అందించడంలోనూ కొన్ని లోపాలు ఉన్నట్లు పేర్కొంది. మధ్యవర్తులపై ఏసీబీ దృష్టి తనిఖీలో మరో కీలక అంశం వెలుగులోకి వచ్చింది. ప్రభుత్వ కార్యాలయాల్లో పనులు సులభంగా చేయిస్తామంటూ ప్రజల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అనధికారిక మధ్యవర్తులు ఉన్నట్లు సూచనలు కనిపించాయని తెలిపారు. ఈ వ్యవహారంపై మరింత లోతైన పరిశీలన కొనసాగుతోందని స్పష్టం చేసారు. అయితే మధ్యవర్తులపై వచ్చిన ఆరోపణలు, తనిఖీలో గుర్తించిన అంశాలపై పూర్తి స్థాయి నిర్ధారణ ఇంకా జరగాల్సి ఉందని పేర్కొన్నారు. ప్రభుత్వానికి నివేదిక ఆకస్మిక తనిఖీలో గుర్తించిన అంశాలపై సమగ్ర నివేదికను ప్రభుత్వానికి సమర్పించనున్నట్లు ఏసీబీ అధికారులు వెల్లడించారు. పూర్తి స్థాయి పరిశీలనలో తేలే అంశాలు, వర్తించే చట్టాల ప్రకారం తదుపరి చర్యలు ఉంటాయని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగి లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని ప్రజలకు సూచించారు. ఫిర్యాదుదారు పేరు, వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలి

ఆయా గ్రామాల వాసులకు సమాచారం ఇవ్వాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త : జిల్లాలో భూముల రీసర్వే పకడ్బందీగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. భూముల రీసర్వే ప్రక్రియ తదితర అంశాలపై జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో బుధవారం సమీక్ష నిర్వహించారు. భూముల రీసర్వే ప్రక్రియ, వివిధ అంశాలపై తహసీల్దార్లకు జిల్లా కలెక్టర్ పూర్తి స్థాయిలో అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ ఇప్పటికే సర్వే చేసిన గ్రామాలకు సంబంధించిన రికార్డులు ఆయా మండలాల తహసీల్దార్లకు అందజేయాలని ఆదేశించారు. మిగతా గ్రామాల్లో రీసర్వే ప్రక్రియ వేగవంతం చేసేలా ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్ళాలని సూచించారు. భూముల వివరాలను క్షేత్ర స్థాయిలో పక్కాగా సేకరించాలని, రోజూ వారీగా లక్ష్యం నిర్దేశించుకుని, రీ సర్వే పూర్తి పారదర్శకతతో చేయాలని సూచించారు. గ్రామాల్లో సర్వే చేసే ముందు జీపీఓలు, ఏఈఓలు, పంచాయతీ కార్యదర్శుల ద్వారా ఏ ఏ సర్వే నంబర్ భూముల సమాచారం ముందుగా ఆయా గ్రామాల్లో చేరవేయాలని ఆదేశించారు. గ్రామ సరిహద్దుల రీ సర్వే, ఇతర పనులను తహసీల్దార్లు క్షేత్రస్థాయిలో పరిశీలించాలని సూచించారు. అలాగే ప్రభుత్వ శాఖల భూముల వివరాలను సంబంధిత శాఖల అధికారులకు అందజేయాలని తెలిపారు. సర్వే కు సంబంధించిన పూర్తి వివరాలు క్షేత్రస్థాయి, రికార్డులలో పరిశీలించిన తర్వాత మిగతా ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, ఆయా మండలాల తహసీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పేదల బియ్యం బ్లాక్ మార్కెట్‌కు.. వట్టెంలలో గుడిసెపై పోలీసుల దాడి!

30 క్వింటాళ్ల అక్రమ పీడీఎస్ బియ్యం సీజ్

ముగ్గురు నిందితుల అరెస్ట్, రెండు ఆటోలు స్వాధీనం

వేములవాడ రూరల్, ప్రభాతవార్త:వేములవాడ రూరల్ మండలం పరిధిలో అక్రమ రేషన్ బియ్యం దందాపై పోలీసులు గట్టి దెబ్బకొట్టారు. నమ్మకమైన సమాచారం మేరకు నిర్వహించిన తనిఖీల్లో భారీ మొత్తంలో తరలిస్తున్న 30 క్వింటాళ్ల పీడీఎస్ బియ్యాన్ని సీజ్ చేశారు. ఈ అక్రమ రవాణాకు పాల్పడుతున్న ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకుని, రవాణాకు ఉపయోగించిన రెండు ఆటోలను స్వాధీనం చేసుకున్నట్లు వేములవాడ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్ఐ వెంకట్రాజం వివరాలు వెల్లడించారు.

గుడిసెలో నిల్వ.. ఆటోల్లో రవాణా!

పోలీసుల కథనం ప్రకారం.. వేములవాడ రూరల్ మండల పరిధిలోని వట్టెంల గ్రామానికి చెందిన గుంట ఎల్లయ్య అనే వ్యక్తి తన గుడిసెలో అక్రమంగా 20 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని నిల్వ ఉంచాడు. దీనితో పాటు, మరో 10 క్వింటాళ్ల బియ్యాన్ని రెండు ఆటోలలో లోడ్ చేసి తరలించేందుకు సిద్ధం చేశారు. పేదల కోసం ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రేషన్ బియ్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేసి, ఎక్కువ లాభాల కోసం నల్గొండ వైపు తరలించి బ్లాక్ మార్కెట్లో విక్రయించడమే వీరి ముఖ్య ఉద్దేశమని విచారణలో తేలింది.ముగ్గురు నిందితుల అరెస్ట్ - కేసు నమోదురహస్య సమాచారంతో రంగంలోకి దిగిన వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం తన సిబ్బందితో



కలిసి వట్టెంలలోని గుడిసెపై, ఆటోలపై మెరుపు దాడి చేశారు. ఈ అక్రమ దందాతో సంబంధం ఉన్న వానరసి శ్రీనివాస్, మోతె భాను ప్రసాద్, మరియు గుంట ఎల్లయ్యలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మొత్తం 30 క్వింటాళ్ల బియ్యంతో పాటు రెండు ఆటోలను సీజ్ చేసి, నిందితులపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు.

పోలీస్ సిబ్బందికి ప్రశంసలు

ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా పేదల బియ్యాన్ని అక్రమ రవాణా చేస్తున్న ముఠాను చాకచక్యంగా పట్టుకున్న వేములవాడ రూరల్ ఎస్ఐ వెంకట్రాజం, కానిస్టేబుల్ దేవరాజు మరియు పోలీస్ సిబ్బందిని రూరల్ సీఐ శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు. మండలంలో రేషన్ బియ్యం బ్లాక్ మార్కెట్ తరలిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, నిఘా మరింత తీవ్రం చేస్తామని ఈ సందర్భంగా అధికారులు హెచ్చరించారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరికి 3 ఏళ్ల జైలు శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులో నిందితులకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి 5,000 రూపాయల జరిమానా విధిస్తూ పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కే సునీత బుధవారం తీర్పు వెలువరించారు. 2018 ఫిబ్రవరి 18న పన్నూర్ గ్రామంలోని జేఎన్టీహెచ్ కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏ1 నిందితుడు జైస్వాల్ మీనా వద్ద 4 కిలోలు, ఏ2 నిందితురాలు తహేరా బేగం వద్ద 3 కిలోల చొప్పున మొత్తం 7 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దీని విలువ సుమారు 70,000 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులపై రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయస్థానం నిందితులకు శిక్ష ఖరారు చేసిందన్నారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి సమర్థవంతంగా వాదనలు వినిపించారని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన దర్యాప్తు అధికారులు ఎస్ ఐ టీ శంకరయ్య, సీ ఐ సీహెచ్ నతేష్, సీ ఐ జీ సతీష్, కోర్టు విధుల్లో సహకరించిన ఎస్కే షాహాబాజ్, ఏ మల్లేష్, లైజన్ ఆఫీసర్ పీ కోటేశ్వరరావులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

ఆర్టీసీ బస్సును ఢీ కొట్టిన బొలేరో వాహనం

చిగురుమామిడి, ప్రభాత వార్త:



కరీంనగర్ వైపుకు వెళ్తున్న ఆర్టీసి బస్సును హుస్నాబాద్ కు వెళ్తున్న బొలేరో వాహనం రాంగ్ రూట్ లో వచ్చి చిగురుమామిడి మండలం సీతారాంపూర్ స్టేజి దాటిన తరువాత ప్రమాదకర క్రాసింగ్ వద్ద బస్సును ఎదురుగా ఢీ కొట్టిన ఘటన బుధవారం జరిగింది. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు ప్రమాద వివరాలు ఆరా తీసి వాహనాలను పోలీస్ స్టేషన్ కి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి జగదీశ్వర్ తెలిపారు. ప్రమాదం లో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదని, ఆర్టీసీ డ్రైవర్ చాక చక్యం తో బస్సు లోని ప్రయాణీకులు సురక్షితంగా ఉన్నారని, సమీపంలో వ్యవసాయ బావి ఉన్నప్పటికి బస్సు డ్రైవర్ అప్రమత్తం వలన ప్రమాదం తప్పిందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

అంబాల గ్రామ గొడవ

రెండు కేసులు నమోదు

కమలాపూర్: ప్రభాతవార్త

అంబాల గ్రామానికి చెందిన బండవరం శ్రీనివాస్ కుటుంబంలో నిన్న సాయంత్రం చోటుచేసుకున్న గొడవపై పోలీసులు కేసు నమోదు చేశారు.!!కుటుంబంలో కొడుకు, కోడలి మధ్య జరిగిన గొడవ విషయంలో ఇరువర్గాల వారు పోలీసులకు వేర్వేరుగా ఫిర్యాదులు ఇచ్చారు. ఫిర్యాదులను పరిగణలోకి తీసుకున్న పోలీసులు రెండు వర్గాలపై రెండు కేసులు నమోదు చేశారు.ఈ సందర్భంగా సీఐ నవీన్ మాట్లాడుతూ ఇరువర్గాల నుండి వచ్చిన ఫిర్యాదుల ఆధారంగా కేసులు నమోదు చేశాం. రెండు కేసులలోని నిజ నిజాలను తెలుసుకోవడానికి పూర్తి స్థాయిలో దర్యాప్తు చేస్తున్నాం. సాక్షుల వాంగ్మూలాలు సేకరిస్తున్నాం. దర్యాప్తు పూర్తయిన తర్వాత చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటాం" అని తెలిపారు.గ్రామంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే విధంగా ఎవరూ వ్యవహరించవద్దని, సమస్యలుంటే చట్టపరంగా పరిష్కరించుకోవాలని సీఐ గ్రామస్తులకు సూచించారు.

హుజూరాబాద్‌లో పట్టపగలే భారీ చోరీ

-- టాటా ఏసీ అద్దాలు పగలగొట్టి రూ. 2 లక్షలు మాయం..!

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:హుజురాబాద్ పట్టణంలోని కరీంనగర్ – వరంగల్ ప్రధాన రహదారిపై పట్టపగలే భారీ చోరీ జరిగింది. టాటా ఏసీ అద్దాలు పగలగొట్టి రూ. 2 లక్షల నగదును దుండగులు ఎత్తుకెళ్లిన ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది. బాధితుడు తెలిపిన వివరాల ప్రకారం... రాయికల్ గ్రామానికి చెందిన గుంపుల సంతోష్ యాదవ్ వరంగల్ రోడ్డులోని తాజ్ రెస్టారెంట్ సమీపంలో గల ఇండియన్ బ్యాంక్ ఏటీఎం నుంచి రూ. 2 లక్షల నగదును విత్ డ్రా చేశాడు. ఆ నగదును తన టాటా ఏసీ (ఏపి 15 వై 1569) వాహనంలో పెట్టి, అద్దాలు మూసివేసి పక్కనే టీ తాగేందుకు వెళ్లాడు. అదే సమయంలో బైక్‌పై వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు ఆటో వద్ద ఆగారు. ఒకరు బైక్‌పై నిలబడగా, మరొకరు క్షణాల వ్యవధిలో టాటా ఏసీ కిటికీ అద్దాలు పగలగొట్టి లోపల ఉన్న రూ. 2 లక్షల నగదు బ్యాగును తీసుకుని ఇద్దరూ కలిసి పరారయ్యారు. సంతోష్ యాదవ్ తిరిగి వచ్చి చూడగా ఆటోలో డబ్బులు కనిపించలేదు. వెంటనే సమీపంలోని బ్యాంకు సిసి టివి ఫుటేజీని పరిశీలించగా, ఇద్దరు వ్యక్తులు బైక్‌పై వచ్చి చోరీకి పాల్పడిన దృశ్యాలు స్పష్టంగా కనిపించాయి. బాధితుడు వెంటనే డయల్ 100 ద్వారా పోలీసులకు సమాచారం అందించాడు. హుజురాబాద్ బ్లూకోల్ట్స్ పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని సిసి ఫుటేజీని పరిశీలించారు. బాధితుడి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి, దొంగలను పట్టుకునేందుకు గాలింపు చర్యలు ముమ్మరం చేశారు.

జప్తు చేసిన వాహనాల బహిరంగ వేలం

ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి ప్రొహిబిషన్, ఎక్సైజ్ స్టేషన్ పరిధిలో వివిధ కేసుల్లో సీజ్ చేయబడి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి జప్తు చేయబడిన (05) వాహనాలను బహిరంగ వేలం ద్వారా విక్రయించనున్నట్లు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆగస్టు 20వ తేదీన ఉదయం 11:00 గంటలకు బండారికుంటలోని ప్రొహిబిషన్ , ఎక్సైజ్ స్టేషన్ వద్ద బహిరంగ వేలం నిర్వహించబడుతుందని ఆయన పేర్కొన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు ఆగస్టు 20వ తేదీన ఉదయం 9:00 గంటల నుండి 10:00 గంటల వరకు ధరావత్తు సొమ్మును డిపాజిట్ చేసి, రసీదు తీసుకోవాలని, ఉదయం 11:00 గంటలకు జిల్లా ప్రొహిబిషన్ ఎక్సైజ్ అధికారి, పెద్దపల్లి సమక్షంలో వేలం ప్రక్రియ నిర్వహించబడుతుందని తెలిపారు. వివరాల కోసం ఆసక్తి గల వారు కార్యాలయ పని వేళల్లో పెద్దపల్లిలోని మద్య నిషేధ (ఆబ్కారీ) ఇన్స్పెక్టర్ కార్యాలయంలో సంప్రదించవచ్చని ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

నేరాలు-దారుణాలు

గంజాయి విక్రయిస్తున్న

ఇద్దరికి 3 ఏళ్ల జైలు శిక్ష

పెద్దపల్లి, ప్రభాతవార్త:

రామగిరి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన ఎన్డీపీఎస్ కేసులో నిందితులకు 3 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు ఒక్కొక్కరికి 5,000 రూపాయల జరిమానా విధిస్తూ పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కే సునీత బుధవారం తీర్పు వెలువరించారు. 2018 ఫిబ్రవరి 18న పన్నూర్ గ్రామంలోని జేఎన్టీహెచ్ కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో పోలీసులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో ఏ1 నిందితుడు జైస్వాల్ మీనా వద్ద 4 కిలోలు, ఏ2 నిందితురాలు తహేరా బేగం వద్ద 3 కిలోల చొప్పున మొత్తం 7 కిలోల గంజాయి స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. దీని విలువ సుమారు 70,000 రూపాయలు ఉంటుందని పేర్కొన్నారు. నిందితులపై రామగిరి పోలీస్ స్టేషన్‌లో ఎన్డీపీఎస్ చట్టం కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు వివరించారు. కేసు విచారణలో నేరం రుజువు కావడంతో న్యాయస్థానం నిందితులకు శిక్ష ఖరారు చేసిందన్నారు.ఈ కేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవి సమర్థవంతంగా వాదనలు వినిపించారని పేర్కొన్నారు. ప్రతిభ చూపిన దర్యాప్తు అధికారులు ఎస్ ఐ టీ శంకరయ్య, సీ ఐ సీహెచ్ నతేష్, సీ ఐ జీ సతీష్, కోర్టు విధుల్లో సహకరించిన ఎస్కే షాహాబాజ్, ఏ మల్లేష్, లైజన్ ఆఫీసర్ పీ కోటేశ్వరరావులను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

వ్యక్తి మృతికి కారణమైన నిందితుడికి రెండేళ్ల సాధారణ జైలుశిక్ష, జరిమానా

రామగిరి ప్రభాతవార్త అతివేగంగా నిరక్ష ్యంగా వాహనం నడిపి వ్యక్తి మృతికి కారణమైన నిందితుడు ముత్తారం మండలం లక్కారం గ్రామానికి చెందిన కూరాకుల అశోక్ కు రెండేళ్ల సాధారణ జైలు శిక్షతోపాటు ఐదు వేల జరిమానా విధిస్తూ మంథని అదనపు జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యూడిషియల్ మెజిస్ట్రేట్ ఏ, సుధారాణి బుధవారం తీర్పు వెలువరించారు. వివరాల్లోకి వెళితే 13 11 2017 న ఉదయం ఏడున్నర గంటలకు కన్నూరి శ్రీనివాస్(18) సంవత్సరాలు కూలి పని ముగించుకొని తిరిగి వస్తుండగా రామగిరి మండలం నాగ పెళ్లి గ్రామ బస్టాండ్ సమీపంలో నిందితుడు కూరాకుల అశోక్ టీఎస్ 25 టి 0679 నెంబర్ గల టిప్పర్ లారీని అతివేగంగా నిరక్ష ్యంగా నడుపుతూ శ్రీనివాస్ ఢీకొట్టగా శ్రీనివాస్ కుడికాలు కి తీవ్ర గాయాలయ్యాయి చికిత్స నిమిత్తం పెద్దపల్లి ఆసుపత్రి తరలించగా మెరుగైన వైద్యం కోసం హైదరాబాదుకు తరలిస్తుండగా అదే రోజు మృతి చెందాడు. మృతుని తల్లి కన్నూరి అనసూయ ఫిర్యాదు మేరకు రామగిరి పోలీస్ స్టేషన్ లో క్రైం నంబర్ 98/2017,సీసీ నంబర్ 439/2017 కేసు నమోదు చేసి అప్పటి ఎస్సై పి, శంకరయ్య దర్యాప్తు నిర్వహించారు.కేసు విచారణ సందర్భంగా ప్రభుత్వ తరఫున పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీ అర్ధ కుమార్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. దీంతో నిందితుడు కూరాకుల అశోక్ కు రెండు సంవత్సరాల సాధారణ జైలు శిక్ష తో పాటు 5000 జరిమాన విధిస్తూ తీర్పు వెలువరించారు.కేసు దర్యాప్తు,ఆధారాల సేకరణలో సమర్థవంతంగా సహకరించిన కోర్టు డ్యూటీ అధికారి ఏ. మల్లేష్,పీసీ10, ఎస్ఐ శ్రీనివాస్ మరియు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌ను రామగుండం పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

గుర్తు తెలియని అడవి జంతువు దాడిలో పశువు మృతి

చిగురుమామిడి, ప్రభాత వార్త:



చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామానికి చెందిన మెడవేని వెంకటయ్య అను రైతుకు చెందిన వ్యవసాయ పొడి పశువును మంగళవారం అర్ధరాత్రి సమయంలో గుర్తు తెలియని అడవి జంతువు దాడి చేసి చంపిందని రైతు గొల్లు మంటున్నాడు. దాదాపు లక్షా యాభై వేల రూపాయల విలువ గల పశువు మరణంతో రైతు తీవ్రంగా నష్ట పోయిన నేపథ్యంలో ప్రభుత్వం ఆదుకొని నష్ట పరిహారం అందించి రైతును ఆదుకోవాలని సమీప రైతులు కోరుతున్నారు. పశువు మృతి సమాచారం అందుకున్న అటవీ శాఖ సెక్షన్ ఆఫీసర్ అన్వర్ హుస్సేన్ ఘటనా స్థలం చేరుకొని మృతికి సంబంధించిన వివరాలు సేకరించి రైతుకు శాఖా పరమైన సాయాన్ని అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. రైతును గ్రామ సర్పంచ్ జంగ శిరీష, సింగిల్ విండో చైర్మన్ జంగ రమణారెడ్డిలు పరామర్శించి ఓదార్చారు.

గడి బురుజుల స్థలాలు అన్యక్రాంతం కాకుండా చూడాలి

కోరుట్ల, ప్రభాతవార్త :

భారతీయ జనతా పార్టీ కోరుట్ల పట్టణ శాఖ ఆధ్వర్యంలో పట్టణంలోని చారిత్రక కట్టడాలైన గడి బురుజుల స్థలాల అన్యాక్రాంతం విషయమై మున్సిపల్ కమీషనర్ ని కలిసి చర్చించి లే రే నెంబర్ ఎస్3/974/2013 తేది 14072025 ప్రకారం చారిత్రక గడి బురుజుల స్థలాల చుట్టూ 15 ఫీట్ల వరకు ఎటువంటి కట్టడాలు ఉండకూడదని, దానికి విరుద్ధంగా చాలా కట్టడాలు నిర్మించబడ్డాయన్నారు. గడి బురుజుల ను ఆనుకొని, కోనేరు పైన కట్టిన అక్రమ ఇళ్ల నిర్మాణాల గురించి ఫోటోలతో సహా పిర్యాదు చేశామన్నారు. మైసమ్మ గుడి కి సంబంధించిన తాత్కాలిక షెడ్ ను 24 గంటల లోపు ధ్వంసం చేశారని, మరి అక్రమకట్టడాల మీద ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ప్రశ్నిస్తున్నామన్నారు.క్రమ కట్టడాల పై త్వరితగిన చర్యలు తీసుకోని యెడల భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షులు 11వ



వార్డ్ కౌన్సిలర్ కస్తూరి లక్ష్మీనారాయణ, ఎండోమెంట్ ధార్మిక సెల్ జిల్లా కన్వీనర్ మాడవేణి నరేష్, కౌన్సిలర్లు ఇందూరి తిరుమలవాసు, గుగ్లావత్ శ్రీకాంత్, పట్టణ ప్రధాన కార్యదర్శి మ్యాకల గణేష్, మాజీ కౌన్సిలర్ , పెండెం గణేష్, ఉపాధ్యక్షులు నెమూరి విజయ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు బెక్కం అశోక్, నాయకులు సొరుపాక రమేష్, కాలాల సాయిచందు, పోతుగంటి శ్రీనివాస్, గుద్దెటి రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

కలిగొట సూరమ్మ ప్రాజెక్టుకు రూ.35.50 కోట్ల నిధుల మంజూరు పట్ల పాలాభిషేకం

భీమారం / మేడిపల్లి,ప్రభాతవార్త:



కలిగొట సూరమ్మ ప్రాజెక్టు కాలువ నిర్మాణానికి రూ.35.50 కోట్ల నిధులు మంజూరు కావడంతో భీమారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బుధవారం మండల కేంద్రంలో ఘనంగా పాలాభిషేక కార్యక్రమం నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి సూచన మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేడిపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ మాదం వినోద్, డీసీసీ సెక్రటరీ బొంగోని రాజగౌడ్ మాట్లాడుతూ నిధుల మంజూరుపై హర్షం వ్యక్తం చేస్తూ, ప్రాజెక్టు కాలువ నిర్మాణంతో వేలాది ఎకరాలకు సాగునీరు అందే అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు నీరటి మల్లేశం, జిల్లా కార్యదర్శి ఉరుమట్ల లక్ష్మణ్, కాంగ్రెస్ నాయకులు చెక్కపెల్లి సంజీవ్, దాసరి గణేష్, సోషల్ మీడియా ఇన్‌చార్జ్ భూరం అరుణ్ కుమార్, గ్రామ శాఖ అధ్యక్షుడు బక్కురి నరేష్, మాజీ సర్పంచ్ అంగడి ఆనంద్, సీనియర్ నాయకులు చెక్కపెల్లి శంకర్, కొత్తపల్లి అజయ్, ప్యాట నరహరి, బొడ్డు దామోదర్, ఆవ సాగర్, బండెల గంగాధర్, మల్లేశం, గుగ్గిళ్ల గంగారాం, గంగారాం, బైకం రాకేష్, ఎండి అమిర్, పుట్ట రాజేందర్, అడువల రాజారెడ్డి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

పాలీటెక్నిక్ విద్యార్థుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

కోరుట్ల, ప్రభాతవార్త:



ఏబీవీపీ కోరుట్లశాఖ ఆధ్వర్యంలో స్థానిక పాలీటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి కొత్త బస్ స్టాండ్ అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ప్రభుత్వ విద్యా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏబీవీపీ జగిత్యాల జిల్లా కన్వీనర్ మాడవేణి సునీల్ మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకువచ్చిన జీవో నంబర్ 97 విద్యార్థుల భవిష్యత్తుకు తీవ్రవిఘాతం కలిగిస్తోందని, దీనిని తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.శక్తి కాలేజీని పాలీటెక్నిక్ కళాశాలతో కలిపే ప్రతిపాదనను ఏబీవీపీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు.స్వార్థ ప్రయోజనాల కోసం పాలీటెక్నిక్ కళాశాల స్వయంప్రతిపత్తిని,వసతులను దెబ్బతీసేలా తీసుకుంటున్న చర్యలను సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థుల హక్కులను కాలరాసే నిర్ణయాలను ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోకపోతే, రాబోయే రోజుల్లో ఏబీవీపీ ఆధ్వర్యంలో ఆందోళనలను మరింత తీవ్రతరం చేస్తామని ప్రభుత్వాన్ని, అధికారులను హెచ్చరించారు.ఈకార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు మహదేవ్,మనీష్,రశ్విత్, శ్రీతిన్, మణితేజ పాలీటెక్నిక్ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

యూనిఫాముల పంపిణీ

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని 25 వ వార్డులో మార్కండేయ విధి నెం 1 అంగన్‌వాడి కేంద్రములో వార్డు కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ గారి చేతుల మీదుగా పిల్లలకు యూనిఫాంలు అందించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ కలాల రాధ సాయిచంద్ మాట్లాడుతూ పిల్లలకు కుర్చీడానికి కుర్చీలు బహుమతి గా ఇవ్వడం జరిగిందన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే దినోత్సవ వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త :



ప్రపంచ 187వ ఫోటోగ్రఫీడే సందర్భంగా తోటి ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లతో కలిసి కోరుట్ల కెమెరా క్లబ్ కోరుట్ల లో రాష్ట్ర ఫోటోగ్రాఫర్ల సంఘం సూచనల మేరకు ఆదేశాలను అనుసరించి జెండా ఆవిష్కరణ కార్యక్రమం కోరుట్లలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లూయిస్ డాగురే ను స్మరించుకుంటూ కేక్ కట్ చేసి, గవర్నమెంట్ హాస్పిటల్ లో పండ్లు బ్రెడ్స్ పంపిణీ చేశారు. అనంతరం గవర్నమెంట్ స్కూల్లో పిల్లలకు బుక్స్ పెన్ పెన్సిల్ తో పాటు స్లేట్స్ ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల కెమెరా అధ్యక్షులు తడుక సత్యనారాయణ , సెక్రెటరీ భారతాల నరేందర్, కోశాధికారి నారవేణి విజయ్, వినోద్, శంకర్, దత్తు, రాజేందర్, షోయబ్, మధు, అజయ్, సురేష్, రాజు, ప్రతాప్, సాయి కృష్ణ, సతీష్, సురేందర్, రమేష్, ప్రవీణ్, అనిల్, నరేష్, మహేష్, శ్యామ్, మురళి, రిషి, రితిక్, కోరుట్ల కెమెరా క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్పర్సన్ తిరుమల వసంత గంగాధర్

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని మాదాపూర్ గ్రామానికి చెందిన కథలాపూర్ మండలం సిరికొండ ఉన్నత పాఠశాల రికార్డ్ అసిస్టెంట్ గంగాధర్ తల్లి ఇటీవల మరణించగా బుధవారం మాదాపూర్ గ్రామంలో గల వారి స్వగృహానికి వెళ్లి గంగాధర్ ని వారి కుటుంబ సభ్యులను కోరుట్ల పట్టణ మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్ పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట స్థానిక నాయకులు చేపూరి కృష్ణారెడ్డి పడాల లచ్చన్న, తోడేటి శంకర్, జమున, నాయిని ప్రసాద్, ఎడ్ల గణేష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



రక్తదానం చేసిన యువకుడు

మేడిపల్లి, ప్రభాతవార్త :



మండల కేంద్రానికి చెందిన సీనియర్ జర్నలిస్టు కుందారపు ప్రభాకర్ ఇటీవల రెండు కిడ్నీలకు ఇన్ఫెక్షన్ రావడంతో అనారోగ్యానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. డయాలసిస్ చేసే క్రమంలో రక్తం తక్కువగా ఉందని వైద్యులు కుటుంబ సభ్యులకు తెలిపారు. దీంతో మండల కేంద్రానికి చెందిన రాజేశ్వర్‌రెడ్డి ద్వారా ప్రభాకర్ స్నేహితులకు సమాచారం అందించగా, స్పందించిన బొంతల శివ వెంటనే ఆసుపత్రికి చేరుకుని రక్తదానం చేశారు. ఆపదలో ఉన్న కుటుంబానికి రక్తదానం చేసి ఆదుకున్న శివ సమాజానికి ఆదర్శంగా నిలిచారని పలువురు అభినందించారు.ఈ సందర్భంగా ఏటీఎం హాస్పిటల్ డాక్టర్ చంద్రశేఖర్, ఆసుపత్రి సిబ్బంది, ప్రభాకర్ కుటుంబ సభ్యులు, స్నేహితులు శివకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రీ ప్రైమరీ విద్యార్థులకు వర్క్ బుక్స్, ఆటవస్తువులు

కోరుట్ల, ప్రభాతవార్త :



పట్టణంలోని ప్రీ ప్రైమరీ, ఎస్ ఆర్ ఎస్ పీ క్యాంప్ గడి, కల్లూరు రోడ్, కోరుట్ల పాఠశాలలో విద్యార్థులకు ప్రభుత్వం నుండి వచ్చిన వర్క్ బుక్స్, ఆటవస్తువులను మున్సిపల్ చైర్మన్ తిరుమల వసంత గంగాధర్ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న విద్యా సామగ్రి, ఆటవస్తువులు వారి అభ్యసనంతో పాటు సృజనాత్మకత, ఆటల ద్వారా నేర్చుకునే సామర్థ్యాన్ని పెంపొందించడంలో ఎంతో ఉపయోగకరంగా ఉంటాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నునావత్ రాజు, మండల విద్యాధికారి గంగుల నరేశం, కాంప్లెక్స్ హెడ్‌మాస్టర్ గంగాధర్, ఉపాధ్యాయులు పూర్ణ చందర్, ధనలక్ష్మి, సుమలత, రాజ్ కుమార్, శ్రీనివాస్, ప్రీ ప్రైమరీ ఇన్‌స్ట్రక్టర్ ప్రసన్న తదితరులు పాల్గొన్నారు.

వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొక్కల పంపిణీ

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా కోరుట్ల పట్టణ 9 వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ ఎడ్ల జలజ రమేష్ ల ఆధ్వర్యంలో స్థానిక ఆ వార్డు ప్రజలకు మొక్కల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ చెట్లను పెంచడం ద్వారా పర్యావరణ పరిరక్షణ చెంది వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని, ప్రతి ఒక్కరూ చెట్లను నాటి వాటిని సంరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎడ్ల రమేష్ తో పాటు మున్సిపల్ అధికారులు, స్థానిక వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు... పునరుత్పాదక విద్యుత్తు.. సింగరేణి ద్విముఖ వ్యూహం

మరో 40 ఏళ్లూ థర్మల్‌కు డిమాండ్ ఉండొచ్చు
బొగ్గు ఉత్పత్తి పెంపునకు కార్యాచరణ
సౌర విద్యుత్తు, కీలక ఖనిజాలపై దృష్టి
రాష్ట్ర విద్యుత్తు అవసరాలకు సమష్టి ప్రణాళికలు

గోదావరిఖని,ప్రభాతవార్త: .ఒకవైపు దేశ విద్యుత్తు అవసరాలకు కీలకమైన బొగ్గు ఉత్పత్తిని పెంచడం.. మరోవైపు కాలానుగుణంగా పునరుత్పాదక ఇంధన రంగంలో విస్తరించడం.. ఇదే సింగరేణి భవిష్యత్ వ్యూహమని సంస్థ చైర్మన్ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి వెల్లడించారు. దేశ ఇంధన భద్రతకు బొగ్గు ప్రాధాన్యం ఇప్పట్లో తగ్గదని, మరో నాలుగు దశాబ్దాల వరకు థర్మల్ విద్యుత్తుకు డిమాండ్ ఉండే అవకాశముందని పేర్కొన్నారు. అందుకే బొగ్గు ఉత్పత్తిని పెంచుతూనే సౌర విద్యుత్తు, కీలక ఖనిజాల రంగాల్లోనూ సంస్థ కార్యకలాపాలను విస్తరిస్తోందన్నారు.హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ఇండియన్ ఎనర్జీ సమ్మిట్ అండ్ ఎక్స్‌పోలో బుధవారం 'భారత ఇంధన భద్రత-విద్యుత్తు ఉత్పత్తి' అంశంపై జరిగిన గోష్ఠిలో ఆయన మాట్లాడారు. దశాబ్దాలుగా దేశ ఇంధన అవసరాలకు సింగరేణి బొగ్గును అందిస్తోందని తెలిపారు. పెరుగుతున్న విద్యుత్తు డిమాండ్‌కు అనుగుణంగా భవిష్యత్తులోనూ అధిక మొత్తంలో బొగ్గును అందించేందుకు సంస్థ ప్రణాళికలు రూపొందించుకుంటోందన్నారు.

థర్మల్‌కు ఇప్పట్లో ప్రత్యామ్నాయం లేదు

పునరుత్పాదక ఇంధన వనరుల వినియోగం పెరుగుతున్నప్పటికీ, దేశంలో విద్యుత్తు డిమాండ్ నిరంతరం పెరుగుతోందని బుద్ధప్రకాష్ జ్యోతి అన్నారు. స్థిరమైన విద్యుత్తు సరఫరాకు థర్మల్ విద్యుత్తు కీలకంగా కొనసాగుతుందని పేర్కొన్నారు. మరో 40 ఏళ్లపాటు బొగ్గు ఆధారిత విద్యుత్తుకు డిమాండ్ ఉండవచ్చని అంచనా వేశారు. ఈ నేపథ్యంలో బొగ్గు ఉత్పత్తిని తగ్గించడం కాకుండా అవసరాలకు అనుగుణంగా పెంచడం సింగరేణి బాధ్యతగా భావిస్తోందన్నారు.

కొత్త రంగాల వైపు అడుగులు

కేవలం బొగ్గు ఉత్పత్తి సంస్థగా కాకుండా ఇంధన రంగంలో బహుముఖ సంస్థగా ఎదగాలనే లక్ష్యంతో సింగరేణి ముందుకు సాగుతోందన్నారు. ఇప్పటికే థర్మల్, సౌర విద్యుత్తు రంగాల్లోకి అడుగుపెట్టిందని, కీలక ఖనిజాల రంగంలోనూ అవకాశాలను అన్వేషిస్తోందని తెలిపారు. సంప్రదాయ ఇంధనం, పునరుత్పాదక ఇంధనం రెండింటినీ సమన్వయం చేసుకుంటూ ముందుకు



వెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

ఇంధన భద్రతపై విస్తృత చర్చ

గోష్ఠికి ప్రొఫెసర్ పవన్‌కుమార్ పరనంది సమన్వయకర్తగా వ్యవహరించారు. తెలంగాణ ఇంధనశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్ హాజరయ్యారు. ప్యానల్ చర్చలో తెలంగాణ విద్యుత్తు ఉత్పత్తి సంస్థ సీఎండీ డాక్టర్ ఎస్.హరీశ్, రాజస్థాన్ రాజ్య విద్యుత్ ఉత్పాదన నిగమ్ సీఎండీ దేవేంద్ర శృంగి, ఎన్టీపీసీ దక్షిణ ప్రాంత కార్యనిర్వాహక సంచాలకుడు అజయ్ శర్మ, గ్రిడ్‌కో ఎండీ డాక్టర్ సత్యప్రియ రథ్, ఒడిశా విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎండీ కేదార్ రంజన్ పాండు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్ర విద్యుత్ ఉత్పత్తి సంస్థ ఎండీ సంజీవ్‌కుమార్ కటియార్ తదితరులు పాల్గొన్నారు. బొగ్గు, థర్మల్ విద్యుత్తు, పునరుత్పాదక ఇంధనం, భవిష్యత్ విద్యుత్తు డిమాండ్‌పై చర్చించారు.

కోమటిరెడ్డి ఫౌండేషన్ ద్వారా మంథని మున్సిపాలిటీకి 1300 కుట్టుమిషన్లు అందిస్తాం

మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి



మంథని ప్రభాతవార్త: రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు నియోజకవర్గ కేంద్రమైన మంథని మున్సిపాలిటీకి తమ కోమటిరెడ్డి ఫౌండేషన్ ద్వారా 1300 కుట్టుమిషన్లను అందించనున్నట్లు రాష్ట్ర ఆర్ అండ్ బి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. బుధవారం మంథనిలో జరిగిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మంథని పట్టణానికి తమ ఫౌండేషన్ ద్వారా మహిళలకు చేయూతనందించే విధంగా సహకారం అందిస్తామని తెలిపారు. దీనిలో భాగంగా మంథని మున్సిపాలిటీలో 13 వార్డులకు ఒక్కొక్క వార్డుకు 100 కుట్టుమిషన్లు చొప్పున మొత్తం 1300 కుట్టుమిషన్లను ఇస్తామని ఆయన తెలిపారు. తమ ఫౌండేషన్ ద్వారా మంథని ప్రాంత మహిళలు స్వయం ఉపాధి పొందే విధంగా కొత్త శిక్షణలో మెలకువలు నేర్చుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా మంథని మున్సిపాలిటీకి కోమటిరెడ్డి ఫౌండేషన్ ద్వారా వార్డుకు 100 కుట్టుమిషన్లు చొప్పున 1300 కుట్టు మిషన్ మంజూరు చేసిన రాష్ట్ర ఆర్ అండ్ బి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

ఫ్రీ వెడ్డింగ్ విభాగంలో వీరేశంకు ద్వితీయ బహుమతి

ఓదెల,ప్రభాతవార్త:



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం ఫోటో అండ్ వీడియో గ్రా ఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయిఫోటో కాంపిటీషన్‌లో



ఓదెల మండలం జీలకుంట గ్రామానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ ఇరుకుల్ల వీరేశం ప్రతిభ కనబరిచి ద్వితీయ బహుమతి సాధించారు.ఫోటోగ్రాఫర్లలోని ప్రతిభను వెలికితీసే ఉద్దేశంతో నిర్వహించిన ఈ పోటీలను క్లర్ర్,వెడ్డింగ్, ఫ్రీ వెడ్డింగ్ అనే మూడు విభాగాలను నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ఫోటోగ్రాఫర్లు ఈ పోటీల్లో పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించారు. ఫ్రీ వెడ్డింగ్ విభాగంలో వీరేశం తన ప్రతిభతో ద్వితీయ స్థానాన్ని కైవసం చేసుకున్నారు.ఈ సందర్భంగా బహుమతితో పాటు రూ.5,000 నగదు పురస్కారాన్ని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి చేతుల మీదుగా అందుకున్నారు. బహుమతి సాధించిన ఇరుకుల్ల వీరేశంను పలువురు ఫోటోగ్రాఫర్లు, స్నేహితులు అభినందించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ములుగు ప్రశాంత్ (దిలీప్), మాజీ మున్సిపల్ చైర్మన్ తకళ్లపల్లి రాజేశ్వరరావు, స్థానిక ఎస్సై రవి, ఫోటోగ్రఫీ మాస్టర్లు అనిల్ కుమార్, శివకుమార్, పీవీఎస్ నాగరాజు, మండల అధ్యక్షులు ముస్తఫా, రాంబాబు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.తెలంగాణ రాష్ట్రస్థాయిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా నిర్వహించిన పోటీలో బహుమతి సాధించడం పట్ల వీరేశం హర్షం వ్యక్తం చేశారు. తనకు ప్రోత్సాహం అందించిన ఫోటోగ్రాఫర్లు, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.

వార్త కథనం ముందే చెప్పింది
కాంగ్రెస్‌లో చేరిన బిఆర్ఎస్ సర్పంచ్
మంత్రి పొన్నం సమక్షంలో చేరిక
చిగురుమామిడి మండల రాజకీయంలో సంచలనం

చిగురుమామిడి, ప్రభాత వార్త :గత నాలుగు రోజుల కిందట వార్త దిన పత్రిక రాసిన కాంగ్రెస్ తీర్థం పుచ్చుకోనున్న బిఆర్ ఎస్ సర్పంచ్ ? అనే కథనం నిజమైంది. పదేళ్ల బిఆర్ఎస్ పార్టీకి రాం రాం చెప్పి కారు దిగి హస్తం గూటికి చేరుకున్నారు.చిగురుమామిడి మండల రాజకీయ చరిత్రలో నూతన అధ్యాయానికి తెరలేపిన వీరి చేరిక అందరినీ ఆశ్చర్యానికి గురి చేసింది. అప్పటి వరకు బిఆర్ఎస్ పార్టీలో ఉన్న చిగురుమామిడి గ్రామ సర్పంచ్ ఆకవరం భవాని, శివప్రసాద్ అనుకోకుండా కారు దిగి హస్తం పార్టీ కి చేరుకున్నారు. బుధవారం మండల కేంద్రం లోని మహాలక్షి ్మ ఫంక్షన్ హాల్ లో జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యక్రమం లో బిసి సంక్షేమం, రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సమక్షంలో సర్పంచ్ భవాని దంపతులు కాంగ్రెస్ పార్టీలో చేరి కండువా కప్పుకున్నారు. మంత్రి మాట్లాడుతూ చిగురుమామిడి మండల అభివృద్ధి విషయంలో ప్రత్యేక దృష్టి సారించిన విషయం లో పార్టీలో చేరిన ఆకవరం భవాని, శివ ప్రసాద్ లను అభినందించిన మంత్రి దంపతులను పార్టీ కండువా, శాల్వతో



సన్మానించారు. సర్పంచ్ భవాని మాట్లాడుతూ తమను బిఆర్ఎస్ పార్టీని వీడి కాంగ్రెస్ పార్టీ లోకి రావాలని తమకు ఎవరు చేప్పలేదని, ఒత్తిడి చెయ్యలేదని ఆ విధంగా దిగజారే రాజకీయ ప్రచారం చేస్తున్న బిఆర్ఎస్ తన నాటకాన్ని ఆపాలన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని, అందిస్తున్న సంక్షేమ పథకాల్ని చూసి మాత్రమే కాంగ్రెస్ పార్టీ లో చేరినట్లు సర్పంచ్ భవాని శివ ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు అందె సురేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతి రెడ్డి, జిల్లా నాయకులు గీకురు రవీందర్, చిటుమల్ల రవీందర్, సత్యనారాయణ రెడ్డి, కొండాపూర్ సర్పంచ్ మార్క రాజ్ కుమార్, మండల మహిళా అధ్యక్షురాలు పోలు స్వప్న, మండల నాయకులు వంగ కనుకయ్య, చిటుమల్ల శ్రీనివాస్, పోటు మల్లారెడ్డి, పోతర్ల శివాంజనేయులు, బోయిని వేణు, గూళ్ల రాజు, దోమ శ్రీనివాస్ రెడ్డి, బుర్ర శ్రీనివాస్, సత్యనారాయణ రెడ్డి పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

కరీంనగర్ టౌన్ ప్రభాతవార్త:

కరీంనగర్ సిటీ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరిగిన 189 వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఫిలింభవన్ లో బుధవారం ఘనంగా నిర్వహించారు.కార్యక్రమానికి కెసిపివి డబ్ల్యూఏ అధ్యక్షుడు శ్రీధర్ రెడ్డి, ట్రెజరర్ నగేష్ కుమార్, ముఖ్య సలహాదారులు శ్రీపురం శ్రీనివాసచార్యులు , సదన్న ,మాజీ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి ,కౌశిక్ , సంతు,విజయ్, ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు.



ఎన్‌డీపీఎస్ కేసులో ఇద్దరు నిందితులకు
మూడేళ్ల కఠిన కారాగార శిక్ష

రామగిరి ప్రభాతవార్త

రామగుండం పోలీస్ కమీషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలోని రామగిరి పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఎన్‌డీపీఎస్ కేసులో ఇద్దరు నిందితులకు న్యాయస్థానం శిక్ష విధించింది. నిందితులు ఏ1 జైస్వాల్ మీనా, ఏ2 తహేరా బేగంలకు పెద్దపల్లి ప్రిన్సిపల్ జిల్లా మరియు సెషన్స్ కోర్టు న్యాయమూర్తి కె.సునీత ఒక్కొక్కరికి మూడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.5,000 చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారు.కేసు వివరాల్లోకెళ్తే2018 ఫిబ్రవరి 18న పన్నూర్ గ్రామంలోని జేఎన్‌టీయూహెచ్ కళాశాల సమీపంలో గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందడంతో రామగిరి పోలీసులు తనిఖీలు చేపట్టారు.ఈ సందర్భంగా ఏ1 జైస్వాల్ మీనా వద్ద 4 కిలోలు,ఏ2 తహేరా బేగం వద్ద 3 కిలోలు, మొత్తం 7 కిలోల గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.70,000గా అంచనా వేశారు.నిందితులపై రామగిరి పోలీస్ స్టేషన్‌లో క్రైం నంబర్ 26/2018గా, ఎన్‌డీపీఎస్ చట్టంలోని సెక్షన్ 8(సి)తో పాటు 20(సి) కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.దర్యాప్తు అనంతరం నిందితులపై న్యాయస్థానంలో అభియోగపత్రం దాఖలు చేయగా, కేసు విచారణకు వచ్చింది.కేసులో నేరం రుజువు అయ్యేలా ప్రభుత్వ న్యాయవాది శ్రీ అర్ధ కుమార్ సమర్థవంతంగా వాదనలు వినిపించారు. నిందితులకు శిక్ష పడేలా సమర్థవంతంగా దర్యాప్తు నిర్వహించి, కేసును న్యాయస్థానంలో పటిష్టంగా నిరూపించేందుకు కృషి చేసిన ఏసీపీ ఎం. రమేష్ పర్యవేక్షణలో, సీఐ బుద్ధె స్వామి, ఎస్‌హెచ్ఓ టి. శ్రీనివాస్ అందించిన సహకారాన్ని అప్పటి దర్యాప్తు అధికారి టీ . శంకరయ్య, సీఐ సి హెచ్ . నతేష్, సీఐ జి . సతీష్, పబ్లిక్ ప్రాసిక్యూటర్ అర్ధ కుమార్, కోర్టు విధుల్లో సహకరించిన ఎస్ కె షాహాబాజ్ పీసీ 648, ఎ . మల్లేష్ పీసీ 10, లైజన్ ఆఫీసర్ పి . కోటేశ్వరరావు హెచ్ సీ 2465లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, ఐపీఎస్ అభినందించారు.

కండ్లపెల్లి మోడల్ స్కూల్ హాస్టల్‌లో
హెడ్ కుక్ పోస్టుకు దరఖాస్తుల ఆహ్వానం

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:జగిత్యాల మండలం రూరల్ కండ్లపెల్లి మోడల్ స్కూల్ బాలికల వసతి గృహంలో ఖాళీగా ఉన్న హెడ్ కుక్ పోస్టు భర్తీకి అర్హులైన మహిళా అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు మండల విద్యాధికారి మూలస్తం గంగాధర్ ఒక ప్రకటనలో తెలిపారు.పదో తరగతి ఉత్తీర్ణత కలిగి,18 నుండి 45 సంవత్సరాల వయస్సు ఉన్న మహిళలు ఈ ఉద్యోగానికి అర్హులని ఆయన పేర్కొన్నారు.ఎంపికైన అభ్యర్థికి నెలకు 7,800 రూపాయల వేతనం అందుతుందని, ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు హాస్టల్‌లో అందుబాటులో ఉండాల్సి ఉంటుందని వెల్లడించారు.అలాగే,కనీసం ఒక సంవత్సరం పాటు తప్పనిసరిగా సేవలు అందించేలా అగ్రిమెంట్ పత్రం సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు.అర్హత,ఆసక్తి ఉన్న మహిళా అభ్యర్థులు ఈ నెల 22వ తేదీ సాయంత్రం 5 గంటల లోపు తమ దరఖాస్తులను కండ్లపెల్లి మోడల్ స్కూల్ వసతి గృహంలో అందజేయాలని మండల విద్యాధికారి సూచించారు.

మల్లాపూర్ పీహెచ్‌సీలో డాక్టర్ వాహిని వైద్య సేవలు ప్రశంసనీయం

మల్లాపూర్, ప్రభాతవార్త:

మల్లాపూర్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డాక్టర్ వాహిని అందిస్తున్న వైద్య సేవలకు మల్లాపూర్ మండల ప్రజల నుంచి ప్రశంసలు లభిస్తున్నాయి. చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రతిరోజూ సుమారు 40 మంది వరకు వివిధ అనారోగ్య సమస్యలతో పీహెచ్‌సీకి వస్తుండగా, ప్రతి ఒక్కరికి ఓపికగా వైద్య పరీక్షలు నిర్వహిస్తూ మెరుగైన సేవలు అందిస్తున్నారు.పీహెచ్‌సీకి వచ్చే రోగుల్లో జ్వరం, దగ్గు, అలర్జీ, బీపీ, షుగర్, టైఫాయిడ్ తదితర సమస్యలతో బాధపడుతున్న వారు అధికంగా ఉంటున్నారు.డాక్టర్ వాహిని ప్రతి రోగిఆరోగ్య పరిస్థితిని పూర్తిగా తెలుసుకుని, వారి సమస్యలను శ్రద్ధగా విని అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నారు. బీపీ, షుగర్, టైఫాయిడ్‌తో పాటు అవసరమైన రక్త పరీక్షలు చేయించి, పరీక్షల ఫలితాల ఆధారంగా రోగుల ఆరోగ్య పరిస్థితికి అనుగుణంగా మందులు సూచిస్తున్నారు.రోజూ పెద్ద సంఖ్యలో రోగులు పీహెచ్‌సీకి వస్తున్నప్పటికీ డాక్టర్ వాహిని ఎలాంటి అసహనం లేకుండా ప్రతి ఒక్కరినీ ఓపికగా పరీక్షిస్తూ వైద్యం అందించడం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రోగులతో ఆప్యాయంగా మాట్లాడి వారి ఆరోగ్య సమస్యలను తెలుసుకోవడం, అవసరమైన సూచనలు చేయడం పట్ల స్థానికులు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.గ్రామీణ ప్రజలకు ఎంతో ప్రయోజనంప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలోనే వైద్య పరీక్షలు, మందులు అందుబాటులో ఉండటంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఎంతో ప్రయోజనం కలుగుతోందని





గ్రామీణ ప్రాంతాల ప్రజలు పేర్కొంటున్నారు. చిన్నచిన్న అనారోగ్య సమస్యల కోసం దూర ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లాల్సిన అవసరం లేకుండా మల్లాపూర్ పీహెచ్‌సీలోనే ప్రాథమిక వైద్యం అందుతుండటంతో సమయం, డబ్బు ఆదా అవుతున్నాయని తెలిపారు.ముఖ్యంగా వృద్ధులు, మహిళలు, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు పీహెచ్‌సీలో అందుతున్న వైద్య సేవలు ఎంతో ఉపయోగకరంగా మారాయని స్థానికులు చెబుతున్నారు. ప్రభుత్వ వైద్య వ్యవస్థపై ప్రజల్లో నమ్మకం పెంచేలా వైద్యులు, సిబ్బంది సేవలు అందించాలని కోరుతున్నారు.సేవాభావంతో వైద్యరవైద్యో నారాయణో హరి" అనే మాటకు అనుగుణంగా రోగులకు సేవాభావంతో వైద్యం అందిస్తున్న డాక్టర్ వాహిని సేవలు అభినందనీయమని మండల ప్రజలు పేర్కొంటున్నారు. రోగుల సమస్యలను ఓపికగా విని, అవసరమైన పరీక్షలు చేయించి,తగిన వైద్యం అందిస్తున్న ఆమెను పలువురు అభినందిస్తున్నారు. మల్లాపూర్ పీహెచ్‌సీలో వైద్య సేవలను మరింత బలోపేతం చేసి, గ్రామీణ ప్రజలకు నిరంతరం మెరుగైన వైద్య సదుపాయాలు అందించాలని ప్రజలు కోరుతున్నారు.

మెట్‌పల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బుధవారం కుట్టుమిషన్ కేంద్రం వద్ద పట్టణానికి చెందిన సీనియర్ ఫోటోగ్రాఫర్లు గుండా రాకేష్, సాంబార్ శ్రీనివాస్‌లను లయన్స్ క్లబ్ అధ్యక్షులు వేల్ముల శ్రీనివాసరావు శాలువాలతో సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగానికి విశేష సేవలందించిన సీనియర్ ఫోటోగ్రాఫర్లను ప్రతి సంవత్సరం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా సన్మానించడం ఆనవాయితీగా కొనసాగిస్తున్నామని తెలిపారు. వివిధ రంగాలకు సంబంధించిన ముఖ్యమైన దినోత్సవాలను కూడా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తూ ఆయా రంగాల సేవలను గుర్తిస్తున్నామని పేర్కొన్నారు.కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ బొమ్మల శివ, ట్రెజరర్ జోగా జగదీశ్వర్, ఇల్లెందుల శ్రీనివాస్‌తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రములో బుధవారం ప్రపంచ ఫోటో గ్రఫీ దినోత్సవాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఫోటో పితామహుడు లూయిస్ డాగోరే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మండల ఫోటో, వీడియోగ్రఫీ అసోసియేషన్ అధ్యక్షుడు గూడ బాబు మాట్లాడుతూ మనుషుల మధ్య సంబంధాలు, మరువకుండా చేసేది ఫోటోగ్రఫి అన్నారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షుడు మఠం వెంకటేశం,ఉపాధ్యక్షుడు రేగుల రవి,మఠం తిరుపతి,రేగుల కృష్ణ,గొర్రె రాము,మామిడి కమలాకర్,పిట్టల యాదగిరి,జేరిపోతుల దాస్,నరేష్,కన్నా, రాకేష్ పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలి

మల్లాపూర్ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్


మల్లాపూర్ ,ప్రభాతవార్త:



మల్లాపూర్ మండల కేంద్రం లో బుధవారం దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టారు. గ్రామ ప్రజలకు దోమల బెడద నుండి విముక్తి కలిగించే విధంగా డెంగ్యూ, మలేరియా వంటి వ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్ బుధవారం తెలిపారు. చుట్టుపక్కల ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం సోమ రెడ్డి, కార్యదర్శి గూరుడు శ్రీనివాస్,పాలకవర్గ సభ్యులు ముష్కరి రమేష్, కొంపెల్లి రాకేష్, అరికుప్పల రాజు,ముత్యాల గంగా రాజం, సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి,సిబ్బంది పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



మెట్‌పల్లి కెమెరా క్లబ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక ఫంక్షన్ హాల్‌లో ఫోటోగ్రాఫర్లు కెమెరా సృష్టికర్త లూయిస్ డాగ్యురే చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరికొకరు ఫోటోగ్రఫీ దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కెమెరా క్లబ్ ఆధ్వర్యంలో స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అధ్యక్షుడు రాజారపు గంగారాజం, ఉపాధ్యక్షుడు అజారుద్దీన్, ప్రధాన కార్యదర్శి శ్రీప్రంబుధురి శ్రీధర్, కోశాధికారి చిలువేరి మహేష్, ఫోటోగ్రాఫర్లు ముదాం శ్రీనివాస్, ప్రసాద్, సాయి, రమేష్, దత్తు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

మెట్‌పల్లి వార్త



కాశీబాగ్ హనుమాన్ మందిరంలో వాటర్ ట్యాంక్‌కు భూమిపూజ

మెట్‌పల్లి కల్చరల్, ప్రభాతవార్త:



పట్టణంలోని అతిపురాతన ఆలయమైన కాశీబాగ్ హనుమాన్ మందిరంలో ఎన్నో ఏళ్లుగా నెలకొన్న నీటి కొరతకు పరిష్కారం లభించనుంది. 16వ వార్డు కౌన్సిలర్ అరిసె వనజ మురళి ప్రత్యేక చొరవ తీసుకుని సమస్యను మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి దృష్టికి తీసుకెళ్లగా, ఆయన వెంటనే స్పందించి వాటర్ ట్యాంక్ నిర్మాణానికి బుధవారం భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ అరిసె వనజ మురళి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి ఎల్లవేళలా సహకారం అందిస్తానని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకారి నవీన్, సముద్రాల భానుమూర్తి,దొంతుల పవన్,గట్టయ్య,అవధూత అంజయ్య, జక్కం బాబు, పసునూరి శ్రీనివాస్,ఆలయ అర్చకులు సురేందర్‌తో పాటు వార్డుప్రజలు పాల్గొన్నారు.

టీఆర్ఎస్‌లో చేరిన బీఎస్పి నేతలు

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త :



బీఎస్పీ కోరుట్ల మండల మాజీ అధ్యక్షుడు కాయితి శ్యామ్ బుధవారం తెలంగాణ రక్షణ సేన (టీఆర్ఎస్)లో చేరారు. మెట్ పల్లి లోని టీఆర్ఎస్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో కోరుట్ల నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ రఘు ఆయనకు పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా గుమ్లాపూర్ గ్రామానికి చెందిన పలువురు యువకులు కూడా టీఆర్ఎస్‌లో చేరారు. మంచాల కృష్ణ, బోయిని నవీన్, శృంగారపు గణేష్, బోయిని శేఖర్, బొడ్డు కళ్యాణ్, బర్రె మహేష్, జంగ్లి రక్షిత్, ఎట్టెం మహేష్, వన్నెల పరమేష్, పవన్, బోయిని మధు తదితరులకు డాక్టర్ రఘు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ సందర్భంగా డాక్టర్ రఘు మాట్లాడుతూ భారీగా జరుగుతున్న చేరికలతో టీఆర్ఎస్ మరింత బలోపేతం అవుతోందన్నారు.రానున్న రోజుల్లో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసి, రాష్ట్రంతో పాటు కోరుట్ల నియోజకవర్గంలోనూ టీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చెట్లపల్లి సుఖేందర్ గౌడ్, లింగంపల్లి సంజీవ్, కోరుట్ల రాజు, రేండ్ల రాజన్న తదితరులు పాల్గొన్నారు.

రైతు బజార్ కు సిద్ధమైన తెర్లుమద్ది

ముస్తాబాద్ ప్రభాత వార్త:



తెర్లుమద్ది గ్రామ ప్రజలు కూరగాయలను కొనుగోలు చేయాలంటే 5 కిలో మీటరుల దూరం ముస్తాబాద్ కి వెళ్ళాల్సి వుంది. గ్రామ ప్రజల సమస్యల్ని దృష్టిలో ఉంచుకొని గ్రామ సర్పంచ్ బైతి దుర్గమ్మ బుధవారం కూరగాయల రైతు బజార్ ను తెర్లుమద్ది గ్రామములో ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇక పై గ్రామములో కూరగాయలు పండించే రైతులు మధ్యవర్తుల ప్రమేయం లేకుండా తమ పంటలను నేరుగా విక్రయించుకోవచ్చునని అన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పంచామృతంతో బీఆర్ఎస్ యువజన విభాగం అభిషేకం

-బీజేపీ వైఖరిపై బీఆర్ఎస్ పట్టణ మాజీ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ కుమార్ ధ్వజం

సిరిసిల్ల అర్జున్,ప్రభాతవార్త:

స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద బీజేపీ పట్టణ శాఖ నాయకులు పాలాభిషేకం చేసి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై విమర్శలు చేయడాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ పట్టణ యువజన విభాగం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పంచామృతంతో అభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పట్టణ మాజీ యూత్ అధ్యక్షుడు సుంకపాక మనోజ్ కుమార్ మాట్లాడుతూ బీజేపీ తీరుపై తీవ్రస్థాయిలో మండిపడ్డారు. పట్టణంలోని అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని, సదరు కూడలిని సుందరీకరించి అభివృద్ధి చేసింది కేటీఆర్ అన్న నిజాన్ని బీజేపీ నేతలు గుర్తుంచుకోవాలని హితవు పలికారు. కేసీఆర్ హయాంలో పేదలకు కంటి సమస్యలు దూరం చేసేందుకు ప్రతిష్టాత్మకంగా కంటి వెలుగు పథకాన్ని అమలు చేశారని, కళ్లు ఉండి కూడా జరిగిన అభివృద్ధిని చూడలేని బీజేపీ నేతలకు మరో రెండేళ్లలో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చాక కంటి వెలుగు ద్వారా ఉచితంగా చికిత్స చేయిస్తామని ఎద్దేవా చేశారు. కేటీఆర్ నామస్మరణ చేస్తూ బీజేపీ నేతలు పుణ్యం కట్టుకుంటున్నారని చురకలంటించారు.అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాలు ఇచ్చే బదులు ప్రధాని నరేంద్ర మోదీకి ఇవ్వాలని ఆయన డిమాండ్



చేశారు. ఏటా రెండు కోట్ల ఉద్యోగాల హామీ, నల్లధనం వెలికితీత, అచ్చేదిన్ పేరుతో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెంపు తదితర వైఫల్యాలపై కేంద్రాన్ని ప్రశ్నించాలని సూచించారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సుల అమలు,జీఎస్టీ,నోట్లరద్దు వల్ల నష్టపోయిన చిన్న వ్యాపారులను ఆదుకోవడం, మేక్ ఇన్ ఇండియా, డిజిటల్ ఇండియా, స్మార్ట్ సిటీల వైఫల్యాలపై బీజేపీ నేతలు ప్రధాని మోదీకి వినతిపత్రాలు సమర్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు కత్తెర వరుణ్ కుమార్, లింగంపల్లి మధుకర్, అంజాద్, ఆకునూరి అజయ్, మన్సూర్, షాదబ్, శ్రీనివాస్ రావు, పంగ విష్ణు, పంగ మధు, కాసర్ల పవన్, అజ్జు, అస్లాం, అషు, జాన్ పాల్, షేక్ సికిందర్, అనిల్, ఇమ్రాన్ తదితరులు పాల్గొన్నారు.

జిల్లా ఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన

నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లాలో ఇటీవల ఎన్నికైన నూతన పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులు బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ మహేష్ బి గితే ని మర్యాద పూర్వకంగా కలుసుకుని మొక్కలను అందజేశారు.ఈసందర్భంగా ఎన్నికల నోడల్ అధికారి స్పెషల్ బ్రాంచ్ డిఎస్పీ వెంకటేశ్వర్లు జిల్లా పోలీస్ అధికారుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులను జిల్లా ఎస్పీకి పరిచయం చేశారు.అనంతరం ఎస్పీ మాట్లాడుతూ నూతనంగా ఎన్నికైన రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం కార్యవర్గ సభ్యులకు అభినందనలు తెలిపారు. పోలీస్ సిబ్బంది సమస్యలపై తక్షణమే స్పందించి,వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పోలీస్ అధికారుల సంఘం సిబ్బందికి అండగా నిలుస్తూ, స్ఫూర్తిదాయకంగా పనిచేయాలని ఎస్పీ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ వెంకటేశ్వర్లు అధ్యక్షుడిగా



గోపాల్,ఉపాధ్యక్షులుగా ఇన్స్పెక్టర్ రవి ,ఎస్.ఐ వెంకట్రాజం, సెక్రటరీగా ఇన్స్పెక్టర్ నాగేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ గా శ్రీనాథ్ రాజ్ ,ఆర్గనైజింగ్ సెక్రటరీగా ప్రకాష్,ట్రెసరర్ గా వేణు, ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబెర్స్ గా గోపాల్, శ్రీనివాస్ సుధాకర్, పద్మ.మహేష్ ,తిరుపతి, కో అప్షన్ సబ్యులుగా రిజర్వ్ ఇన్స్పెక్టర్ మధుకర్, మహిళ కానిస్టేబుల్ ప్రియాంక ఉన్నారు.

నెహ్రూనగర్ శ్రీ సీతారామాంజనేయ ఆలయంలో వైభవంగా కుంకుమ పూజలు

సిరిసిల్ల అర్జున్, ప్రభాతవార్త:

సిరిసిల్ల పట్టణంలోని నెహ్రూ నగర్ శ్రీ సీతారామాంజనేయ దేవస్థానంలో బుధవారం మహిళల ఆధ్వర్యంలో సామూహిక కుంకుమ పూజ కార్యక్రమం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా జరిగింది.ఉదయం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా ప్రత్యేక పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని, సంప్రదాయ పూజా విధులను భక్తితో నెరవేర్చారు. మహిళలకు అవసరమైన పూజా సామాగ్రిని ఆలయ కమిటీ సమకూర్చింది. మహిళలు స్వామివారిని, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక హారతులు సమర్పించారు.పూజా కార్యక్రమం





అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు, అన్నదాన వితరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, కాలనీ మహిళలు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బాల్య వివాహాలను అరికట్టి బాలల హక్కులను కాపాడాలి

- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు చందన

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త:

తంగళ్ళపల్లి మండలం అంకుసాపూర్ గ్రామంలో బాల్య వివాహాలను పూర్తిగా అరికట్టి, బాలల హక్కులను కాపాడేందుకు గ్రామస్థులు చేస్తున్న కృషి అభినందనీయమని తెలంగాణ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మర్రిపల్లి చందన అన్నారు.ఈ మేరకు బాల్య వివాహం బతుకు ఆగం అనే కార్యక్రమాన్ని అంకుసాపూర్ గ్రామంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు మరిపల్లి చందన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.బాల్య వివాహాల వల్ల బాలికల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తు పై ప్రతికూల ప్రభావం పడుతుందని ఆమె పేర్కొన్నారు.ప్రతి బాలికకు విద్య, రక్షణ, సమాన అవకాశాలు కల్పించాల్సిన



బాధ్యత తల్లిదండ్రులు, గ్రామస్థులు,నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారుల పై ఉన్నది అని తెలిపారు.బాల్య వివాహాలు జరగని గ్రామంగా అంకుసాపూర్ నిలవడం స్ఫూర్తిదాయకమని అన్నారు. నాకు షాపూర్ గ్రామం మిగతా గ్రామాలు కూడా ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి,ఎంపీడీవో రమేష్,ఇంచార్జ్ తాసిల్దార్ మురళీ,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ సుధాకర్ ను సన్మానించిన ఎస్ ఐ

బోయిన్‌పల్లి ,ప్రభాతవార్త

బోయిన్‌పల్లి మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్లో కానిస్టేబుల్ గా విధులు నిర్వహిస్తున్న ఏ.సుధాకర్ రాజన్న సిరిసిల్ల జిల్లా పోలీస్ అధికారుల సంఘం జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా ఎన్నికైన సందర్భంగా వారిని బోయిన్‌పల్లి ఎస్ ఐ రమాకాంత్ వారిని శాలువాతో



సన్మానించారు. ఈ సందర్భంగా వారిని వారి సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పలువురు పోలీసులు ఉన్నారు.

సిరిసిల్ల వార్త

యూరియా కొరకు చెప్పుల క్యూ

గంభీరావుపేట, ప్రభాతవార్త:



రైతులకు తిప్పలు తప్పడం లేదు. యూరియా కొరకై గంభీరావుపేట మండల కేంద్రం లోని సహకార సంఘ కార్యాలయం ఎదుట బుధ వారము రైతులు చెప్పుల క్యూ కట్టారు. యూరియా ఎక్కడ దొరకదు అనే బెంగతో కార్యాలయము తెరిచేలోపే రైతులు తమ చెప్పులను క్యూలో ఉంచారు. యాప్ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే పద్ధతి ప్రవేశపెట్టిన నుండి గంటల తరబడి యూరియా కోసం క్యూలో నిరీక్షించాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతులకు అందుబాటులో యూరియా నిల్వలు ఉండేలా అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు.

ఆడబిడ్డ పెళ్ళి కానుకగా సర్పంచ్ శేఖర్ రెడ్డి ఐదువేల రూపాయలు అందజేత

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



తంగళ్ళపల్లి మండలం బస్వాపూర్ గ్రామ సర్పంచ్, మండల సర్పంచ్ ల ఫోరం అధ్యక్షుడు పూర్మాని రాజశేఖర్ రెడ్డి గ్రామ పంచాయతీ పరిధిలో జరిగే ప్రతి ఆడబిడ్డ పెళ్లికి 5016 రూపాయలు అందజేస్తానని హామీ ఇచ్చి ఆ మాట ప్రకారం బుధవారం జరిగిన గడ్డం భూమయ్య కూతురు గడ్డం అఖిల వివాహానికి 5016 రూపాయల నగదును సర్పంచ్ శేఖర్ రెడ్డి అందజేసి నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు.ఆడబిడ్డ పెళ్లికి తన వంతు సహకారం అందిస్తున్న సర్పంచ్ కు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్ లు రాజు,ప్రశాంత్,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల కనీస వసతుల డీఈవో పరిశీలన

గంభీరావుపేట, ప్రభాతవార్త:



గంభీరావుపేట మండల కేంద్రంలోని కేజీ టు పీజీ ప్రాంగణంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల కనీస వసతులను జిల్లా విద్యాధికారి మొండయ్య బుధవారము పరిశీలించారు. పాఠశాలలో కనీస వసతులు లేక విద్యార్థులు అవస్థలు పడుతున్నారని విద్యార్థులు తల్లిదండ్రులు ఇటీవల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు. దీంతో జిల్లా విద్యాధికారి పాఠశాలలోని వసతులను ప్రత్యక్షంగా పరిశీలించారు. విద్యార్థుల కనీస వసతులైన మూత్రశాలలను పరిశీలించి ప్రస్తుతం ఉన్న మూత్రశాలలను విద్యార్థులకు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా తరగతి గదులు, మధ్యాహ్న భోజన తీరును పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించడమే ప్రభుత్వ లక్ష్యమన్నారు. అందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేసి మెరుగైన ఫలితాలు సాధించాలని కోరారు. నీటి వసతి పై ప్రధానోపాధ్యాయులు చంద్రకళ విద్యాధికారి దృష్టికి తీసుకెళ్లగా ప్రస్తుతం గ్రంథాలయం వద్ద ఉన్న బోరు మోటర్ ద్వారా నీటి సౌకర్యం కల్పించుకోవాలని సూచించారు.

సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలి

-రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:సర్ ప్రక్రియను పకడ్బందీగా పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి తెలిపారు. ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) కార్యక్రమంపై తెలంగాణ రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి బుధవారం అన్ని జిల్లాల కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్య ప్రసాద్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, ఆగస్టు 17న విడుదలైన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో అన్ని స్థాయిల్లో సమావేశాలు నిర్వహించాలని సూచించారు. డ్రాఫ్ట్ ఓటరు జాబితా వివరాలను రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించి, వారి నుంచి వచ్చే అభిప్రాయాలు, క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన అనామలీస్, మ్యాపింగ్ జరగని ఓటర్ల వివరాలను పరిశీలించాలని, సంబంధిత ఓటర్లకు నోటీసులు జారీ చేసే ప్రక్రియను ప్రారంభించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశించారు. నోటీసుల జారీ ప్రక్రియను నిబంధనల ప్రకారం చేపట్టి, సంబంధిత ఓటర్లకు తమ వివరణను అందించే అవకాశం కల్పించాలని సూచించారు.డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై వచ్చే ప్రతి క్లెయిమ్, అభ్యంతరాన్ని నిర్ణీత గడువులో పరిష్కరించాలని తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటు హక్కును పరిరక్షించే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎలాంటి లోపాలకు తావులేకుండా ప్రతి దశను క్షుణ్ణంగా పర్యవేక్షించాలని సూచించారు.పోలింగ్ కేంద్రాల వారీగా గుర్తించిన



మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ కేసులపై సంబంధిత అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. నోటీసుల జారీ అనంతరం ఓటర్ల నుంచి అందే వివరణలు, సంబంధిత పత్రాలను నిబంధనల ప్రకారం పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టాలని సూచించారు.జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో 40,683 మంది మ్యాపింగ్ కాని ఓటర్లు, 1,75,488 అనామలీస్ గుర్తించినట్లు తెలిపారు. మ్యాపింగ్ కాని ఓటర్లు, అనామలీస్ గుర్తించిన వారికి నోటీసులు జారీ చేసేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసినట్లు వివరించారు.ఆగస్టు 17న విడుదలైన డ్రాఫ్ట్ ఓటరు జాబితాపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించి, జాబితా వివరాలను వారికి అందజేసి, వారి నుంచి వచ్చే క్లెయిమ్స్, అభ్యంతరాలను నిబంధనల ప్రకారం స్వీకరిస్తామని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ బి.ఎస్.లత, ఆర్డీవోలు, తాసిల్దారులు,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు

వరి సాగు వివరాలు నమోదు చేసుకోవాలి

కొడిమ్యాల, ప్రభాతవార్త:



వానాకాలం-2026లో సన్న రకాల వరి సాగును ప్రోత్సహించేందుకు తెలంగాణ ప్రభుత్వం చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ప్రభుత్వం గుర్తించిన ఏడు ప్రాధాన్య సన్న రకాల వరి సాగు వివరాలను రైతులు తప్పనిసరిగా ఆన్‌లైన్‌లో నమోదు చేసుకోవాలని కొడిమ్యాల మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి సూచించారు. ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న సన్న రకాలలో బిపిటి-5204 (సాంబ మసూరి), ఆర్ ఎన్ ఆర్-15048 (తెలంగాణ సోనా), హెచ్ ఎమ్ టి సోనా, జై శ్రీరామ్, కెఎన్ఎమ్-1638 (కూనారం సన్నలు), డబ్ల్యూజిఎల్-44 (సిద్ధి), కెఎన్ఎమ్-7715 ఉన్నాయి. ఈ రకాల విత్తనాలను డీలర్ల వద్ద కొనుగోలు చేసిన రైతులు సంబంధిత డీలర్ వద్ద తమ పట్టా పాస్‌బుక్ వివరాలు అందజేసి విత్తన నమోదు చేయించుకోవాలని అధికారులు తెలిపారు. ఇతర మండలాల్లో విత్తనాలు కొనుగోలు చేసిన రైతులు ఆయా మండలాల్లోని విత్తన డీలర్లను సంప్రదించి పాస్‌బుక్, మొబైల్ నంబర్, విత్తన రకం, కొనుగోలు చేసిన బ్యాగుల సంఖ్య తదితర వివరాలను నమోదు చేయించుకోవాలని సూచించారు. అదేవిధంగా పరిశోధనా కేంద్రాల నుంచి, ఇతర రైతుల వద్ద నుంచి విత్తనాలు పొందిన వారు లేదా స్వంత విత్తనాన్ని వినియోగించిన రైతులు సంబంధిత ఏఈఓకు స్వీయ ధృవీకరణ పత్రాన్ని అందజేసి తమ సాగు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేయించుకోవాలని తెలిపారు. సన్న రకాల వరికి ప్రభుత్వం అందించే బోనస్ పొందేందుకు ఈ ఏడు రకాల సాగు వివరాల ఆన్‌లైన్ నమోదు తప్పనిసరి అని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. రైతులు చివరి తేదీ వరకు వేచి ఉండకుండా వీలైనంత త్వరగా తమ సాగు వివరాలను నమోదు చేయించుకోవాలని కోరారు. సెప్టెంబర్ 10, 2026 లోపు ఆన్‌లైన్ నమోదు చేసుకోవాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ప్రభుత్వ రికార్డుల్లో తమ సాగు వివరాలను సకాలంలో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి పి. జ్యోతి కోరారు.

జగిత్యాలలో 102 రికవరీ మొబైల్ ఫోన్ల అందజేత

సీఈఐఆర్ పోర్టల్‌ను సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ పిలుపు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల జిల్లా పరిధిలో పోగొట్టుకున్న ,చోరీకి గురైన సుమారు 21 లక్షల రూపాయల విలువైన 102 మొబైల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు అందజేశారు.జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ చేతుల మీదుగా ఈ ఫోన్లను యజమానులకు అప్పగించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ,సెల్ ఫోన్ పోయినా లేదా దొంగతనానికి గురైనా భయాందోళన చెందకుండా బాధితులు వెంటనే సీఈఐఆర్ వెబ్‌సైట్‌లో వివరాలు నమోదు చేసుకోవాలని సూచించారు. పోయిన ఫోన్ల రికవరీ కోసం ప్రత్యేకంగా ఇన్స్పెక్టర్ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఐటీ కోర్ టీమ్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ పోర్టల్ అందుబాటులోకి వచ్చినప్పటి నుండి ఇప్పటివరకు జిల్లాలో సుమారు 4.5 కోట్ల రూపాయల విలువైన 2,024 ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందించినట్లు స్పష్టం చేశారు. సెకండ్ హ్యాండ్ ఫోన్లు కొనుగోలు చేసే ముందే సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఐఎంఈఐ నంబర్ తనిఖీ చేయాలని,అలాగే ఇతరుల ఫోన్లు దొరికితే సమీప పోలీస్ స్టేషన్‌లో అప్పగించాలని కోరారు.పెరిగిన సాంకేతికతతో పాటు సైబర్ మోసాలు కూడా పెరుగుతున్నాయని,ప్రజలు ఫేక్ కాల్స్, ఇంటర్నేషనల్ నంబర్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించారు.వ్యక్తిగత వివరాలను ఎవరితోనూ పంచుకోవద్దని,ఒకవేళ సైబర్ మోసానికి గురైతే వెంటనే 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్‌ను సంప్రదించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చేతన్ నితిన్, ఐటీ కోర్ ఇన్స్పెక్టర్, సైబర్ క్రైమ్ ఎస్.ఐ,సిబ్బంది పాల్గొన్నారు.



ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కేంద్రంలోని వాసవి గార్డెన్‌లో జగిత్యాల పట్టణ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్, క్రియేషన్,మిక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో 187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రతినిధులు జెండాను ఆవిష్కరించి,తెలంగాణ రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.అనంతరం ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురే సేవలను స్మరించుకుంటూ ఆయన చిత్రపటానికి నివాళులర్పించి,కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు.ఈ కార్యక్రమంలో ఫోటోగ్రఫీ రంగానికి చెందిన రాష్ట్ర ఉపాధ్యక్షులు,జగిత్యాల జిల్లా పట్టణ అధ్యక్ష,కార్యదర్శులతో పాటు జిల్లా, పట్టణ కార్యవర్గ సభ్యులు,పెద్ద సంఖ్యలో ఫోటోగ్రాఫర్లు,వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశానికి ఎమ్మెల్యే హాజరు

సారంగాపూర్ ప్రభాత వార్త : సారంగాపూర్ మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామము లో బుధవారం సర్పంచ్ మ్యాకల శేఖర్-లత దంపతుల ఇందిరమ్మ ఇంటి గృహప్రవేశ కార్యక్రమానికి జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ కుమార్ నూతన గృహంలోకి ప్రవేశించిన శేఖర్-లత దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం లతకు చీరను కానుకగా



అందజేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు, సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త



వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపాల్గొన్న ఎమ్మెల్యే

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గం గ్రామంలోని శ్రీ హనుమాన్ దేవాలయంలో విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం భక్తిశ్రద్ధల నడుమ అత్యంత వైభవంగా జరిగింది.ఈ ఆధ్యాత్మిక కార్యక్రమంలో జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,వారి సతీమణి రాధిక దంపతులు,కుటుంబ సభ్యులతో కలిసి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ,పవిత్రమైన హనుమాన్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో ఆనందాన్ని,ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిందన్నారు. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన గ్రామ పెద్దలకు, ఆలయ కమిటీ సభ్యులకు,దాతలకు,భక్తులకు అభినందనలు తెలిపారు. హనుమంతుడు భక్తి, ధైర్యం,సేవాభావం,నిస్వార్థ త్యాగానికి ప్రతీక అని కొనియాడారు.శ్రీరాముని పట్ల ఆంజనేయుడు చూపిన అచంచలమైన భక్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని,నేటి యువత ఆయన జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని క్రమశిక్షణ,నిజాయితీ,సేవా దృక్పథంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.దేవాలయాలు కేవలం పూజలు చేసే స్థలాలు మాత్రమే కాదని,సమాజంలో ఐకమత్యాన్ని,సాంస్కృతిక విలువలను పెంపొందించే ఆధ్యాత్మిక కేంద్రాలని పేరొన్నారు. ప్రజలందరికీ ఆయురారోగ్యాలు,శాంతి, సుఖసంతోషాలు కలగాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ, మండల నాయకులు,ఆలయ నిర్వాహకులు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

వేద మంత్రోచ్చారణల నడుమ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ఠ

-పాల్గొన్న జీవన్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ అంతర్గాం గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ హనుమాన్ దేవాలయంలో బుధవారం విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమం నేత్రపర్వంగా జరిగింది.ఈ ఆధ్యాత్మిక మహోత్సవంలో మాజీ మంత్రి,బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.వేద పండితుల మంత్రోచ్చారణలు,మంగళవాయిద్యాల నడుమ పూజా కార్యక్రమాలను ఘనంగా చేపట్టగా,జీవన్ రెడ్డి ఆలయ అర్చకుల ఆశీర్వచనాలు అందుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుని విగ్రహ ప్రతిష్ఠ జరుపుకోవడం శుభ పరిణామమని,స్వామివారి కృపతో గ్రా ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,గ్రామ పెద్దలు,భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆలయ ఉత్సవాన్ని దిగ్విజయం చేశారు.

జాతీయ యోగాలో విజేతలుగా నిలవండి

-బాల్యం నుండే యోగాలో శిక్షణ పొందాలి

-ఎమ్మెల్యే గంగుల కమలాకర్



కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:

యోగాకు పుట్టినిల్లు అయిన భారతదేశంలో కరీంనగర్ జిల్లా నుండి అధిక సంఖ్యలో క్రీడాకారులు జాతీయ స్థాయి పోటీలో విజేతలుగా నిలవాలని కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ అన్నారు. కరీంనగర్ జిల్లా యోగ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం కరీంనగర్ ప్రాంతీయ క్రీడా పాఠశాలలో జిల్లాస్థాయి యోగా పోటీలు జరిగాయి. ఈ సందర్భంగా హాజరైన ఎమ్మెల్యే గంగుల మాట్లాడుతూ సంస్కృతికి చిహ్నమైన యోగాలో నేడు ప్రపంచంలో 160 దేశాల్లో ప్రాతినిధ్య వహించడం సంతోషదాయకమన్నారు. మొక్కై వంగనిది మ్రానై వంగున అన్న చందంగా చిన్న వయసు నుండి యోగాలో శిక్షణ పొందితే విస్మృత ప్రయోజనాలు ఉంటాయని చెప్పారు. తనలాంటి వారికి యోగా చేయాలన్నా ఆసక్తి ఉన్న అది పూర్తిస్థాయిలో నెరవేరదని, అందుకే విద్యార్థులు అందరూ బాల్యం నుండే యోగాలో ప్రవేశం పొందాలన్నారు. యోగాలో భాగస్వాములు అయితే ఆరోగ్యంగా ఉండడమే కాకుండా మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. ప్రతి ఇంటిలో యోగ అభ్యసన తప్పనిసరి అని అందుకోసం రానున్న రోజుల్లో ఆర్ట్స్ కళాశాల మైదానంలో యోగాపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. కరీంనగర్లో జరిగే రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల విజయవంత నిర్వహణకు తాను పూర్తిగా సహకరిస్తానని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర యోగ అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్ ఎన్ రెడ్డి మాట్లాడుతూ యోగాలో కరీంనగర్ జిల్లా ది ప్రత్యేక స్థానమని ఇక్కడి నుండి సిద్ధారెడ్డి ప్రణీత యమునా లు అంతర్జాతీయ స్థాయిలో పతకాలు సాధించారన్నారు. ఈ క్రీడలో రాణించాలన్న ప్రాథమికంగా యోగా శిక్షణ తప్పనిసరి అన్నారు. అన్ని క్రీడలకు మూలమైన యోగాతో మానసిక దృఢ సంకల్పంతో నిర్దేశిత లక్ష్యాలను సాధించగలరన్నారు. కలాం చెప్పినట్లుగా లక్ష్యాలు ఉన్నతంగా ఉండాలని ప్రతి క్రీడాకారుడు స్వర్ణ పతకమే లక్ష్యంగా సాధన చేయాలన్నారు.

సంక్రమిత వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి

-ఎల్ నినో పై - ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టండి

-సర్పంచులకు ఎమ్మెల్యే కవ్వంపల్లి సూచన



మానకొండూరు, ప్రభాతవార్త:

నీటి ద్వారా సంక్రమించే వ్యాధుల నివారణకు,ఎల్ నినో ప్రభావం తీవ్రత తగ్గించేందుకు గ్రామాల్లో సర్పంచులు ప్రత్యామ్నాయ చర్యలు సత్వరమే చేపట్టాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. బుధవారం మానకొండూర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో వీవీ వరలక్ష్మి అధ్యక్షతన నిర్వహించిన మండలస్థాయి సమీక్ష సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో తాగునీటి నాణ్యతపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేపట్టాలని, నీటి వనరుల వద్ద పరిశుభ్రతను పాటించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. కలుషిత నీటి కారణంగా ప్రజలు అనారోగ్యానికి గురికాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు.ఎల్ నినో ప్రభావంతో సాధారణం కంటే అధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతం లోపం, కరువు పరిస్థితులు ఏర్పడే అవకాశం ఉన్న దృష్ట్యా దీన్ని ఎదుర్కొనేందుకు నీటి సంరక్షణ చేపట్టాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

పంచాయతీల బలోపేతానికి కృషి

రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాకనే పంచాయితీల బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ చెప్పారు. గత ప్రభుత్వంలో పంచాయతీలు పూర్తిగా నిర్వీర్యం కాగా, కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక బలోపేతం అయ్యాయని చెప్పారు. గత పాలకులు అడ్డగోలు ఖర్చు పెట్టడం వల్ల రాష్ట్ర రాష్ట్ర ఖజానా ఖాళీ అయిందని, తీగల లోతు అప్పుల్లో ఊరుకు పోయిందని చెప్పారు. ఈ కారణం వల్లనే బిల్లుల చెల్లింపులో జాప్యం జరుగుతున్నదే తప్ప ప్రభుత్వం కావాలని చేస్తున్నది ఎంత మాత్రం కాదని ఆయన స్పష్టం చేశారు. ఇప్పటికైనా సర్పంచులు ప్రజాప్రతినిధులు ప్రజలు వాస్తవ పరిస్థితులను అర్థం చేసుకోవాలని ఆయన కోరారు. అభివృద్ధి విషయంలో అన్ని గ్రామాలను సర్పంచులను ఒకే రకంగా చూస్తానని ఇందులో ఎలాంటి వ్యత్యాసం చూపించబోనని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. పార్టీలకు రాజకీయాలకు అతీతంగా అభివృద్ధికి తోడ్పాటు అందిస్తానని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో మానకొండూరు తాసిల్దార్ విజయకుమార్ తోపాటు ఆయా శాఖల అధికారులు, సర్పంచులు, సొసైటీ చైర్మన్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనకరంగా బ్రిడ్జ్ నిర్మించాలి

-మానేరు బ్రిడ్జ్ సాధనకై నిరసన దీక్ష

-నిరసన తెలిపిన మూడు మండలాల ప్రజలు



కరీంనగర్ కలెక్టరేట్, ప్రభాతావార్త:


ప్రజా ప్రయోజనాలకు అనుగుణంగా మానేరు నదిపై మైలారం మైసమ్మ గుట్ట నుంచి కరీంనగర్ సప్తగిరి కాలనీ వరకు బ్రిడ్జ్ నిర్మాణం చేయాలని భూసాధన పోరాట కమిటీ అధ్యక్షుడు జక్కనపల్లి గణేష్ డిమాండ్ చేశారు. బ్రిడ్జ్ జేఏసీ చైర్మన్ సంపతి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో బుధవారం కలెక్టరేట్ ముందు చేపట్టిన నిరసన దీక్షకు హాజరై ప్రసంగించారు. గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల గ్రామాల ప్రజలకు జిల్లా కేంద్రానికి రోడ్డు మార్గం దూరంగా ఉండటం వల్ల విద్య, ఉపాధి అవకాశాలకు దూరమోతున్నారన్నారు. మానేర్ నది చుట్టుపక్కల గ్రామాల రైతులు కూరగాయలు, వ్యవసాయ ఉత్పత్తులు, పాలు జిల్లా కేంద్రానికి సరఫరా చేస్తారని, అందుకు రోడ్డు మార్గం సరిగా లేదని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థులు, కూలీలు, చిన్న తరహా వ్యాపారులు వారివారి పనులకు జిల్లా కేంద్రానికి రావడం కష్టంగా ఉందన్నారు. యాక్సిడెంట్, పాముకాటు, డెలివరీల వంటి అత్యవసర పరిస్థితులలో వైద్యశాలలకు చేరుకోవడం ఇబ్బందిగా ఉందన్నారు. గ్రానైట్ వ్యాపారులు, కొందరు బడాబాబుల ప్రయోజనం కోసం ఎలగందుల నుంచి యాస్వాడకు బ్రిడ్జి నిర్మాణం ప్రతిపాదనలు రూపొందిస్తున్నారని ఆరోపించారు. ఎలగందుల నుంచి బ్రిడ్జి నిర్మించాలనే ప్రభుత్వ ప్రతిపాదనను వెనక్కి తీసుకోవాలన్నారు. మానేరు నది నిర్మాణం సమయంలో ముంపు గ్రామాలతో పాటు, మానేరు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు కూడా భూములను దారాదత్తం చేసినట్టు గుర్తుచేశారు. మూడు మండలాల ప్రజల డిమాండ్ మేరకు బ్రిడ్జి నిర్మాణం చేయకపోతే కేంద్ర మంత్రి బండి సంజయ్, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఇండ్లను ముట్టడిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో హనుమజిపల్లి సర్పంచ్ అంజి రెడ్డి, మాదాపూర్ సర్పంచ్ మ్యాదరి శ్రీనివాస్, రైతు కూలి సంఘం నాయకుడు బామండ్ల రవీందర్, విలాసాగరం రామచంద్రం, స్వామి రెడ్డి, గడ్డం రాజేశ్వర్ రెడ్డి, జక్కనపల్లి సత్తయ్య, సుద్దాల రాజమల్లు, రంగనవేని తిరుపతి, కుమార్, జక్కనపల్లి రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

మానకొండూర్, ప్రభాతవార్త : మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో నెలకొల్పిన శాశ్వత ఆధార్ కేంద్రాన్ని మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహ సిల్దార్ విజయ్ కుమార్, ఎంపీడీవో వరలక్ష్మి, మార్కెట్ చైర్మన్ నాగిశెట్టి రాజయ్య, మాజీ జెడ్పిటిసి శేఖర్ గౌడ్, సర్పంచ్ వాల ప్రదీప్ రావు, ఎరుకల శ్రీనివాస్ గౌడ్,మాజీ ఎంపీటీసీ రంగు భాస్కరాచారి, ఆధార్ సెంటర్ నిర్వాహకులు ముల్కల సుధారాణి కరుణాకర్, మండల సర్పంచులు, మండల కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



కరీంనగర్ వార్త



చట్టబద్ధమైన దత్తతే క్షేమం

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త:



చట్టబద్ధమైన దత్తతే క్షేమమని, పిల్లలు లేని దంపతులు దత్తతకు ముందుకు రావాలని జిల్లా సంక్షేమ అధికారి యం.సరస్వతి అన్నారు. శుక్రవారం కర్ణాటకకు చెందిన దంపతులకు కరీంనగర్ శిశు గృహాలోని నాలుగు నెలల వయసు గల బాబును దత్తత అందించారు. దత్తత తీసుకోవాలనుకునేవారు పూర్తి సమాచారం నిమిత్తం జిల్లా పరిషత్ లోని జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్ ధనలక్ష్మి, మెంబర్ కళింగ శేఖర్, బి.రాధ, డిసిపిఓ పర్వీన్, శిశు గృహ ఇంచార్జ్ అపూర్వ, చైల్డ్ హెల్ప్ లైన్ కోఆర్డినేటర్ సంపత్ యాదవ్, జె.తిరుపతి, మునిగంటి రాజ్ కుమార్, సాదినేని రమేష్, అనూష, స్వప్న, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి సర్పంచ్ ఆర్థిక సహాయం



మానకొండూర్, ప్రభాతవార్త: మండలంలోని శంషాబాద్ గ్రామంలో బూస గట్టవ్వ(65) అనే వృద్ధురాలు అనారోగ్యంతో మృతి చెందింది. బుధవారం గ్రామ సర్పంచ్ మెరుగు కళావతి సంపత్ మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం సర్పంచ్ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు మృతురాలి కుటుంబానికి రూ. 3016 రూపాయలను అంతక్రియల కోసం ఆర్థిక సాయం అందజేశారు. గ్రామ సర్పంచ్గా మెరుగు కళావతి సంపత్ గెలుపొందినప్పటి నుండి మృతుల కుటుంబాలకు ఇచ్చిన హామీ మేరకు ఆర్థిక సహాయం అందజేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉంటూ సర్పంచ్ వారి సేవలపట్ల గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు..

రోడ్డుపై విద్యార్థుల బైఠాయింపు

తిమ్మాపూర్,ప్రభాత వార్త :

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండల కేంద్రంలోని జాతీయ రాజీవ్ రహదారిపై వాగేశ్వరి కళాశాలలో పాలిటెక్నిక్ చదువుతున్న విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి నిరసన చేపట్టారు. పాలిటెక్నిక్ పూర్తి చేసిన అనంతరం బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశం కల్పించాల్సి ఉండగా, రాష్ట్ర ప్రభుత్వం మళ్లీ ఇంటర్మీడియట్ నుంచి చదవాలనే నిబంధనలు తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ఆందోళనకు దిగారు.ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ధర్నాలో పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు విద్యార్థులను నచ్చజెప్పే ప్రయత్నం చేసినప్పటికీ వారు వెనక్కి తగ్గలేదు. సుమారు 30 నిమిషాల పాటు జాతీయ రహదారిపై బైఠాయించి నిరసన కొనసాగించడంతో రెండు వైపులా భారీగా ట్రాఫిక్ నిలిచిపోయింది.ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించి, పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్ రెండో సంవత్సరంలో ప్రవేశాలపై స్పష్టత ఇవ్వాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

ఇళ్ల స్థలాల వివాదాన్ని పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటం తప్పదు

-సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవరెడ్డి

-నాలుగవ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్షలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:



కలం కార్మికుల హక్కులను కాలరాస్తే చూస్తూ ఊరుకోబోమని, ఇళ్ల స్థలాల వివాదాన్ని పరిష్కరించకుంటే ప్రత్యక్ష పోరాటం తప్పదని సిపిఎం జిల్లా కార్యదర్శి వాసుదేవ రెడ్డి తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. హుజురాబాద్ పట్టణంలో జర్నలిస్టులకు కేటాయించిన ఇళ్ల స్థలాలను అడ్డుకుంటూ కాంగ్రెస్ నాయకుడు గూడూరు స్వామిరెడ్డి కోర్టులో కేసు వేసి వేధింపులకు గురి చేయడాన్ని నిరసిస్తూ స్థానిక ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు నాలుగో రోజుకు చేరుకున్నాయి. ఈ దీక్ష శిబిరాన్ని వాసుదేవరెడ్డి సందర్శించి సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..గత ప్రభుత్వ హయాంలో కలెక్టర్ ఆదేశాలు, ప్రభుత్వ జీవోలు, ఆర్డీవో, తహశీల్దార్ల సమక్షంలో నిబంధనల ప్రకారం అన్ని సర్వేలు పూర్తయ్యాకే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల పట్టాలు మంజూరయ్యాయని గుర్తు చేశారు. ప్రభుత్వం ఇచ్చిన పట్టాలను నమ్ముకుని, తలదాచుకోవడానికి గూడు నిర్మించుకోవాలనే ఆశతో రూ. 2 నుంచి 3 లక్షల వరకు అప్పులు చేసి ఇల్లు నిర్మించుకున్న జర్నలిస్టులను నేడు అన్యాయంగా కోర్టు కేసుల పేరుతో నట్టేట ముంచడం దుర్మార్గమైన చర్య అని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు ప్రజాపాలన అందిస్తామని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, అధికారంలోకి రాగానే నియంతృత్వ పోకడలతో జర్నలిస్టుల గొంతు నొక్కేందుకు సిద్ధపడటం సిగ్గుచేటని ఆయన దుయ్యబట్టారు. రాజకీయ పార్టీల మధ్య ఉండే కక్షలు, నాయకుల స్వార్థ ప్రయోజనాల కోసం కలం కార్మికుల హక్కులను బలి చేయాలని చూస్తే సహించేది లేదని తేల్చిచెప్పారు. స్థానిక ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కేవలం పట్టాలు ఇచ్చి చేతులు దులుపుకుంటే బాధ్యత తీరిపోదని, జర్నలిస్టుల సమస్య పూర్తిగా పరిష్కారమయ్యే వరకు బాధ్యతాయుతంగా అండగా నిలవాలని ఆయన స్పష్టం చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే జర్నలిస్టులు రోడ్డున పడి దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం, నాయకులు మౌనంగా ప్రేక్షక పాత్ర వహించడం తగదని వాసుదేవరెడ్డి పేర్కొన్నారు. జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ఉమ్మడి జిల్లా ఇంచార్జీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లతో పాటు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు, ఎమ్మెల్సీ, ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ తక్షణమే చొరవ చూపి సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే వేజ్ బోర్డు సిఫార్సులు, కనీస వేతన చట్టాలను అమలు చేసి జర్నలిస్టుల ఆర్థిక భద్రతను కాపాడాలని కోరారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను తక్షణమే పరిష్కరించకపోతే సిపిఎం శ్రేణులు ప్రత్యక్ష కార్యాచరణతో రోడ్డెక్కి పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ప్రెస్ క్లబ్ ప్రతినిధులు, తెలంగాణ జన సమితి రాష్ట్ర నాయకులు, ప్రముఖ న్యాయవాది ముక్కెర రాజు, జేఏసి నాయకులు వేల్పుల రత్నం,ముదిరాజ్ సంఘం నాయకులు కొలిపాక సమ్మయ్య, సిపిఎం నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు పెద్ద సంఖ్యలో జర్నలిస్టులు పాల్గొన్నారు.

తెలుగు రాష్ట్రాల ఫోటోగ్రఫీ పోటీలో రాంబాబుకు తృతీయ బహుమతి

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



187వ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా ఖమ్మం ఫోటోగ్రఫీ కాంటెస్ట్ 2026 పోటీల్లో జమ్మికుంట పట్టణానికి చెందిన ఫోటోగ్రాఫర్ విజయగిరి రాంబాబు రెండు తెలుగు రాష్ట్రాల పరిధిలో తృతీయ బహుమతి సాధించాడు. పండుగలు" అనే అంశంలో రాంబాబు తీసిన ఫోటో నిర్వాహకులను ఆకట్టుకుంది. ఈ మేరకు ఖమ్మం టీఎన్జీవో భవనంలో మంగళవారం నిర్వహించిన కార్యక్రమంలో ఖమ్మం అడిషనల్ డీసీపీ బొజ్జ రామానుజం చేతుల మీదుగా రాంబాబు అవార్డు అందుకున్నారు.నాలుగు దశాబ్దాలుగా ఫోటోగ్రఫీ రంగంలో రాంబాబు తన ప్రత్యేకతను చాటుకుంటున్నారు. ప్రకృతి, సంస్కృతి, సాంప్రదాయాలపై గతంలో రాంబాబు తీసిన ఛాయాచిత్రాలకు రాష్ట్ర జాతీయ స్థాయిలో గుర్తింపు



దక్కాయి. ఇటీవల హైదరాబాద్ కె.వి.ఆర్ పార్కులో తెలంగాణ అటవీ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కెమెరా కళ్ళు పోటీలో రాంబాబు రాష్ట్రస్థాయిలో ద్వితీయ స్థానం సాధించారు. లంబాడి గిరిజనుల జీవనశైలిని ప్రకృతి రమణీయతను తన కెమెరాలో బంధించి జిల్లా నుంచి రాష్ట్ర జాతీయస్థాయిలోనూ ప్రతిభ కనబరిచారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచిన రాంబాబును ఉభయ రాష్ట్రాల్లోని ప్రముఖ ఫోటోగ్రాఫర్లు,స్థానిక ఫోటోగ్రాఫర్లు ఆయన శిష్యులు అభినందించారు.

జమ్మికుంటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

పేద ప్రజలకు అన్నదానం.

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ సందర్భంగా బుధవారం ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర ఆధ్వర్యంలోప్రపంచఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. జమ్మికుంట పట్టణంలోని శ్రీ విశ్వేశ్వర స్వామి ఆలయం బొమ్మల గుడిలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకలో జమ్మికుంట మండలంలోని పలువురు ఫోటోగ్రాఫర్లు, వీడియోగ్రాఫర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవ గుణాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు మాట్లాడుతూ, సమాజానికి నిత్యం సేవనందిస్తున్న ఫోటోగ్రాఫర్లు కేవలం కళాకారులు మాత్రమే కాకుండా సామాజిక బాధ్యత కలిగి ఉంటారని తెలిపారు. ప్రతి ఏటా ఆగస్టు 19న వచ్చే ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని ఇలాంటి సేవా కార్యక్రమాలతో జరుపుకోవడం ఎంతో ఆనందదాయకమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేసిన అందరికీ అసోసియేషన్ సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు చిన్నింటి నాగేంద్ర. రచ్చ గణేష్. బి కే వెంకన్న. విజయగిరి రాంబాబు. బిట్ల తిరుపతి. గండి రంజిత్ కుమార్ కొక్కుల శ్రీరాములు. కోటగిరి కుమార్. పంజాల గణేష్. భాస్కర్. సత్యం. పొనగంటి రాజు. పవన్ బండి. కృష్ణ. శివ సాయి. అంబాల హరీష్. తదితరులు పాల్గొన్నారు.

నూతన కోరెం ఫ్యాక్స్ చైర్మన్ వన్నెల మమత రమణా రెడ్డి కి అభినందనల వెల్లువ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లోని కోరెం ఫ్యాక్స్ చైర్మన్ బాధ్యతలు స్వీకరించిన వన్నెల మమత రమణా రెడ్డి ఇతర పాలక వర్గానికి అభినందనలు పలువురు ప్రజా ప్రతినిధులు తెలిపారు. ఈ సందర్భంగా వారికి శాలువ తో సన్మానం నిర్వహించి స్వీట్లు తినిపించారు.భవిష్యత్ ఫ్యాక్స్ ను ఉత్తమం గా తీర్చి దిద్దేందుకు ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బోయిని ఎల్లేష్, వైస్ ఛైర్మన్ నిమ్మ వినోద్ రెడ్డి,బోయిన్ పల్లి గ్రామ సర్పంచ్ నల్ల మోహన్ ,ఉప సర్పంచ్ మెరుపుల చందన జలంధర్ గౌడ్,వివిధ గ్రామాల సర్పంచ్ లు,పార్టీ నాయకులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి ల నూతన కార్యవర్గం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మండలంలోని పెద్ద పాపయ్య పల్లి గ్రామ ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి కార్యవర్గాలు ఏర్పాటయ్యాయి.ఎమ్మార్పీఎస్ అధ్యక్షులుగా బండ శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా బోడ ప్రశాంత్, ప్రధాన కార్యదర్శులుగా తునికి నరేష్, పోచంపల్లి కళ్యాణ్, ఉపాధ్యక్షులుగా బండ అఖిల్, రేపాక రాజేష్, కోశాధికారిగా తునికి రమేష్, కార్యదర్శులుగా పోచంపల్లి మధు మోహన్ కుమార్, సహాయ కార్యదర్శగా సాయి కిరణ్, సాగర్, కార్యవర్గ సభ్యులుగా తిరుపతి, రాకేష్, భరత్ ఎంపికయ్యారు. ఎంఎస్పి అధ్యక్షుడుగా చందగల రాజు, అధికార ప్రతినిధి పోచంపల్లి సదయ్య, ప్రధాన కార్యదర్శిలు పోచంపల్లి శ్రీకాంత్, చల్లూరి శ్రావణ్, ఉపాధ్యక్షులు ఇసంపెల్లి అంజయ్య, బండ సుధాకర్, కోశాధికారి చందగళ్ల తిరుపతి, కార్యదర్శులు గిన్నారపు స్వామిదాస్, అంతడుపుల రమేష్ లు ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో మంద రాజు,ఎంఎస్పి మాజీజిల్లా అధ్యక్షులు తునికివసంత్ లు హాజరైనారు.

కమలాపూర్ ఎంపీడీవో ఆఫీస్ వద్ద పారిశుద్ధ్య కార్మికుల ధర్నా

న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలి : సర్పంచ్ సతీష్

కమలాపూర్: ప్రభాతవార్త.



కమలాపూర్ మండలంలోని గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు బుధవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద నిరసన, ధర్నా కార్యక్రమం చేపట్టారు.కనీస వేతనాలు, పని భద్రత, పరికరాలు, పెండింగ్ బిల్లులు వంటి సమస్యల పరిష్కారాన్ని కోరుతూ వారు నినాదాలు చేశారు. ఈ ధర్నాకు కమలాపూర్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పబ్బు సతీష్ గౌడ్ సంఘీభావంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా సర్పంచ్ పబ్బు సతీష్ మాట్లాడుతూ "పారిశుద్ధ్య కార్మికులు చేస్తున్న పని అత్యంత కష్టతరమైనది. వానైనా, ఎండైనా లెక్కచేయకుండా ప్రతిరోజూ గ్రామాలను శుభ్రంగా ఉంచుతున్నారు. వారి వల్లనే మన గ్రామాలు పరిశుభ్రంగా, ప్రజలు ఆరోగ్యంగా ఉంటున్నారు. కానీ వారికే సరైన జీతం, గౌరవం లేకపోవడం దురదృష్టకరం" అని అన్నారు."పారిశుద్ధ్య కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పూర్తిగా న్యాయమైనవి. ప్రభుత్వం వీటిని తక్షణమే పరిష్కరించాలి. వారికి కావాల్సిన రక్షణ పరికరాలు, సకాలంలో వేతనాలు, ఉద్యోగ భద్రత కల్పించాలి. వారి త్యాగాన్ని ప్రభుత్వం గుర్తించి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తున్నాను" అని ప్రభుత్వాన్ని కోరారు.ధర్నాలో కమలాపూర్ మండలంలోని పలు గ్రామాల నుండి వచ్చిన పారిశుద్ధ్య కార్మికులు, గ్రామ సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కార్మికులు హెచ్చరించారు.



విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమా?

మైనారిటీ కళాశాలల్లో ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి
లెక్చరర్లు, వార్డెన్లు లేకుండా విద్యాబోధన ఎలా?
గోదావరిఖని శాంతినగర్ కళాశాలలో సమస్యలపై ఆరా
పరిష్కారం అయ్యే వరకు ప్రభుత్వంపై పోరాటం:బొడ్డు రవీందర్



గోదావరిఖని, ప్రభాతవార్త:మైనారిటీ కళాశాలల్లో లెక్చరర్లు, వార్డెన్లు, ఇతర సిబ్బంది కొరతతో విద్యార్థులకు నాణ్యమైన విద్య, వసతి సౌకర్యాలు ఎలా అందుతాయని బీఆర్ఎస్ నాయకుడు బొడ్డు రవీందర్ ప్రశ్నించారు. కళాశాలల్లో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేసి విద్యార్థులకు పూర్తిస్థాయి విద్యా సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గోదావరిఖని శాంతినగర్‌లోని మైనారిటీ కళాశాలను బొడ్డు రవీందర్ బుధవారం సందర్శించారు. కళాశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులతో మాట్లాడి అక్కడ నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. అనంతరం ప్రిన్సిపాల్‌తో మాట్లాడి లెక్చరర్లు, వార్డెన్లు, ఇతర సిబ్బంది కొరత, విద్యార్థులకు ఎదురవుతున్న ఇబ్బందులపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో గురుకుల విద్యా వ్యవస్థను విస్తరించి పేద, బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు మెరుగైన విద్య అందించేందుకు చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం మైనారిటీ విద్యార్థుల విద్య, వసతి సౌకర్యాలపై నిరక్ష్యంగా వ్యవహరిస్తోందని విమర్శించారు.లెక్చరర్లు లేకుండా కళాశాలలను నిర్వహిస్తూ విద్యార్థులకు నాణ్యమైన విద్య ఎలా అందిస్తారని ప్రశ్నించారు. వార్డెన్లు లేకపోతే వసతి గృహాల్లో విద్యార్థుల భద్రత, రోజువారీ అవసరాలను ఎవరు పర్యవేక్షిస్తారని నిలదీశారు. విద్యాశాఖను ముఖ్యమంత్రి స్వయంగా పర్యవేక్షిస్తున్నప్పటికీ ఇలాంటి పరిస్థితులు కొనసాగడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనమన్నారు.మైనారిటీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న లెక్చరర్, వార్డెన్, ఇతర సిబ్బంది పోస్టులను తక్షణమే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడితే బీఆర్ఎస్ చూస్తూ ఊరుకోదని హెచ్చరిం చారు. సమస్యలు పరిష్క రించే వరకు విద్యార్థుల తర ఫున ప్రభుత్వంపై పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు.కార్యక్రమంలో ఈదునూరి శ్రీకాంత్, మేకల శ్రీనివాస్, ఒల్లాల మల్లేశం, పవన్ పత్యం, సదానందం, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

రామునిగుండాల కొండపై లక్ష్మీకటాక్షం

21న శ్రీ వరలక్ష్మీ వ్రతం
భక్తిశ్రద్ధలతో సామూహిక కుంకుమ పూజలు
మహిళలకు ఉచితంగా లక్ష్మీదేవి ప్రతిమ, పూజా సామగ్రి
భక్తులకు అన్నదాన ఏర్పాట్లు



అంతర్గాం, ప్రభాతవార్త:శ్రావణ మాసపు పవిత్రతకు ప్రతీకగా రామునిగుండాల కొండపై శ్రీ వరలక్ష్మీ అమ్మవారి ఆరాధనకు ఆలయం ముస్తాబవుతోంది. ఇతిహాస ప్రాశస్తం కలిగిన రామునిగుండాల కొండపై స్వయంభువుగా వెలసిన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానం (శ్రీరామపాద క్షేత్రం)లో ఈ నెల 21న శ్రావణ శుక్రవారం సందర్భంగా సామూహిక శ్రీ వరలక్ష్మీ వ్రతం, కుంకుమ పూజలు నిర్వహించనున్నారు. ఉదయం ప్రారంభమయ్యే ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో మహిళలు, భక్తులు తరలిరావాలని ఆలయ కమిటీ పిలుపునిచ్చింది.శ్రావణ శుక్రవారం శ్రీ మహాలక్ష్మీదేవిని భక్తిశ్రద్ధలతో కొలిచే సంప్రదాయం అనాదిగా కొనసాగుతోంది. సకల శుభాలకు, ఐశ్వర్యానికి, సౌభాగ్యానికి అమ్మవారి అనుగ్రహమే కారణమని భక్తుల విశ్వాసం. ఈ నేపథ్యంలో రామునిగుండాల కొండపై సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఏర్పాట్లు చేస్తోంది.

ప్రతి ఇంటా సిరిసంపదలు వెల్లివిరియాలని..

కుటుంబాల్లో సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, సిరిసంపదలు వెల్లివిరియాలని ఆకాంక్షిస్తూ మహిళలు సామూహికంగా వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించనున్నారు. అనంతరం కుంకుమ పూజల్లో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందనున్నారు. పూజా కార్యక్రమాలకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కమిటీ ఏర్పాట్లు చేపడుతోంది.

ఉచితంగా లక్ష్మీదేవి ప్రతిమ

వ్రతంలో పాల్గొనే భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మీదేవి డాలర్ (ప్రతిమ), పూజా ద్రవ్యాలను ఉచితంగా అందజేయనున్నారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తుల కోసం అన్నదానాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు. దీంతో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొనే అవకాశం ఉంది.

భక్తులకు ఆలయ కమిటీ ఆహ్వానం

శ్రావణ శుక్రవారం నిర్వహించే ఈ పవిత్ర పూజా కార్యక్రమాల్లో మహిళలు, భక్తులు, కుటుంబ సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ కమిటీ ప్రధాన కార్యదర్శి మేడి తిరుపతి కోరారు. భక్తులు నిర్దిత సమయానికి ఆలయానికి చేరుకుని ప్రశాంత వాతావరణంలో పూజల్లో పాల్గొనాలని సూచించారు. భక్తి, ఆధ్యాత్మికత వెల్లివిరిసేలా నిర్వహించనున్న ఈ వేడుకలో పాల్గొని శ్రీ వేంకటేశ్వరస్వామి, శ్రీ మహాలక్ష్మీ అమ్మవారి అనుగ్రహాన్ని పొందాలని కోరారు.

పాఠశాలల క్రీడా నిధులు పెంచాలి

రూ.25 వేలతో క్రీడా అవసరాలు తీరవు.. ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడలకు పెద్దపీట వేయాలి.. మంత్రులకు పేట పెద్దపల్లి జిల్లా నాయకుల వినతిసుల్తానాబాద్, ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలకు మంజూరు చేస్తున్న క్రీడా నిధులను పెంచాలని పేట పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ వేల్పుల సురేందర్, ప్రధాన కార్యదర్శి దాసరి రమేష్ కోరారు. ఈ మేరకు మంత్రులకు వినతిపత్రం అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల శారీరక, మానసిక వికాసంతోపాటు క్రీడా ప్రతిభను పెంపొందించేందుకు ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం పాఠశాలలకు మంజూరు చేస్తున్న రూ.25 వేల నిధులు క్రీడా అవసరాలకు ఏమాత్రం సరిపోవడం లేదని వారు పేర్కొన్నారు. క్రీడా సామగ్రి ధరలు పెరగడంతో పాటు విద్యార్థుల సంఖ్య, క్రీడల్లో వారి భాగస్వామ్యం పెరిగిందన్నారు. కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్, అథ్లెటిక్స్ తదితర క్రీడలకు అవసరమైన పరికరాల కొనుగోలుకు అధిక వ్యయం అవుతోందని తెలిపారు.పోటీలకు వెళ్లాలంటే..పాఠశాల స్థాయి నుంచి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనే విద్యార్థులకు ప్రయాణం, ఆహారం, క్రీడా దుస్తులు, పరికరాలు తదితర ఖర్చులు అవుతున్నాయని వివరించారు. దీంతో పాఠశాలలపై అదనపు ఆర్థిక భారం పడుతోందన్నారు. పోటీల్లో పాల్గొనే విద్యార్థుల ప్రయాణం, ఆహారం తదితర ఖర్చులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని మంత్రులను కోరారు.



ప్రత్యేక క్రీడా బడ్జెట్ అవసరం

ప్రభుత్వ పాఠశాలలకు ప్రతి సంవత్సరం అవసరమైన క్రీడా సామగ్రిని అందించేలా ప్రత్యేక క్రీడా బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను గుర్తించి జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించే క్రీడాకారులుగా తీర్చిదిద్దేందుకు మరింత ఆర్థిక సహకారం అందించాలని కోరారు. విద్యార్థుల ఆరోగ్యం, భవిష్యత్తు, క్రీడా అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని రూ.25 వేల క్రీడా నిధులను పెంచాలని డాక్టర్ వేల్పుల సురేందర్, దాసరి రమేష్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కే లక్ష్మణ్ పెద్దపెల్లి జిల్లా ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ సుల్తానాబాద్ మండలం ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ తాండ్ర ప్రణయ్ వ్యాయామ ఉపాధ్యాయులు జి వెంకటేష్ వెంకట్ పిడి కరీంనగర్ జిల్లా మాజీ అధ్యక్షులు అంతడుపుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

వేములవాడలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

వేములవాడ ఫోటోగ్రఫీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి విశేష సేవలందించిన లూయిస్ డాగెర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఫోటోగ్రఫీకి సంబంధించిన జెండాను ఆవిష్కరించి, కేక్ కట్ చేసి ఫోటోగ్రాఫర్లు సంబరాలు జరుపుకున్నారు. ఫోటోగ్రఫీ అనేది కేవలం చిత్రాలను బంధించడం మాత్రమే కాకుండా, కాలాన్ని, జ్ఞాపకాలను, సమాజంలోని ముఖ్యమైన సంఘటనలను భద్రపరిచే శక్తివంతమైన మాధ్యమమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతతో ఫోటోగ్రఫీ రంగంలో అనేక మార్పులు వచ్చినప్పటికీ, ఒక మంచి ఫోటో ఒక సంఘటనను చరిత్రలో నిలిపే శక్తిని కలిగి ఉంటుందని తెలిపారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా పట్టణ ఫోటోగ్రాఫర్లకు శుభాకాంక్షలు తెలిపారు.





22న జిల్లా స్థాయి అథ్లెటిక్స్ ఎంపిక పోటీలు

సుల్తానాబాద్, ప్రభాతవార్త:

పెద్దపల్లి జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 22వ తేదీన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలను సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కె. గట్టయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ పోటీలు అండర్14, అండర్16, అండర్18, అండర్20 బాలబాలికలు, అలాగే పురుషులు, మహిళలు విభాగాల్లో నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఉదయం 8 గంటలకు పోటీలు ప్రారంభమవుతాయని, ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను తెలంగాణ రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.వయో విభాగాలను అనుసరించి 600 మీటర్లు, 800 మీటర్లు, 1000 మీటర్లు, 1500 మీటర్లు, 2 కి.మీ., 3 కి.మీ., 5 కి.మీ., 10 కి.మీ. పరుగులు, ట్రయాథ్లాన్ (ఏ, బీ, సీ) విభాగాల్లో పోటీలు నిర్వహిస్తారు.పోటీల్లో పాల్గొనదలిచిన క్రీడాకారులు వయస్సు నిర్ధారణ పత్రాలతో హాజరుకావాలని, ప్రతి ఈవెంట్‌కు రూ.100 ప్రవేశ రుసుము చెల్లించాలని నిర్వాహకులు సూచించారు. పూర్తి వివరాలకు 9618336976 నంబర్‌ను సంప్రదించాలని కోరారు.

పెద్దాపూర్‌లో టిబీ ముక్త్ భారత్ అభియాన్ ఉచిత ఎక్స్‌రే పరీక్షలు

జూలపల్లి,ప్రభాతవార్త:



టిబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా పెద్దాపూర్ గ్రామంలో జూలపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు ఉచిత మొబైల్ వైద్య శిబిరం నిర్వహించారు.జూలపల్లి మండల వైద్యాధికారి డాక్టర్ సంపత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో 14 సంవత్సరాల పైబడిన వారికి ఉచిత ఎక్స్‌రే పరీక్షలు నిర్వహించారు.ఈ సందర్భంగా 232 మందికి ఎక్స్‌రే పరీక్షలు,టిబీ వ్యాధి అనుమానితుల నుంచి 61 మందికి తెమడ పరీక్షలు నిర్వహించారు.టిబీ వ్యాధిని ముందస్తుగా గుర్తించి,ప్రజలకు అవసరమైన వైద్య సేవలు అందించడమే ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని వైద్య సిబ్బంది తెలిపారు.ఈ కార్యక్రమంలో పెద్దాపూర్ సర్పంచ్,జూలపల్లి మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు తొగరు శ్రీనివాస్,గ్రామ పంచాయతీ కార్యదర్శి తీగల సతీష్,ఎంఎల్‌హెచ్‌పీ సుస్మిత సాయి,ఏఎన్ఎంలు అరుణ,రుక్మిణి,ఆపరేటర్ ప్రదీప్,ఆశా వర్కర్లు,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉచిత వైద్య పరీక్షలు చేయించుకున్నారు.

సమయ పాలన పాటించని ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం లో ప్రభుత్వ ఉద్యోగులు సమయ పాలన పాటించ కుండా ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారిని విధుల నుండి తొలగించాలని పలువురు కోరారు. ప్రభుత్వ ఆఫీసులకు నిరంతరం ఎంతోమంది పనుల నిమిత్తం వస్తున్నారు కానీ సమయ పాలన ఉద్యోగులు పాటించకపోవడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పలువురు మండల వాసులు తెలిపారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

చొప్పదండి,ప్రభాతవార్త:

చొప్పదండి మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌరస్తా వద్ద ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహించారు. ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఫోటోగ్రఫీ పితామహుడు లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి రాష్ట్ర ఫోటోగ్రఫీ జెండాను మున్సిపల్ చైర్పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షుడు బొడిగె అజయ్ కుమార్ లు ఆవిష్కరించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్పర్సన్ మాట్లాడుతూ ఫోటోగ్రఫీ అనేది కేవలం ఒక బటన్ నొక్కితే వచ్చేది కాదని ఫోటోగ్రఫీ అనేది తరతరాలు నిలిచిపోయే చిరకాల జ్ఞాపకం అని పేర్కొన్నారు.ఫోటోగ్రఫీ వృత్తిపై ఎందరో ఆధారపడి జీవనం సాగిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమమైనా ఫోటోగ్రాఫర్ల తోని ప్రారంభమవుతుందని ఫోటోగ్రఫీతోనే అన్ని కార్యక్రమాలు కొనసాగుతాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ పెనుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడు



గుర్రం సుజిత్ రెడ్డి,కౌన్సిలర్ ఒలగొత్తుల సురేష్ మాజీ ఎంపీపీ వల్లాల కృష్ణ హరి ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు నెల్లి శేఖర్, ప్రధాన కార్యదర్శి అనుమల మహేష్ ,కోశాధికారి సింహాచలం కన్నా, ప్రచార కార్యదర్శి వడ్లూరి శశి సభ్యులు బొడిగె వెంకటేష్ సిరిపురం శ్రీనివాస్, సామల కిషోర్,పెద్దెల్లి శ్యామ్, సామల సుధాకర్ మునిగాల వంశీ, ప్రవీణ్ కుమార్ గజ్జల రమేష్, శేఖర్, చేపూరి గోపి,నాయకులు ముద్దం తిరుపతి, కొత్తూరు మహేష్,వడ్లూరి శ్యాం,మనోహర్,వడ్లూరి అజయ్ పాల్గొన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలి

బిజెపి మండల అధ్యక్షులు మొగిలి మహేష్

చొప్పదండి,ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నటువంటి ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కేంద్ర ప్రభుత్వం వాటా కూడా లక్ష ఇరవై వేల రూపాయలు ఉందని గుర్తు చేశారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ఎక్కడ చూసినా గాని ఇందిరమ్మ ఇండ్ల విషయంలో పారదర్శకత పాటించడంలేదని ఇష్టానుసారంగా త్రీమెన్ కమిటీ అని పెట్టి కేవలం కాంగ్రెస్పార్టీ కార్యకర్తలకు గత ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసినటువంటి వారికి మాత్రమే ఇండ్లు ఇవ్వడమేంటని మండిపడ్డారు. ఎల్ త్రీ, ఎల్ టు కాకుండా ఎల్ వన్ లో ఉన్న వారికి మాత్రమే ఇండ్లు ఇవ్వాలని, రెండవ విడుద ఇందిరమ్మ ఇండ్లలో అర్హులైన వారికి మాత్రమే ఇండ్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

కొండగట్టు అంజన్నకు అష్టోత్తర కలశాభిషేకం

ఘనంగా ముగిసిన శ్రావణ సప్తహా ఉత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న శ్రావణ సప్తహా ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం ఆలయ అర్చకులు ,వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీ స్వామి వారికి పట్టు వస్త్రాలంకరణ జరిపి సహస్రనామార్చనతో 108 అష్టోత్తర కలశాభిషేకాన్ని ఘనంగా నిర్వహించారు,అంతేకాకుండా శ్రీ వెంకటేశ్వర స్వామి, అమ్మవార్లకు పంచామృత అభిషేకాలు, అమ్మవారి సన్నిధిలో కుంకుమార్చనలు, ఓడి బియ్యం సమర్పించి,గరుడ వాహన సేవ జరిపిన అనంతరం ఆలయంలో సహస్ర దీపాలంకరణ కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు, ఆంజన రెడ్డి తోపాటు ఆలయ అధికారులు, భక్తులు పాల్గొన్నారు.

అంజన్న ఆలయంలో అంతరాలయ దర్శనాలు రద్దు

మల్యాల, ప్రభాతవార్త:



ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో ఈనెల 20 నుండి 21 వరకు రెండు రోజుల భక్తులకు అంతరాలయ దర్శనాలను రద్దు చేస్తున్నట్లు ఆలయ కార్యనిర్వహణాధికారి అంజనారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు, శ్రీ స్వామివారి గర్భాలయం లో మరమ్మత్తు పనులు చేపడు తున్నందున భక్తులకు అంతరాలయ దర్శనాలను తాత్కాలికంగా నిలిపివేయ నున్నట్లు, తిరిగి ఈనెల 22 శనివారం నుండి యధావిధిగా దర్శనాలు కొనసాగుతాయని, భక్తులు సహకరించాలని ఈవో పేర్కొన్నారు.

హైస్కూల్లో వైభవంగా ఆహార ఉత్సవం

రామడుగు, ప్రభాతవార్త :



మండలం లోని గుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో బుధవారం ఆహార ఉత్సవాన్ని వైభవంగా నిర్వహించారు .పాఠశాల విద్యార్థులు వివిధ రకాల వంటకాలను తయారు చేసి స్టాల్స్ ఏర్పాటు చేసి ఆహార ఉత్సవంలో ప్రదర్శించారు. విద్యార్థులు తయారు చేసిన వంటకాలను ఉపాధ్యాయులు విక్షించారు.విద్యార్థులు తయారు చేసిన వంటకాలను రుచి చూసి విద్యార్థుల ను అభినదించారు. వంటకాల తయారు చేయడం లో ఊయోగించిన పోషకాల గురించి అడిగి తెలుసుకున్నారు.చదువుతో పాటు అన్ని రంగాల్లో రానించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు భగవంతయ్య, ఉపాధ్యాయులు కే.మంజుల, కవిత, ఉమర్ అలీ, దయాకర్ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు .

ప్రతి ఇంటిలో మొక్కలు నాటాలి పర్యావరణాన్ని పరిరక్షించాలి

మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని అన్ని వార్డులలోని ప్రజలు ప్రతి ఇంటిలో మొక్కలను నాటాలని, అప్పుడే పర్యావరణాన్ని పరిరక్షించడంలో భాగస్వాములము అవుతామని చొప్పదండి మునిసిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరిత శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ మేరకు బుధవారం చొప్పదండి పట్టణంలోని నాలుగవ వార్డులో కౌన్సిలర్ కనుమల్ల రాజశేఖర్ ఆధ్వర్యంలో మొక్కల పంపిణీ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ మొక్కల పంపిణీ కార్యక్రమానికి చైర్ పర్సన్ సరిత శ్రీనివాస్ తో పాటు వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు గుర్రం సుజిత్ రెడ్డిలు హాజరై మొక్కల పంపిణీ కార్యక్రమం లో భాగస్వాములు అయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని, పచ్చదనాన్ని పెంపొందించేందుకై బాధ్యతగా తీసుకొని ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శివాని, యువజన అధ్యక్షులు బండారి అఖిల్ తో పాటు వార్డు ప్రజలు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త

మల్యాల మండలంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి సిద్ధం

- తహసిల్దార్ శ్రీనివాస్

మల్యాల,ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ముద్రించిన స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీకి ఏర్పాట్లు చేసినట్లు మల్యాల తహసిల్దార్ జి ,శ్రీనివాస్ తెలిపారు, ఆగస్టు 15న జిల్లా కేంద్రంలో రాష్ట్ర మంత్రి ఆధ్వర్యంలో కొత్త స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారని తెలిపారు, అయితే మల్యాల మండల వ్యాప్తంగా 19 గ్రామాలలో అంత్యోదయ, అన్నపూర్ణ, ఆహారభద్రత కార్డుదారులు మొత్తం 17394 ఉండగా, వీరందరికీ స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీకి చర్యలు తీసుకున్నట్లు తెలిపారు, ఈ మేరకు గ్రామ పరిపాలన అధికారులకు గ్రామాల వారి కార్డులను అందజేశామని, గ్రామపంచాయతీలలో జిపిఓ ల ఆధ్వర్యంలో లబ్ధిదారులకు ఇట్టి కార్డులను పంపిణీ చేస్తారని తహసిల్దార్ వివరించారు.

పచ్చదనంతో చొప్పదండి పట్టణం కళకళలాడాలి

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో ప్రతి ఇంట చెట్ల పెంపకం ద్వారా పట్టణమంతా పచ్చదనంతో కలకలలాడాలని చొప్పదండి మున్సిపల్ చైర్ పర్సన్ వడ్లూరి సరితా శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం పట్టణంలోని ఆరవ వార్డులో కౌన్సిలర్ ఒలగొత్తుల సురేష్ ఆధ్వర్యంలో ఇంటింటా మొక్కలను పంపిణీ చేశారు. వైస్ చైర్ పర్సన్ పెరుమండ్ల మానస గంగయ్య, కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షులు గుర్రం సుజిత్ రెడ్డి, వార్డు అధికారి లలిత, శ్రీ వాణి, పద్మ లు పాల్గొని ప్రజలకు మొక్కలను అందించారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు దుంపేటి కొండయ్య, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

ఆర్థిక అక్షరాస్యత పై కేడీసీసీ బ్యాంకు ఆధ్వర్యంలో అవగాహన

రామడుగు,ప్రభాతవార్త:



ఆర్థిక అక్షరాస్యత పై కేడీసీసీ గోపాల్ రావు పేట బ్రాంచ్ ఆధ్వర్యంలో బుధవారం అవగాహన సదస్సు జరిగింది. ఈ సదస్సులో బ్యాంకు మేనేజర్వి ఏ. జోష్ణ ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కల్పించడంతోపాటు పిఎం జె జె బి వై, ఇ కె వై సి, పి ఎం ఎస్ బి వై, ఇనపరేటివ్ గురించి మాట్లాడుతూ ఫీల్డ్ ఆఫీసర్ బ్యాంకులో లోన్స్ పి ఎం ఇ జి పి, షీప్, డైరీ, ల్యాండ్ డెవలప్మెంట్, గృహ రుణాలు, విద్యారుణాలు విదేశాలలో చదువుకోవడానికి ఇస్తున్నామని తెలిపారు. ఎఫ్ ఎల్ సి ఖాతాదారులకు సైబర్ ఫ్రాడ్, మోసపూరిత కాల్స్ కు, ఎ పి కె ఫైల్స్, మ్యూల్ అకౌంటు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజా నరేందర్ రెడ్డి, పి ఎస్ సి సి డైరెక్టర్ మల్లారెడ్డి, ఫీల్డ్ ఆఫీసర్ బి. ఆంజనేయులు, ఎఫ్ ఎల్ సి అనిల్ కుమార్,ఎ ఇ ఒ అనంతరాజు, మొయినుద్దీన్ తో పాటు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మనీలాలోని ఇండియన్ ఎంబసీని సందర్శించిన ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ

వేములవాడ, ప్రభాతవార్త:



ఫిలిపిన్స్ దేశ రాజధాని మనీలాలోని ఇండియన్ ఎంబసీని రాష్ట్ర ప్రభుత్వ ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ బృందం సభ్యులు బుధవారం సందర్శించారు. రాష్ట్రం నుంచి గల్ఫ్ దేశాల్లో ఉపాధి కోసం వలస వెళ్లిన సుమారు 15లక్షల మంది కార్మికుల సంక్షేమం కోసం మెరుగైన వలస విధానాన్ని రూపొందించేందుకు ఈ కమిటీని ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా మనీలాలోని కమిషన్ ఆన్ ఫిలిపిన్స్ ఓవర్సీస్ ఉన్నతాధికారుల తోనూ కమిటీ సభ్యులు భేటీ అయ్యారు. ఉత్తమ వలస విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఫిలిపిన్స్ దేశ వలస విధానాన్ని ఆ దేశ ఉన్నత అధికారులు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా కమిటీ సభ్యులకు వివరించారు. ప్రపంచంలోనే అత్యుత్తమ వల విధానాన్ని అమలు చేస్తున్న ఫిలిపిన్స్ దేశంలో అమలులో ఉన్న విధి విధానాలను క్షుణ్ణంగా పరిశీలించి, ఇదే తరహా మెరుగైన వలస విధానాన్ని గల్ఫ్ కార్మికుల కోసం అమలు చేసేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే డాక్టర్ ఆర్.భూపతి రెడ్డి వెల్లడించారు. ఫిలిపిన్స్ దేశ రాజధాని మనీలాలో ఉన్న ఇండియన్ ఎంబసి అంబాసిడర్ హర్షకుమార్ జైన్, ఫస్ట్ సెక్రటరీ నీలేష్ కుమార్ రాయ్‌లతో వలస కార్మికుల విధానాల అంశాలపై కమిటీ సభ్యులు సుదీర్ఘంగా చర్చించారు. గల్ఫ్ కార్మికుల సంక్షేమం కోసం ఫిలిపిన్స్ తరహా విధానాలను అమలు చేస్తామన్న సిఎం రేవంత్ రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా ఎన్ఆర్ఐ అడ్వైజరీ కమిటీ ఫిలిపిన్స్ దేశంలో పర్యటిస్తోంది. ఈబృందంలో కమిటీ చైర్మన్, అంబాసిడర్ డాక్టర్ బిఎం వినోద్ కుమార్, వైస్ చైర్మన్ మంద భీం రెడ్డి, సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, నంగి దేవేందర్ రెడ్డి, స్వదేశ్ పరికిపండ్ల, ప్రొఫెసర్లు విజయ్ కొర్ర, శ్రీనివాస్ జునుగురు తదితరులున్నారు.

విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలి

తెలంగాణ రాష్ట్ర కమీషన్ ఫర్ ప్రొటెక్షన్ అప్ చైల్డ్ రైట్స్ సభ్యులు

మర్రిపెల్లి చందన

రుద్రంగి, ప్రభాతవార్త :



విద్యార్థి దశ నుండి ఉన్నత లక్ష్యాలతో విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని తెలంగాణ రాష్ట్ర కమీషన్ ఫర్‌ప్రొటెక్షన్ అప్ చైల్డ్ రైట్స్ సభ్యులు మర్రిపెల్లి చందన అన్నారు. బుధవారం రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన రోల్ మోడల్ విత్ హైయ్యర్ ఎడ్యూకేషన్ ఇనిస్ట్యూట్ కార్యక్రమానికి తెలంగాణ రాష్ట్ర కమీషన్ ఫర్‌ప్రొటెక్షన్ అప్ చైల్డ్ రైట్స్ సభ్యులు మర్రిపెల్లి చందన హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఇదే పాఠశాలలో చదివిన విధానాన్ని, గురువులునేర్పిన విలువలను గుర్తు చేసుకున్నారు. డబ్బు సంపాదనే లక్ష్యంగా కాకుండా విద్యార్థులు చిన్నతనం నుండే సమాజ సేవ, కరుణ వంటి వాటిపై అవగాహనపెంచుకొని సమాజ సేవకు దోహదపడాలన్నారు. పాఠశాలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకొని పరిష్కరించేదుకు కృషి చేస్తామన్నారు. పల్లల భద్రత కోసంఎల్లవేళలా కృషి చేస్తామన్నారు. డీసీపీఓ కవిత మాట్లాడుతూ విద్యార్థులు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుంటున్నారన్నారు. ఎలాంటి పరిస్థితుల నైధైర్యంగా ఎదుర్కోవాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ సతీష్, మండల విద్యాధికారి రామకృష్ణ, సర్పంచ్ గండి నారాయణ, నాయకులు, ఉపాధ్యాయులు. విద్యార్థులు ఉన్నారు.

బోయినపల్లి లో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

కెమెరా క్లిక్ శబ్దం వెనుక కనిపించని శ్రమ..

చరిత్రను భద్రపరిచే అరుదైన సేవ

బోయిన్ పల్లి ప్రభాత వార్త



క్షణం కదిలిపోతే కాలగర్భంలో కలిసిపోతుంది. కానీ, అదే క్షణాన్ని కెమెరా కంటితో బంధించి చరిత్రగా మార్చే మాయాజాలం ఫోటోగ్రాఫర్ల సొంతం. కేవలం ఒక చిత్రాన్ని మాత్రమే కాదు, సమాజంలోని సంతోషాలను, జ్ఞాపకాలను చిరస్థాయిగా నిలిపే ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ల సేవలు అమూల్యమైనవని నిరూపిస్తూ బోయినపల్లి మండల కేంద్రంలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యం లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రపంచ ఫోటోగ్రఫీకి మార్గదర్శకుడైన లూయిస్ డాగురె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.మండల ఉపాధ్యక్షులు షాదుల్లా జెండా ఎగురవేయగా ముఖ్యఅతిథిగా హాజరైన ఏఎంసీ చైర్మన్ బోయిని ఎల్లేష్ యాదవ్,సర్పంచ్ నల్లమోహన్ లు కేక్ కట్ చేశారు. అనంతరం తోటి ఫోటోగ్రాఫర్లకు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలుపుకున్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఉదయం నుంచి రాత్రి అనక, ఎండనక, వాననక ప్రతి వేడుకను, ప్రతి చారిత్రక ఘట్టాన్ని ప్రజల కళ్లముందు నిలిపే ఫోటోగ్రాఫర్ల సేవలను వక్తలు ఈ సందర్భంగా కొనియాడారు.సమాజంలో ప్రతి ఒక్కరి జీవితంలో మధుర జ్ఞాపకాలను శాశ్వతం చేసే ఏకైక కళాకారులు ఫోటోగ్రాఫర్లే అని అభిప్రాయపడ్డారు.ఈ కార్యక్రమం నాయకులు మెరుపుల జలంధర్, ఫోటో అండ్ వీడియోగ్రాఫ్ సంఘం నాయకులు భూతం వీరస్వామి స్వామి,బూర మురళి,బిల్ల రవి, దుంపేటి శ్రీనివాస్,బుర్ర శివ,దండు తిరుపతి,దూస రాకేష్,దూస రాజేష్ లు ఉన్నారు.

వార్త కథనానికి స్పందన

జయవరంలో లోవోల్టేజ్ సమస్య పరిష్కారం

వేములవాడ రూరల్ ప్రభాతవార్త:



వేములవాడ రూరల్ మండలంలోని జయవరం గ్రామంలో నెలకొన్న లో వోల్టేజ్ సమస్యపై ´వార్త´లో ప్రచురితమైన కథనానికి విద్యుత్ శాఖ అధికారులు తక్షణమే స్పందించారు.´జయవరంకు తప్పని లోవోల్టేజ్ తిప్పలు´ శీర్షికన ప్రచురమైన వార్తతో కదిలిన ఎస్పీడీసీఎల్ ఉన్నతాధికారులు గ్రామంలోని సమస్యపై ప్రత్యేక దృష్టి సారించారు.సర్పంచ్ ఏండ్రియాల ప్రసాద్, గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు అధికారులు గ్రామంలో గతంలో ఉన్న 15 కేవీ ఇన్సులేటర్ల స్థానంలో, నూతన 25 కేవీ ఇన్సులేటర్లను యుద్ధప్రాతిపదికన ఏర్పాటు చేశారు. దీంతో గ్రామానికి విద్యుత్ సరఫరా మెరుగై, పాత లోవోల్టేజ్ సమస్య పూర్తిగా తొలగిపోయింది.తమ గ్రామానికి కొత్త ఇన్సులేటర్లను మంజూరు చేసి,సమస్యను శాశ్వతంగా పరిష్కరించి నందుకు విద్యుత్ శాఖ అధికారులకు గ్రామ సర్పంచ్ ఏండ్రియాల ప్రసాద్ మరియు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ప్రజా సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి, పరిష్కారానికి కృషి చేసిన´వార్త´ పత్రికకు వారు ప్రత్యేక ధన్యవాదాలు ప్రకటించారు.

వేములవాడ వార్త

వృత్తి నిబద్ధతకు నిదర్శనం బెజ్జంకి సత్యం

ఎంతోమంది ఉద్యోగులకు స్ఫూర్తి రిటైర్డ్ ఎమ్మార్వో బెజ్జంకి సత్యం

మానవీయ విలువలకు నిలువుటద్దంల నిలిచారు

బోయిన్ పల్లి ,ప్రభాత వార్త



రిటైర్డ్ డిప్యూటీ తహసిల్దార్ బెజ్జంకి సత్యం ప్రథమ వర్ధంతి ఘనంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధంతి సభకు విచ్చేసిన పలువురు ప్రజా ప్రతినిధులు అధికారులు మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిగా బెజ్జంకి సత్యం కొన్నేళ్లుగా అందించిన సేవలు నిజాయితీ సౌమ్య స్వభావం మానవీయ విలువలు చిరస్మరణీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందు వాహిని జిల్లా అధ్యక్షులు బెజ్జంకి శ్రీకాంత్, బెజ్జంకి శ్రీనివాస్,బెజ్జంకి శ్రీధర్ , మాజీ ఫుడ్ కార్పొరేషన్ చైర్మన్ మాజీ మేయర్ సర్దార్ రవీందర్ సింగ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు మోహనా చారి హైకోర్టు స్టాండింగ్ కౌన్సిల్ సభ్యులు సింగిరెడ్డి రవీందర్ రెడ్డి పలువురు ప్రజా ప్రతినిధులు, న్యాయవాదులు, జర్నలిస్టులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి

సీఆర్పి శ్రీవాణి

రుద్రంగి ప్రభాత వార్త :



ప్రభుత్వ పాఠశాలలో చదవుతున్న విద్యార్థుల విద్యాభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని సీఆర్పి శ్రీవాణి అన్నారు. జిల్లా విద్యాశాఖ ఆదేశాను సారం బుధవారం రుద్రంగి మండలంలో ఎంపిక చేసిన ఎంపీపీఎస్ రుద్రంగి, ఎంపీపీఎస్ రుద్రంగి ఎస్సీ కాలనీ, ఎంపీపీఎస్ మానాల పాఠశాలలో ఎఫ్ఎల్ఎస్లో భాగంగా విద్యార్థుల అభ్యాసన స్థాయి, ప్రతిభా పాటవాలను సీఆర్పి శ్రీవాణి మూల్యాంకనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ప్రాథమిక స్థాయి నుంచే నాణ్యమైన విద్య అందించేందుకు ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.విద్యార్థులు ధారాళంగా చదవడం, అక్షర దోషాలు లేకుండా రాయడం, గణితంలో ప్రాథమిక భావనలను అర్థం చేసుకోవడం వంటి అంశాలను పరిశీలించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయు లు, విద్యార్థులు ఉన్నారు.

మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు

- ఎస్సై ప్రశాంత్ రెడ్డి

ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండల కేంద్రంలో పోలీసులు వాహన తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్‌పై ప్రత్యేక తనిఖీలు చేపట్టినట్లు వాహనదారులు తప్పని సరిగా సరైన వాహన పత్రాలు కలిగి ఉండాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలు జరిగి ప్రాణనష్టం సంభవించే అవకాశం ఉందని ఎస్సై హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించి మద్యం మత్తులో వాహనాలు నడిపే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.యువత ట్రాఫిక్ నిబంధనలను తప్పనిసరిగా పాటిస్తూ సురక్షితంగా ప్రయాణించాలని సూచించారు. ఈ వాహన తనిఖీల కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలి

క్వాలిటీ జి.ఎం వెంకటరమణ

రామగిరి ప్రభాతవార్త వినియోగ దారునికి నాణ్యమైన బొగ్గును అందించాలని రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ జె.వెంకటరమణ అన్నారు. ఆయన బుధవారం రామగుండం3 ఏరియాలో పర్యటించారు.నూతనంగా రామగుండం రీజియన్ నాణ్యత విభాగం జనరల్ మేనేజర్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన తరువాత మొదటిసారిగా ఏరియాలో పర్యటించిన సందర్భంగా జి.యం. కార్యాలయం నందు రామగుండం3 ఏరియా జనరల్ మేనేజర్ సుంకర మధుసూదన్, ఇతర అధికారులు వారిని శాలువాతో సత్కరించి, మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా నాణ్యత విభాగం జి.ఎం మాట్లాడుతూ బొగ్గు నాణ్యతలో ఆర్ జి త్రీ ఏరియా ముందంజలో ఉందని, మున్ముందు ఇలాగే కొనసాగిస్తూ, వినియోగదారునికి నాణ్యతతో కూడిన బొగ్గును సరఫరా చేయాలని, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని పలు సలహాలు, సూచనలు ఇచ్చారు.అనంతరం వారు ఏరియా లోని ఓ.సి.పి1 ఉపరితల గనిని సందర్శించారు.ఈకార్యక్రమంలో ఎస్వోటుజిఎం యం.రామ్మోహన్, విభాగధిపతులు బి.టి.మురళీకృష్ణ, సి.జె.సురేఖ, బి.సుదర్శనం, ఆసిఫ్ యాసిన్, అప్సర్ పాషా, ఆర్.రాజేశ్వరి, షబ్బీరుద్దీన్, రవి చరణ్, మనోజ్ ఇతర అధికారులు ఉన్నారు.



పలు అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన

9 వైకుంఠ రథాలను ప్రారంభించిన మంత్రులు



మంథని ప్రభాతవార్త: మంథని మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీధర్ బాబు లు రూ. 164.64కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత గంగాపురి వద్ద న్యాక్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక బస్సు డిపో వద్ద మంథని పట్టణంలో వివిధ వార్డుల్లో జరిగే రూ. 164.64 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వీటిలో బస్ డిపో నుండి గోదావరి నది వరకు డబల్ రోడ్డు, పెట్రోల్ బంక్ నుండి బస్ డిపో వరకు రోడ్డు వెడల్పు పనులు, గాంధీ చౌక్ నుండి ముత్యాలమ్మ వాడకు రోడ్డు నిర్మాణం, గుంజపడుగు నుండి ఉప్పట్ల మీదుగా విలోచవరం వరకు రోడ్డు నిర్మాణం, సూరయ్య పల్లి నుండి కాకర్లపల్లి మీదుగా సీతంపల్లి వరకు రోడ్డు నిర్మాణం, కూనవరం నుండి ముత్తారం వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.

నూనె గింజల సాగు, ప్రకృతి వ్యవసాయం కిచెన్ గార్డెనింగ్‌పై అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త:

నూనె గింజల సాగు ప్రకృతి వ్యవసాయం కిచెన్ గార్డెన్ పై బుధవారం రైతులకు వ్యవసాయ శాఖ అధికారులు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. సూరయ్య పల్లి గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఏడీఏ అంజనీ మిశ్రా, కేవీకే శాస్త్రవేత్త డాక్టర్.వినోద్, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు పాల్గొన్నారు. వ్యవసాయ సహాయ సంచాలకులు అంజనీ మాట్లాడుతూ కృత్రిమ ఎరువుల వాడకం తగ్గించాలని ప్రకృతి వ్యవసాయం వైపు రైతులు మొగ్గు చూపాలని తెలిపారు. మండల వ్యవ సాయ అధికారి డాక్టర్ నవ్య మాట్లాడుతూ నూనె గింజల సాగు మరియు కిచెన్ గార్డెన్ మీద రైతులకి అవగాహన కల్పించడం జరిగింది. కేవీకే శాస్రవేత డాక్టర్ వినోద్, కూరగాయల విస్తీర్ణం పెంచా లని మీద అలాగే పప్పు దినుసుల పెంపకం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పలు రైతులు పాల్గొన్నారు.



పార్టీన్నియ నిర్మూలనపై రైతులకు అవగాహన

మంథని రూరల్ ప్రభాతవార్త: కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం కృషి విజ్ఞాన కేంద్రం, రామగిరి ఖిల్లా వ్యవసాయ శాఖ సంయుక్తంగా పార్టీనియం నిర్మూలన పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం రైతు వేదిక, సురయ్యపల్లి నిర్వహించిన ఈ కార్యక్రమంలో డా. టి. వినోద్ కుమార్, వ్యవసాయ విస్తరణ శాస్త్రవేత్త పార్టీనియం వల్ల పంటలు, మనుషులు, జంతువులకు కలిగే నష్టాలను రైతులకు వివరించారు. పార్థీనియం అనే కలుపు మొక్క పత్తి, కంది మరియు పొలం గట్ల మీద అధికంగా ఉండి పంట దిగుబడిని 35 శాతం వరకు తగ్గిస్తుందని దీనితోపాటు పంటకు పోషకాలను మరియు నీటిని అందకుండా చేస్తూ ఎదుగుదలను అడ్డుకుంటుందని వివరించారు. అలాగే మనుషులకు, జంతువులకు పార్టీనియం వలన విషపూరిత ప్రభావాలు ఉంటాయని తెలిపారు మనుషుల్లో అయితే చర్మ ఎలర్జీలు, శ్వాస సంబంధిత సమస్యలు, పశువుల్లో పాలు చేదుగా మారే అవకాశం ఉన్నందున రైతులు ఎప్పటికప్పుడు వీటిని పూత రాకముందే తీసివేసి ఖాళీ ప్రదేశాల్లో వీటిని తగులబెట్టి శాశ్వతంగా నిర్మూలన చేయాలన్నారు. లేనిచో ఈ కలుపు మొక్క పుప్పొడి వేల సంఖ్యలో విత్తనాలను వెదజల్లుతూ తీవ్ర నష్టం చేకూరుస్తుందిన్నారు. రసాయనిక పరంగా నిర్మూలన చూసినట్లయితే 2 4ఢీ , గ్లైఫోసిట్ వంటి మందులతో దీనిని నిర్మూలించవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చర్ . అంజనీ, మండల వ్యవసాయ అధికారి నవ్య, వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



ప్రజలకు ఉచిత వైద్య సేవలు

ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రత్యేకవాహనం

మంథని రూరల్ ప్రభాతవార్త: మంథని మండల ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించేందుకు కరీంనగర్ ప్రతిమ హాస్పిటల్ ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య సేవల కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు మంథని మండల కోఆర్డినేటర్ యస్. రాజశేఖర్ తెలిపారు. గురువారం ఉదయం మంథని ఫైర్ స్టేషన్ సమీపం నుంచి వాహనం బయలుదేరి మల్లేపల్లి, పోతారం, ఉప్పట్ల, గుంజపడుగు, నాగారం, కన్నాల, అక్కేపల్లి, సిద్ధపల్లి గ్రామాల మీదుగా కరీంనగర్‌లోని ప్రతిమ హాస్పిటల్‌కు వెళ్లనున్నట్లు తెలిపారు.ప్రతిమ హాస్పిటల్‌లో ప్రజలకు ఉచిత ఓపి సేవలు అందించడంతో పాటు, వైద్యుల సూచన మేరకు అవసరమైన వారికి బ్లడ్ టెస్టులు, ఎక్సరే,ఈసీజీ , అల్ట్రాసౌండ్ పరీక్షలు కూడా ఉచితంగా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. వైద్య సేవలు పూర్తయిన అనంతరం సాయంత్రం వాహనం తిరిగి మంథనికి చేరుకోనున్నట్లు తెలిపారు.వైద్య సేవలు పొందేందుకు హాస్పిటల్‌కు వచ్చే ప్రజలు రేషన్ కార్డుతో పాటు గతంలో తీసుకున్న పాత ఓపి పత్రాలు ఉంటే తప్పకుండా వెంట తీసుకురావాలని సూచించారు. ఈ ఉచిత వైద్య సేవలను మంథని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం మంథని మండల కోఆర్డినేటర్ యస్.రాజశేఖర్ 8099816107ను సంప్రదించవచ్చని తెలిపారు.

పలు అభివృద్ధి పనులకు మంత్రుల శంకుస్థాపన

మంథని ప్రభాతవార్త: మంథని మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట రెడ్డి శ్రీధర్ బాబు లు రూ. 164.64కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. తొలుత గంగాపురి వద్ద న్యాక్ సెంటర్ కు శంకుస్థాపన చేశారు. అనంతరం స్థానిక బస్సు డిపో వద్ద మంథని పట్టణంలో వివిధ వార్డుల్లో జరిగే రూ. 164.64 కోట్ల రోడ్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. వీటిలో బస్ డిపో నుండి గోదావరి నది వరకు డబల్ రోడ్డు, పెట్రోల్ బంక్ నుండి బస్ డిపో వరకు రోడ్డు వెడల్పు పనులు, గాంధీ చౌక్ నుండి ముత్యాలమ్మ వాడకు రోడ్డు నిర్మాణం, గుంజపడుగు నుండి ఉప్పట్ల మీదుగా విలోచవరం వరకు రోడ్డు నిర్మాణం, సూరయ్య పల్లి నుండి కాకర్లపల్లి మీదుగా సీతంపల్లి వరకు రోడ్డు నిర్మాణం, కూనవరం నుండి ముత్తారం వరకు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు నాయకులు అధికారులు పాల్గొన్నారు.



మంథని వార్త



పట్టుదలతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలి

వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వోల్లాల వెంకటేశ్వర్లు

దరియాపూర్ మోడల్ స్కూల్ విద్యార్థులకు

ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పుస్తకాల వితరణ

ముత్తారం, ప్రభాతవార్త:



విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ పరీక్షలో మంచి ప్రతిభ కనబరిచి ఉన్నత స్థాయికి ఎదగాలని వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ చార్టర్ ప్రెసిడెంట్ వోల్లాల వెంకటేశ్వర్లు అన్నారు. ముత్తారం మండలంలోని దరియాపూర్ తెలంగాణ మోడల్ స్కూల్ 8వ తరగతి విద్యార్థులకు ఎన్ ఎమ్ ఎమ్ ఎస్ (నేషనల్ మీన్స్ కమ్‌మెరిట్ స్కాలర్‌షిప్) అర్హత పరీక్ష పుస్తకాల వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వోల్లాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా స్ఫూర్తిదాయక సందేశం అందించారు. కష్టపడి చదివే ప్రతి విద్యార్థికి అవకాశాలు తప్పక లభిస్తాయని, ప్రస్తుత అవకాశాలను సద్వినియోగం చేసుకుని భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థుల చదువుకు సంబంధించిన అవసరాలతో పాటు భవిష్యత్తులో ఏర్పడే అత్యవసర విద్యా అవసరాలకు తమవంతు సహాయ సహకారాలను నిరంతరం అందిస్తామని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థుల విద్యాభివృద్ధికి వాసవి ఇంటర్నేషనల్ క్లబ్ అందిస్తున్న సహకారం ఎంతో అభినందనీయమని పేర్కొన్నారు. పుస్తకాలను అందించడం ద్వారా విద్యార్థుల చదువుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని తెలుపుతూ క్లబ్ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గవర్నర్ ఇల్లందుల కిషోర్ కుమార్, ప్రెసిడెంట్ గంప ఆదిత్య, సెక్రటరీ యేల్లంకి హరి ప్రసాద్, పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది, 8వ తరగతి విద్యార్థులు పాల్గొన్నారు.

లక్ష్మీపురంలో రైతులకు ఎల్ఆర్ఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

మంథని రూరల్ ప్రభాతవార్త:



ల్యాండ్ మార్క్ రీజన్ అగ్రి (ఎల్ఆర్ఏ) ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీ పురం గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఆర్ఏ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ పత్తి సాగులో అంతర పంటల ప్రాముఖ్యత, సహజ కషాయాల తయారీ, వినియోగం గురించి వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వేయాలని, 4ఆర్ పద్ధతులను పాటించాలని సూచించారు. పత్తి పంటలో 45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయవద్దని, అత్యంత విషపూరితమైన పురుగు మందులను అసలు వాడవద్దని రైతులకు స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయంతో పాటు ఆగ్రోఫారెస్ట్రీ ప్లాంటేషన్ చేపట్టాలని పిలుపునిచ్చారు. కూలీల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తూ, పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో తప్పనిసరిగా పిపిఇ కిట్ ధరించాలని, ఇంటి వద్దగానీ, చేను వద్దగానీ ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే కూలీల వివరాలను రికార్డు చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు తోట సురేష్, ఫీల్డ్ ఆఫీసర్లు సి.హెచ్. మహేష్, ప్రశాంత్ రాజు తో పాటు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

బిఆర్ఎస్ పాలన లోరాష్ట్రం సుభిక్షం

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



గత బిఆర్ఎస్ పాలలో రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని మాజీ మంత్రి బిఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని బీ ఆర్ ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ లో బుధవారం మాజీ మంత్రివర్యులు, బీ ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూ సర్వాయి పాపన్న విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా రేవంత్ రెడ్డి సామాజిక న్యాయం గురించి మాట్లాడటం హాస్యాస్పదంకాంగ్రెస్ జాతీయ పార్టీ అయి ఉంది కూడా రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీ నడుస్తోంది..రేవంత్ రెడ్డి ఛైర్మన్ గా ప్రైవేట్ లిమిట్ కంపెనీ నడుస్తోందని, డైరెక్టర్స్ గా రేవంత్ రెడ్డి అన్నదమ్ములు తిరుపతి రెడ్డి భూపాల రెడ్డి, కొండల్ రెడ్డి, జగదీష్ రెడ్డి, కృష్ణ రెడ్డి కనుసన్నల్లో హైదరాబాద్, రంగారెడ్డి పరిధిలో భూ ఆక్రమణ జరుగుతుంది.కేసీఆర్ ఉద్యమ నాయకుడిగా, పోరాట ఫలితం తెలంగాణ రాష్ట్రం సాకారం అయింది.దశాబ్ద కాలంగా కెసిఆర్ కుల వృత్తులు ప్రోత్సహిస్తూ, విద్యా అవకాశాలు కల్పించేందుకు విద్యాలయాలు ఏర్పాటు చేశారు.కేసీఆర్ కుల వృత్తులు ప్రోత్సహించారు. కుటుంబం యూనిట్ల 1,25,000 విలువైన గొర్రెలు అందిస్తే, రేవంత్ రెడ్డి కనుమరుగు చేశారు.గీత కార్మికుల కు చెట్టు పన్ను రద్దు చేశారు.మద్యం దుకాణాల్లో గీత కార్మికులకు రిజర్వేషన్ కల్పించారు.రజకులు, నేత కార్మికులకు విద్యుత్ రాయితీ ఇచ్చారువ్యవసాయానికి కులం లేదు.. మతం లేదు.. రైతుల కుటుంబాలకు భరోసా కల్పించేందుకు రైతు బంధు, రైతు బీమా కల్పించారు. విద్యను ప్రోత్సహించారుజగిత్యాల జిల్లాలో 700 లకు పైగా చెరువులు ఉంటే 200 లకు పైగా చేప నారు పోయలేదు డిసెంబర్లో చేప నారు పంపిణీ చేస్తే. లాభం ఏమిటి అని ప్రశ్నించారు.ఉమ్మడి రాష్ట్రంలో 58 ఏళ్లలో 261 గురుకులాలు ఉంటే, కేసీఆర్ ముఖ్యంత్రిగా కేసీఆర్ బీసి గురుకులాలు 19 ఉంటే 262కు పెంచారు.ఎస్సీ 134 నుండి 268 కు పెంచారు. ఎస్టీ 96 నుండి 160 కి పెంచారు.మైనారిటీ 12 మాత్రమే ఉంటే 204 కు పెంచారు.కేసీఆర్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన అనంతరం కుల వృత్తులు ప్రోత్సహించడంతో పాటు, విద్యకు ప్రాధాన్యత ఇస్తూ 652 గురుకులాలు ఏర్పాటు చేశారు.గురుకుల పాఠశాలలను జూనియర్ కళాశాలలు గా అప్గ్రేడ్ చేశారు. సమావేశంలో వొద్దినేని హరిచరన్ రావు, మున్నా , కోరుకంటి రాము,తోట హరీష్, శీలం ప్రవీణ్ కుమార్, ఆయిల్నేని వెంకటేశ్వర రావు, జున్ను రాజేందర్, కళ్లేపల్లి దుర్గయ్య, గాజుల రాజేందర్, నేహాల్, శీలం సురేందర్,పోనిశెట్టి మహేష్, ధర రమేష్ బాబు, ఆనంద్ రావు,అబ్దుల్ బారి, నరేష్ గౌడ్, సాయి, గుండా మధు,సన్నిత్ రావు,నక్క జీవన్,హరి,శివ తదితర నాయకులు పాల్గొన్నారు.

విద్యుత్ ఉద్యోగుల సమస్యలు తక్షణమే పరిష్కరించాలి

టీజీపీఈజేఏసీహైదరాబాద్ విద్యుత్ సౌధ వద్ద

పెద్దపల్లి జిల్లా ఉద్యోగుల నిరసన



పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యుత్ శాఖ ఉద్యోగుల 14 పెండింగ్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ హైదరాబాద్‌లోని విద్యుత్ సౌధ వద్ద తెలంగాణ పవర్ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో చేపట్టిన మహా ధర్నాలో పెద్దపల్లి జిల్లాకు చెందిన ఇంజనీర్లు, కార్మికులు విశేషంగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా కంపెనీ నాయకులు మాట్లాడుతూ ట్రాన్స్‌మిషన్, డిస్ట్రిబ్యూషన్ నెట్‌వర్క్‌ను మెరుగుపరచడంతో పాటు జెన్‌కోలో విద్యుత్ ఉత్పత్తి సామర్థ్యాన్ని పెంచేందుకు చర్యలు తీసుకోవాలని కోరారు. టీజీట్రాన్స్‌కో, టీజీడిస్కమ్‌లలో సబ్‌స్టేషన్ షిఫ్ట్ ఆపరేషన్ల కోసం కొత్త పోస్టులను మంజూరు చేసి నియామకాలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆర్టిజన్లకు ఏపీఎస్ఈబీ సర్వీస్ రూల్స్ వర్తింపజేయాలని, యాదాద్రి థర్మల్ పవర్ స్టేషన్‌లో ఔట్ సోర్సింగ్ ఉపసంహరించుకోవాలని స్పష్టం చేశారు.ఉద్యోగుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఉన్నతాధికారులు సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో కంపెనీ సెక్రటరీ ఎస్.వి.రమణరావు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఓ.సత్యనారాయణ రావు, సీనియర్ నాయకుడు సిరిపల్లి కృష్ణ, కార్మికులు ఓదేలు, మహంకాళి శ్రీనివాస్, పలువురు యూనియన్ ప్రతినిధులు పాల్గొన్నారు.

గర్భిణీకి రక్తదానం చేసిన లయన్స్ క్లబ్ అధ్యక్షుడు తిరుపతి రెడ్డి

పెద్దపల్లి, ప్రభాతవార్త:



వరల్డ్ హ్యుమానిటేరియన్ డే సందర్భంగా లయన్స్ క్లబ్ ఆఫ్ పెద్దపల్లి రంగనాయక ఆధ్వర్యంలో సమాజ సేవలో భాగంగా రక్తదాన కార్యక్రమం నిర్వహించారు. కమాన్పూర్ గ్రామానికి చెందిన నిండు గర్భిణీ పిడుగు రమ్యకు ఆపరేషన్ నిమిత్తం అత్యవసరంగా రక్తం అవసరం కాగా, విషయం తెలుసుకున్న లయన్స్ క్లబ్ పెద్దపల్లి రంగనాయక అధ్యక్షుడు లయన్ లింగాల తిరుపతి రెడ్డి స్పందించి రక్తదానం చేశారు. సమయానికి రక్తం అందజేసి గర్భిణీకి, పుట్టబోయే బిడ్డకు ఆపద కలగకుండా కాపాడేందుకు ముందుకు రావడం అభినందనీయమని క్లబ్ సభ్యులు పేర్కొన్నారు. ఆపదలో ఉన్నవారికి సేవా కార్యక్రమాలు నిర్వహించడమే లయన్స్ క్లబ్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సెక్రటరీ తాళ్ల మురళీకృష్ణ, రూరల్ డిసి కొమ్ము కరుణాకర్, జెడ్ సి లయన్ వేల్పుల రమేష్, నల్ల మధుకర్ రెడ్డి, పులిపాక రవీందర్, అనంతుల లక్ష్మ ణ్, వీరబోయిన శ్రీకాంత్, గణపతి రాజేష్ తో పాటు ఇతర లయన్ సభ్యులు పాల్గొన్నారు.

వెల్దిలో గుండెపోటుతో ఇద్దరు మృతి



మానకొండూర్, ప్రభాతవార్త : మండలంలోని వెల్ది గ్రామంలో కోరుకంటి మధుసూదన్ రావు(65) (ఎన్ ఆర్ ఐ,), వడ్లూరి లక్ష్మ య్య (68) అనే రైతు ఇద్దరు గుండెపోటుతో మృతి చెందినట్లు బుధవారం గ్రామస్తులు తెలిపారు, కోరకంటి మధుసూదన్ రావు హైదరాబాదులో గుండెపోటుతో మృతి చెందాడు, అలాగే వడ్లూరి లక్ష్మ య్య గుండెపోటుతో మృతి చెందాడు. ఒకేరోజు గ్రామానికి చెందిన ఇద్దరు గుండెపోటుతో మృతి చెందడం పట్ల ప్రజలు భయాందోళన చెందుతున్నారు.

కల్వచర్ల గ్రామ సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని మంత్రులకు వినతి

రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం, కల్వచర్ల గ్రామ సమగ్ర అభివృద్ధికి నిధులు కేటాయించాలని మరియు ప్రజా సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ఐటీ పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కు అలాగే రోడ్లు !! భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి బుధవారం ప్రత్యేకంగా కలిసి వివిధ అంశాలపై గ్రామ సర్పంచ్ రెండ్ల శారద కుమార్ వినతిపత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ శారద మాట్లాడుతూ కల్వచర్ల గ్రామం వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ, ఇంకా అనేక ప్రాథమిక వసతుల కొరత ఉందని తెలిపారు. గ్రామ ప్రజల దీర్ఘకాలిక సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటికి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. కల్వచర్ల గ్రామంలో జనాభా పెరుగుతున్న నేపథ్యంలో అంతర్గత రోడ్ల అవసరం అత్యంత ఆవశ్యకంగా మారిందని ప్రస్తుతం అనేక వీధుల్లో రోడ్లు లేకపోవడం వలన ముఖ్యంగా వర్షాకాలంలో బురద, నీరు నిలిచి విద్యార్థులు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కాబట్టి గ్రామంలోని వివిధ వీధుల్లో సుమారు 5000 మీటర్ల పొడవున సిసి రోడ్ల నిర్మాణానికి తక్షణమే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని మంత్రి శ్రీధర్ బాబును కోరారు.

ధర్మపురి వార్త

బుగ్గారంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



బుగ్గారం ప్రభాతవార్త బుగ్గారం మండల కేంద్రంలో బుధవారం రోజున స్థానిక గ్రామ పంచాయతీ ఆవరణలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు తహసిల్దార్ భూమేష్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నక్క రాజవ్వ రాజయ్య, ఉప సర్పంచ్, జంగ లావణ్య శ్రీనివాస్ , వార్డు సభ్యులు శిరీష, సమత, పోషరాజు, లింగన్న, డీలర్లు రెడ్డి, సదాశివ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నగునూరి నర్సాగౌడ్, పెద్దనవేణీ శంకర్, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలు

పెగడపల్లి, ప్రభాతవార్త:

పెగడపల్లి మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రపంచ ఫోటోగ్రఫీ డే వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సంఘం ఆదేశాల మేరకు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఫోటోగ్రఫీ రంగానికి విశేష సేవలందించిన లూయిస్ డాగురేను స్మరించుకున్నారు.లిటిల్ స్మైల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 25 మందికి అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో పెగడపల్లి మండల ఫోటో మరియు వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

జగిత్యాల చాంబర్ అఫ్ కామర్స్ ఎన్నికలు ఏకగ్రీవం

-అధ్యక్షులుగా రెండోసారి ఎన్నికైన కమటాల శ్రీనివాస్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:జగిత్యాల చాంబర్ ఆఫ్ కామర్స్ (వర్తక సంఘం) ఎన్నికల ప్రక్రియ బుధవారం ఏకగ్రీవంగా పూర్తయ్యింది.రెండోసారి కమటాల శ్రీనివాస్ ఎన్నికయ్యారు.ఈనెల 15న వెలువడిన నోటిఫికేషన్ ప్రకారం బుధవారం నామినేషన్ల స్క్రుటిని చేపట్టగా, ప్రకటించిన 5 పదవులకు ఒక్కొక్క నామినేషన్ మాత్రమే దాఖలయ్యాయి. వాటిని పరిశీలించిన అనంతరం సంబంధిత అభ్యర్థులను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించి ధ్రువీకరణ పత్రాలు అందజేశారు.అధ్యక్షులుగా కమటాల శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా పెద్ది శ్రీనివాస్, కోశాధికారిగా కప్పల శ్రీకాంత్, ఉపాధ్యక్షులుగా ఎలిమిల్ల చంద్రకాంత్, సహాయ కార్యదర్శి గా సామ సునీల్ కుమార్ లు ఎన్నికయ్యారు.ఈ సందర్భంగా వీరిని ఎన్నికల కన్వీనర్ పల్లెల రాజయ్య, ఎన్నికల అధికారి పబ్బ శ్రీనివాస్, ఉప ఎన్నికల అధికారులు శ్రీనివాసమూర్తి, పాత సుధాకర్ తదితరులు అభినందించి, సన్మానించారు.ఏకగ్రీవ ఎన్నిక జగిత్యాల పట్టణంలోని ఇతర సంఘాలకు మార్గదర్శకంగా నిలుస్తుందని, ఇది సభ్యుల ఐకమత్యానికి, సంఘ బలోపేతానికి నిదర్శనమని నూతనంగా ఎన్నికైన సభ్యులు తెలిపారు.రాబోయే రోజుల్లో సంఘ సభ్యుల శ్రేయస్సు కోసం పనిచేస్తామని హామీ ఇచ్చారు. అనుబంధ సంఘాల ఆలోచనల మేరకు పూర్తిస్థాయి కార్యవర్గాన్ని ఏర్పాటు చేసి, త్వరలో నూతన కార్యవర్గ పరిచయ వేదికను నిర్వహిస్తామని వారు తెలిపారు.

మంథని ప్రజల గుండెల్లో స్థానం సంపాదించుకుంటా

◆ఇచ్చిన హామీలను నెరవేర్చి మళ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తా
◆పది సంవత్సరాల్లో చేయని అభివృద్ధి చేసి చూపెట్టాం
◆రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు

మంథని ప్రభాతవార్త:



మంథని నియోజకవర్గ ప్రజలకు ఎన్నికల సమయంలో తాను ఇచ్చిన హామీలను నెరవేర్చిన తర్వాతే తిరిగి ఎన్నికల్లో పోటీ చేస్తా నని అదేవిధంగా మంథని ప్రాంత ప్రజల గుండెల్లో చిరస్థాయిగా స్థానం సంపాదించుకుంటానని రాష్ట్ర ఐటీ మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. బుధవారం మంథని పట్టణంలో వివిధ అభివృద్ధి పనులను రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు కోమటిరెడ్డి వెంకటరెడ్డి లతో కలిసి ప్రారంభించిన అనంతరం ఆయన ఏర్పాటు చేసిన సభలో మాట్లాడారు. గత పది సంవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీ అధికారంలో ఉండి మంథని ప్రాంతానికి ఏమి చేసిందని ప్రశ్నించారు పది సంవత్సరాలు వారు చేయలేని అభివృద్ధిని కేవలం రెండున్నర సంవత్సరాలలోనే తాను చేసి చూపెట్టానని అన్నారు. ఎన్నికల సమయంలో ఈ ప్రాంత ప్రజలకు ఇచ్చిన హామీలు అన్ని నెరవేస్తామని అన్నారు ఇచ్చిన హామీలే కాకుండా అనేక అభివృద్ధి పనులు తాము చేసి చూపెడుతున్నామని. అవగాహన లేని వ్యక్తులు మాట్లాడే మాటలను తాము పట్టించుకోమన్నారు. మంథని నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధికి భవనాల నిర్మాణానికి ఇంత వరకు రూ. 800కోట్లు మంజూరై పనులు జరుగుతున్నాయని అన్నారు. వీటిలో మంథని గోదావరి నదిపై వంతెన బైపాస్ రోడ్డు నిర్మాణం ఆరిందా గ్రామంలో మానేరు నదిపై వంతెన, డబుల్ రోడ్ల నిర్మాణాలు అనేకం ఉన్నాయన్నారు.రెండున్నర సంవత్సరంలో మంతెనగ వర్గానికి 45 ఇందిర మహిళలను మంజూరు చేయడం జరిగింది అన్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో బహుళ జాతి కంపెనీని ఏర్పాటు చేయడానికి అన్ని రకాల చర్యలు తీసుకున్నామని త్వరలో బహుళ జాతి కంపెనీ పనులు ప్రారంభమవుతాయన్నారు. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ పక్షాన ఇచ్చిన ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని ఆయన తెలిపారు. నియోజకవర్గంలోని మహిళలకు స్వయం ఉపాధి కోసం కుట్టు శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసి వారికి కుట్టు మిషన్ అందించే కార్యక్రమం చేస్తున్నాం అని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం తన నిరంతరం కృషి చేస్తానని తనకు తన కుటుంబానికి నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడూ అండగా ఉండాలని కోరారు.

దేశ భవిష్యత్తును మార్చింది మంథని గడ్డ

-రహదారుల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు కేటాయిస్తాం
-న్యాక్ సెంటర్ తో తీరనున్న నిరుద్యోగ సమస్య
-రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

మంథని ప్రభాతవార్త:



భారతదేశ భవిష్యత్తు మార్పు కోసం మంథని గడ్డ చేసిన కృషి మరువలేనిదని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. బుధవారం మంథని పట్టణంలో వివిధ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి శంకుస్థాపనకు ఆయన రాష్ట్ర మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి శ్రీధర్ బాబులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ మంథని ప్రాంతం నుండి ఆరుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికైన పీవీ నరసింహారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా, దేశ ప్రధానమంత్రిగా పనిచేసే భారతదేశ భవిష్యత్తును తీర్చిదిద్దిన మహనీయుడు అని అన్నారు. పీవీ నరసింహారావు చేసిన ఆర్థిక సంస్కరణలు నేటికీ దేశాన్ని ప్రగతి బాట పట్టిస్తున్న అన్నారు. అదేవిధంగా మాజీ స్పీకర్ దివంగత శ్రీపాదరావు ఉమ్మడి రాష్ట్రంలోనే ఆదర్శ స్పీకర్ గా ఉన్నాడని ఆయన అజాతశత్రువు అని కొనియాడారు. అయన అడుగుజాడల్లో తనయుడు శ్రీధర్ బాబు మంథని నియోజకవర్గానికి, రాష్ట్రానికి ఎనలేని సేవలు చేస్తున్నారని అన్నారు. మంథని నియోజకవర్గం రెండు రాష్ట్రాలకు సరిహద్దులు ఉందని ఇక్కడ ప్రధానంగా రహదారులు అభివృద్ధి చెందాలని అన్నారు. రహదారుల అభివృద్ధికి రూ.800 కోట్లు ఆర్ అండ్ బి శాఖ ద్వారా మంజూరు అయ్యాయని ఆయన అన్నారు. మంథని



నియోజకవర్గానికి మరో రూ.800 కోట్లను మంజూరు చేసే విధంగా ముఖ్యమంత్రి వద్ద సిఫారసు చేస్తా అన్నారు. వచ్చే బతుకమ్మ పండుగకు గతంలో కన్న బతుకమ్మ చీరలను మెరుగైన రీతిలో తయారు చేసి మహిళలకు అందిస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి అత్యంత సన్నిహితుడిగా ఉన్న శ్రీధర్ బాబు ద్వారానే తాము క్యాబినెట్ పనులను నిర్వహించుకుంటామని అలాంటి వ్యక్తి మంథని నియోజకవర్గానికి ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం ఈ ప్రాంతానికి చెందిన ప్రజల అదృష్టం అన్నారు. రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి మాట్లాడుతూ గత సంవత్సర కాలం నుండి మంథని నియోజకవర్గానికి రూ. 800కోట్లు వివిధ అభివృద్ధి పనులు రహదారులు వంతెన నిర్మాణానికి కేటాయించడం జరిగిందని తెలిపారు. ఈ పనులు అన్నింటికీ టెండర్ ప్రక్రియ పూర్తి చేశామని పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మరిన్ని అభివృద్ధి పనుల కోసం అవసరమైన నిధులను కేటాయిస్తామన్నారు. నిజామాబాద్, కరీంనగర్ తర్వాత మంథనిలోనే న్యాక్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈ సెంటర్ ద్వారా అనేక మంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. ఆరు నెలల్లో ఇక్కడ న్యాక్ సెంటర్ ప్రారంభం అయ్యేవిధంగా పనులు ప్రారంభిస్తామని తెలిపారు. మంథని ప్రాంత అభివృద్ధికి తను శాఖ ద్వారా పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ సమావేశంలో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీకృష్ణ, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ ఐత ప్రకాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ కోయశ్రీ హర్ష, మంథని మున్సిపల్ చైర్మన్ ఓడ్నాల శ్రీనివాస్, వైస్ చైర్మన్ రెడ్డి, సహేందర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కుడుదుల వెంకన్న, సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, విద్యుత్ సలహా మండలి సభ్యుడు శశి భూషణ్ కాచే, ఆర్టిఏ సభ్యుడు మంథని సురేష్ తో పాటు డివిజన్లోని ప్రజాప్రతినిధులు అధికారులు పాల్గొన్నారు.

జేఎన్టీయూలో విజయవంతంగా ముగిసిన జాతీయస్థాయి హ్యాకథాన్

రామగిరి ప్రభాతవార్త మంథని జెఎన్టియు ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గత 36 గంటల పాటు నిర్వహించిన జాతీయ స్థాయి హ్యాకథాన్ బుధవారం విజయవంతంగా ముగిసింది. హ్యాకథాన్ లో మొత్తం 45 టీంల్లో 188 మంది, బయటి కళాశాలల నుంచి 45 మంది మంది విద్యార్థులు పాల్గొని విజయవంతం చేశారు. కళాశాల ఆవరణలో ఆన్లైన్ పద్ధతిలో జరిగిన హ్యాకథాన్ లో ఎఐ అండ్ డిటాసైన్స్, ఇండస్ట్రీయల్ ఆటోమేషన్, డిజిస్టర్ మేనేజ్మెంట్, హెల్త్కేర్, ఎనర్జీ, స్మార్ట్ సిటీలు, వ్యవసాయం, పర్యావరణం, మైనింగ్ అండ్ సిద్ధి ప్రాజెక్టులను సమర్పించారు. ఇందులో అత్యుత్తమ ప్రాజెక్టును సమర్పించిన మందని జెఎన్టియు కళాశాల విద్యార్థుల రెస్క్యూ విజన్ ప్రాజెక్టుకు ప్రదమ బహుమతి (3000), ద్వితీయ బహుమతి మందని జెఎన్టియు విద్యార్థుల ఎఐపవర్డ్ ఇన్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ యూజింగ్ మల్టీ కెమెరా వీడియో అనాలిటిక్స్ ప్రాజెక్టుకు (2000), పెద్దపల్లికి చెందిన మదర్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థుల అగ్రికల్చర్ కనెక్ట ప్రాజెక్టుకు మూడవ బహుమతి కార్యక్రమంలో వైస్ (1000) నగదు. అందజేశారు. ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిదిగా హాజరైన ప్రిన్సిపాల్ బి విష్ణువర్ధన్ విజేతలను అభినందించి నగదు పారితోషికాన్ని అందజేశారు. ఈకార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎం ఉదయ్ కుమార్, కన్వీనర్ డాక్టర్ ఏ తిరుపతి, ప్యాకల్టీ కోఆర్డినేటర్స్ కె,శ్రీనివాస్ రావ్, ఎన్, వంశీకృష్ణ, వి నవ్య. స్టూడెంట్ కోఆర్డినేటర్స్ ఎన్, సాయిశ్రీజ, ఎం,వికాస్ పాల్గొన్నారు.

ప్రజల వద్దకే ప్రభుత్వం...
గ్రామాల అభివృద్ధి లక్ష్యం

- పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెకు ప్రజాపాలన కార్యక్రమానికి శ్రీకారం
-మూడు గ్రామాల్లో రూ. 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానల ప్రారంభం
- ప్రజలతో ముఖాముఖి కార్యక్రమంలో బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్

సైదాపూర్, ప్రభాత వార్త:





పల్లె పల్లెకు పొన్నం అన్న - పల్లె పల్లెకు ప్రజాపాలన కార్యక్రమాన్ని సైదాపూర్ మండలంలోని దుద్దెనపల్లి గ్రామంలో రాష్ట్ర బిసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రారం భించారు. మండలంలోని దుద్దెనపల్లి, వెన్నంపల్లి, ఏక్లాస్పూర్ గ్రామాల్లో రూ. 20 లక్షలతో నిర్మించిన పల్లె దవాఖానలను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఆరెపల్లి గ్రామంలో మహిళా సంఘం భవనాన్ని ప్రారంభించారు. దుద్దెనపల్లి, వెన్నంపల్లి, ఏక్లాస్పూర్, సోమారం, గర్రెపల్లి, ఆరెపల్లి గ్రామాల్లో సర్పంచులు మ్యాకల స్వప్న, కందుల అనిత, మొలుగురి చిరంజీవి, మేకల భాగ్యలక్ష్మి, ఉడిగ విజయ, వర్నే లావణ్య, మాచమల్ల శ్రీకాంత్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో పాల్గొని నేరుగా గ్రామస్తుల సమస్యలను తెలుసుకున్నారు. ఆయా సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని స్వయంగా సందర్శించి, ప్రజల సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకుంటామని తెలిపారు. ప్రతి మండలంలో వరుసగా గ్రామాలను సందర్శించి గ్రామసభలు నిర్వహిస్తామన్నారు. గ్రామాల్లో ఉన్న సమస్యలను ప్రజలు లిఖితపూర్వకంగా అందజేయాలని, ప్రతి సమస్యను రికార్డు చేసి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. విద్య, వైద్యం, వ్యవసాయం, గ్రామీణ ఉపాధి, మౌలిక వసతులు, సంక్షేమం తదితర అంశాలపై గ్రామాల వారీగా సమీక్ష చేస్తామన్నారు. కొన్ని సమస్యలకు తక్షణ పరిష్కారం, మరికొన్నింటికి దీర్ఘకాలిక పరిష్కారం అవసరమవుతుందని, సమస్య తీవ్రతను బట్టి ప్రభుత్వ స్థాయిలో చర్యలు చేపడతామని తెలిపారు. ముఖ్యంగా ఇరిగేషన్కు సంబంధించిన దీర్ఘకాలిక సమస్యలపై రాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి, కేబినెట్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హత ఉన్న ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ప్రయోజనం అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, నేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు సంక్షేమ పథకాలు అందేలా చూస్తామన్నారు. రైతులకు ఆయిల్ఫామ్ సాగుపై అవగాహన కల్పించి, ప్రత్యామ్నాయ ఆదాయ మార్గాలను ప్రోత్సహిస్తామని పేర్కొన్నారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రతి ఇంటికీ చేరువ చేయడంపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. సబ్సిడీ, రుణ సదుపాయాలను ప్రజలకు వివరించి, అర్హులైన వారికి మేలు చేకూరుస్తామని తెలిపారు. ప్రజాపాలన అంటే కార్యాలయాల్లో కూర్చొని పాలన చేయడం కాదని, ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని పరిష్కరించడమే నిజమైన ప్రజాపాలన అని స్పష్టం చేశారు. ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అర్హత ఉన్న ఒక్క ఓటు కూడా తొలగిపోకుండా కాంగ్రెస్ కార్యకర్తలు అప్రమత్తంగా పనిచేయాలని సూచించారు. ఓటర్లకు సంబంధించి వచ్చిన నోటీసులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఓటరుకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత కీలకమని, అర్హత ఉన్న ప్రతి పౌరుడి ఓటు హక్కును కాపాడటం మనందరి బాధ్యతని పేర్కొన్నారు. ఎన్నికల ప్రక్రియపై ప్రజల్లో ఉన్న అనుమానాలు, అభ్యంతరాలను ప్రజాస్వామ్య పద్ధతిలో సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు. ప్రజల సమస్యలు పరిష్కరించడమే లక్ష్యంగా, గ్రామం నుంచి రాష్ట్రస్థాయి వరకు సమన్వయంతో ముందుకు వెళ్తామని, పల్లె పల్లెకు ప్రజాపాలన - పల్లె పల్లెకు పొన్నం ద్వారా నిరంతరం ప్రజల మధ్యే ఉంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపుతానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశ్విని తానాజీ వాఖడే, ఆర్డీవో జలకుమారి, డీఎంహెచ్వో రాజగోపాల్, డీఆర్డీవో గీత, జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ దంత సుధాకర్, మండల పార్టీ అధ్యక్షుడు చాడ కొండాల్ రెడ్డి, సీనియర్ నాయకులు గుండారం శ్రీనివాస్, తహశీల్దార్ గుర్రం శ్రీనివాస్, ఎంపీడీవో యాదగిరి, ఏవో వైదేహి, జిల్లా, డివిజన్, మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

మాటల్లో మగతనం కాదు.. అభివృద్ధిలో దమ్ము చూపించండి

32 నెలల పాలనపై శ్వేతపత్రం విడుదల చేయండి

చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు అక్కెన పెల్లి కరుణాకర్ సవాల్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



చొప్పదండి నియోజకవర్గంలో రామడుగు మండలంలో స్థానిక ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం వారు మాట్లాడుతూ, చొప్పదండి నియోజకవర్గం అభివృద్ధి చేసే మగతనం నాకే ఉందని, నేనే మొగుడ్ని చొప్పదండి అభివృద్ధి చేస్తా.. బిఆర్ఎస్ నా కొడకల్లారా రికార్డ్ చేసుకుని గ్రూపులలో పెట్టుకొని అని దూషిస్తూ కార్యకర్తలను బెదిరిస్తూ మాట్లాడడం తన విజ్ఞతకే వదిలేస్తున్నామని, బోయినపల్లి మండల బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అక్కెనపల్లి కరుణాకర్ మాట్లాడుతూ అయ్యా మేడిపల్లి సత్యం నారాయణపురం ముంపు గ్రామంలో ప్రకటించమని, ఉద్యమం చేస్తే అక్రమ కేసులు పెట్టి అణిచివేస్తూ ఉన్నారు. కాబట్టి అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి.ఎన్నికల ప్రచారంలో ముందు నారాయణపూర్ గ్రామం ఎమ్మెల్యేగా గెలిచిన వెంటనే, ప్రకటిస్తామని హనుమాన్ టెంపుల్ మీద ప్రమాణం చేసి మాట తప్పడమే కాకుండా ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు పెట్టడం ఎమ్మెల్యే కి సరి అయినది కాదని అన్నారు. గర్షకుర్తి గ్రామాన్ని నెల రోజుల్లో మండలంగా ప్రకటిస్తానని, బోనియిపల్లి మండలంలోని మిడ్ మానేరు ముంపు గ్రామాల ప్రజలకు ఐదు లక్షల ప్యాకేజీ ప్రకటిస్తా అని ఎన్నికల ముందు ప్రచారంలో ఎన్నో హామీలు ఇస్తూ ప్రజలను నమ్మబలికి, అధికారంలో వచ్చిన మీరు మీ పనితీరును ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెట్టి ఇబ్బంది పెడతా ఉన్నారు.మాజీ ఎమ్మెల్యే సుంకే రవి శంకర్ చొప్పదండి నియోజకవర్గానికి 100 పడకల ఆసుపత్రి, చొప్పదండిని మున్సిపాలిటీగా ప్రకటించి, ఒక కోటి 20 లక్షలతో చొప్పదండి కేంద్రాన్ని అభివృద్ధి చేసి సెంట్రల్ లైటింగ్ పెట్టడం జరిగింది.మోతే రిజర్వాయర్ కు ప్రత్యామ్నాయంగా 250 కోట్లతో 25వేల అయకట్టు నిర్మించడం జరిగింది.మిషన్ కాకతీయ ద్వారా చెరువుల పూడిక తీసి రైతులను ఆదుకోవడం జరిగింది. మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ త్రాగునీరు ఇచ్చి ప్రజలను ఆదుకోవడం జరిగింది చొప్పదండి నియోజకవర్గంలో దాదాపుగా 100 గ్రామపంచాయతీలు, 50 పల్లె దవాఖానాలు వాటికి భవనాలు పట్టించారు.అదే విధంగా రైతు వేదికలను, మహిళా సంఘాల భవనాలు, కుల సంఘ భవనాలు, ఇలా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా, రోడ్ల నిర్మాణాలు, రామడుగులో బ్రిడ్జిలు, కోడిమ్యాల, బోయినపల్లి, స్తంభంపల్లి, కొదురుపాకలో, బ్రిడ్జిలు నిర్మించడం జరిగింది.ఇట్లా చెప్పుకుంటూ పోతే ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు చొప్పదండి నియోజకవర్గం వ్యాప్తంగా సుమారుగా 1800 కోట్లతో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లడం జరిగింది.మరి మీరు చొప్పదండి అభివృద్ధి చేసే మొగోన్ని నేనే అని ప్రగల్భాలు పలికే ఎమ్మెల్యే చొప్పదండి నియోజకవర్గానికి ఇప్పటివరకు ఎన్ని నిధులు తీసుకువచ్చారు.ఏం అభివృద్ధి చేశారు ఒక శ్వేత పత్రం విడుదల చేయాలని, ఎన్ని వందల కోట్ల నిధులు తీసుకొచ్చారు. చొప్పదండిలో ఏ ఏ అభివృద్ధి కార్యక్రమాలు చేశారో 32 నెలలలో మీరు చేసిన అభివృద్ధిపై మీరు తీసుకొచ్చిన నిధులపై శ్వేత పత్రం విడుదల చేయాలని బోయిన్పల్లి మండల కేంద్రం నుండి ఎమ్మెల్యే సత్యం గారిని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.అధికారంలోకి వచ్చి 100 రోజులలో అమలు చేస్తా, అన్న హామీలు రెండు లక్షల ఉద్యోగాలు, రైతు భరోసా, రైతు ఇన్సూరెన్స్, రైతు రుణమాఫీ, రైతులకు యూరియ, మహాలక్ష్మి పథకం 2500, కల్యాణ లక్ష్మి తులం బంగారం, ఇక చెప్పుకుంటూ పోతే ఏది కూడా మీకు ప్రజలకు పరిపాలన చేసే చేతకాక, ఈరోజు రైతు ఇన్సూరెన్స్ డబ్బులను కూడా కట్టకపోవడంతో రైతులకు నష్టం చేస్తూ రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తానని, నిరుద్యోగులను మోసం చేస్తూ చేయూత పింఛన్లు ఇస్తాను ఇప్పటివరకు దిక్కులేని పరిస్థితి. ఇకనైనా మీ మాట తీరును మార్చుకొని చొప్పదండి నియోజక వర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టాలని మీరు చేసిన ఇప్పటివరకు అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేస్తారు. బిఆర్ఎస్ పార్టీ ప్రజల పక్షాన నిరంతరం ప్రజా సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు మా పోరాటం రాలేదని హెచ్చరిస్తున్నాం.కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి కట్ట లింగయ్య, కన్నం సాగర్, బత్తిని కమలాకర్, పెగ్గర్ల శేఖర్, అక్కెనపల్లి అజయ్ తదితరులు పాల్గొన్నారు .

బతుకమ్మ తెప్ప నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు

వేములవాడ టౌన్ ప్రభాత వార్త



వేములవాడ పట్టణంలోని 13వ వార్డు పరిధిలోని కట్ట కాలువ వద్ద బతుకమ్మ తెప్ప నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు, వార్డు కౌన్సిలర్ మూడపల్లి నిలమ్మతో కలిసి బుధవారం భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతికి ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సమయంలో మహిళలకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సౌకర్యవంతంగా బతుకమ్మలను నిమజ్జనం చేసేందుకే ఈ తెప్పను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వేములవాడ పట్టణ అభివృద్ధిలో అన్ని విధాలుగా సహకరిస్తున్న స్థానిక శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కు అయన వార్డు ప్రజల తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. నిబంధనలకు లోబడి నిర్ణీత సమయంలో పనులను పూర్తి చేయాలని సూచించారు.ఈ భూమి పూజ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్, కౌన్సిలర్లు అన్నారం శ్రీనివాస్, కొండ రాజశేఖర్, కొక్కుల బాలకృష్ణ, తోట రాజు, కాశ శ్రీనివాస్, ఎల్ల శ్రీనివాస్, మైలారం శ్రీనివాస్, మున్సిపల్ కమిషనర్ లోకేష్, మున్సిపల్ ఏఈ అనన్య, టీఓ అన్వేష్ పాల్గొని పనుల వివరాలను పరిశీలించారు. అలాగే కోఆప్షన్ సభ్యులు పీర్ మహమ్మద్, కాంగ్రెస్ నాయకులు సంఘ స్వామి యాదవ్, సిరిగిరి శ్రీకాంత్, మూడపల్లి నాగరాజు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు సాయిని అంజయ్య, వెదిర రాజేశంలతో పాటు పలువురు స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొన్న మాజీ తడగొండ సర్పంచ్ చిందం రమేష్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



పుట్టినరోజు సందర్భంగా గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో వారి ఇంటి ఆవరణలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిందం రమేష్ మొక్క నాటారు.మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినీపల్లి మండలం తడగొండ గ్రామంలో తన పుట్టినరోజు సందర్భంగా వారి ఇంటి ఆవరణలో కుటుంబ సభ్యులతో కలిసి మొక్క నాటిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ సర్పంచ్ చిందం రమేష్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నా జన్మదినన్ని పురస్కరించుకోనీ మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ గారు చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ లో పాల్గొని మొక్క నాటడం సంతోషంగా ఉందని తెలిపారు పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ తమ వంతుగా మొక్కలు నాటి భావితరాలకు మంచి భవిష్యత్తును అందించాలని కోరుకుంటున్నాను అని తెలిపారు . ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం అధ్యక్షుడు సింగరి రమేష్, వార్డ్ మెంబర్ బుర్ర రాజు, బొడ్డు రమేష్, చేపూరి మహిపాల్, కట్ట లింగయ్య, మూదం కమలాకర్, చిందం తిరుపతి, శీలం గంగారెడ్డి, చేపూరి గణేష్, చిందం శశి, బోడిగే నవీన్, బీమా తిరుపతి, గుడి మల్లారెడ్డి, గ్రీన్ ఇండియా ఛాలెంజ్ మెంబర్ కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

చందుర్తిలో ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

చందుర్తి: ప్రభాత వార్త



చందుర్తిమండల కేంద్రంలోని ఛాయా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కెమెరా సృష్టికర్త లూయిస్ డాకురే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి, తెలంగాణ రాష్ట్ర అసోసియేషన్ జెండాను ఆవిష్కరించి రాష్ట్ర గీతాన్ని ఆలపించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు తాళ్లపల్లి మహిపాల్ గౌడ్ మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లకు జీవన వృత్తి కల్పించిన గొప్ప వ్యక్తి లూయిస్ డాకురే అని వారు చేసిన కృషితోనే తమ కుటుంబాలు ఈ స్థాయికి వచ్చామని ఆయన గొప్ప తనాన్ని కొనియాడారు. ఈకార్యక్రమంలో అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు ఆసినిపర్తి కుమార్, ప్రధాన కార్యదర్శి బత్తుల ఉదయ్ కుమార్, కోశాధికారి గుడిసె రమేష్, ఉపాధ్యక్షులు కొడగంటి ప్రశాంత్, సలహాదారులు కైర లింగయ్య, గ్రామ సర్పంచ్ పులి సత్యం, సింగిల్ విండో చైర్మన్ తిప్పని శ్రీనివాస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొట్టె ప్రభాకర్, బీజేపీ నాయకులు మార్త సత్తయ్య, మాజీ కో ఆప్షన్ సభ్యులు బత్తుల కమలాకర్,నాయకులు దారం చంద్రం,దుమ్ము అంజయ్య, పులి నారాయణ, ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

భార్య కు అడ్డంగా దొరికిన ఫోక్ సాంగ్ డాన్సర్ ఈశ్వర సాయి

ఒకే గదిలో ఉన్న ఫోక్ సాంగ్ డాన్సర్లు

ఈశ్వరసాయి, మాధురిఇద్దరిని పట్టుకొని పోలీసులకు

అప్పగించిన ఈశ్వర సాయి భార్య శరణ్య

వేములవాడ టౌన్, ప్రభాతవార్త



వేములవాడ పట్టణంలో ప్రముఖ ఫోక్ సాంగ్‌లో నటించిన ఇద్దరి వ్యవహారం కలకలం రేపింది. ఈశ్వరసాయి, మాధురి రాథోడ్ ఫోక్ సాంగ్ డాన్సర్లు కాగా మారుపాక రెడ్డి భవన్‌లో ఒకే గదిలో ఉన్న సమయంలో ఈశ్వరసాయి భార్య శరణ్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకొని పోలీసులకు అప్పగించిందిరాత్రి సమయంలో ఇద్దరినీ రెడ్‌హ్యాండెడ్‌గా పట్టుకున్న శరణ్య... అనంతరం పోలీసులకు ఫిర్యాదు చేసింది.ఇటీవల విడుదలై ప్రాచుర్యం పొందిన"ప్రమీల ఓ ప్రమీల" పాటల్లో నటించిన వీరిద్దరిని ఈశ్వర సాయి భార్య రెడ్ హ్యాండెడ్ గా పట్టుకుంది.అనంతరం శరణ్య మీడియాతో మాట్లాడుతూతన భర్తకు మాధురి రాథోడ్ గత కొంతకాలంగా మెసేజ్‌లు పంపుతున్న విషయం తన దృష్టికి వచ్చిందని శరణ్య తెలిపింది.ఏడు సంవత్సరాలుగా తన భర్తతో అన్యోన్యంగా కలిసి ఉంటున్నామని, ఈ వ్యవహారంతో తాను తీవ్రంగా కలత చెందినట్లు పేర్కొంది.ఇద్దరినీ ఒకే గదిలో పట్టుకున్న సమయంలో తన భర్త తనను క్షమించి, మరో అవకాశం ఇవ్వాలని వేడుకున్నట్లు శరణ్య వెల్లడించింది.ఈ ఘటనపై శరణ్య వేములవాడ పట్టణ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

ఘనంగా ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవ వేడుకలు

ప్రభాతవార్త కోనరావుపేట



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా కోనరావుపేట మండల కేంద్రంలో క్లిక్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు.మండల అధ్యక్షులు సుదగోని సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆయన జెండా ఎగురవేశారు.ప్రపంచ ఫోటోగ్రఫీకి మార్గదర్శకుడైన లూయిస్ డాగురె జయంతిని పురస్కరించుకొని ఆయన సేవలను స్మరించుకున్నారు. అనంతరం ఫోటోగ్రాఫర్లు, వీడియో గ్రాఫర్లకు స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు సుంకేటి అశోక్‌తో పాటు రమేష్, కిరణ్, శ్రీనివాస్, నవీన్, రాజు, రాజేష్, మదన్, అనిల్, ప్రశాంత్, శేఖర్, సత్యం, మహేష్ తదితర ఫోటో, వీడియో గ్రాఫర్లు పాల్గొన్నారు. మహిళా ఫోటోగ్రాఫర్లు స్వప్న, శ్రావణి కూడా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.ఫోటోగ్రఫీ కేవలం చిత్రం కాదు.. చరిత్రను భద్రపరిచే జ్ఞాపకం అని ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు పేర్కొన్నారు.

పంటల యాజమాన్యం పై అవగాహన కల్పించిన శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి

చొప్పదండి,ప్రభాతవార్త:



రైతు వేదిక చొప్పదండి లో బుధవారం వ్యవసాయ శాఖ, వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ ఆత్మ తరపున రైతులకు శిక్షణ కార్యక్రమం జరిగింది. సమావేశం లో కె వి కే శాస్త్రవేత్త శ్రీనివాస్ రెడ్డి ప్రస్తుత వ్యవసాయ పరిస్థితులు, పంటల యాజమాన్యంపై ,సేంద్రియ వ్యవసాయం లో వివిధ పద్ధతుల గురించి వరి, పత్తి, మొక్కజొన్నలో ఆశించే చీడపీడలు వాటి నివారణ చర్యలపై అవగాహన కల్పించారు. చొప్పదండి వ్యవసాయ సహాయ సంచాలకులు ప్రియదర్శిని మాట్లాడుతూ వరిలో ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న ఏడు సన్న రకాల గురించి, ఫార్మర్ రిజిస్ట్రీ ఫర్టిలైజర్ యాప్ ఎఫ్ ఎఫ్ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మమత గారు, ఆత్మ బీటీఎం స్రవంతి, ఎటిఎం రమ్య, చొప్పదండి మండలం ఏఈవోలు శ్రీమతి రమ్య జ్యోత్స్న, కవిత , భావన , సంపత్, యోగేశ్వర్, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

చిన్ననాటి స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలములోని ఓబులాపురం గ్రామంలో ఇటీవల మరణించిన మిత్రుడి కుటుంబానికి చిన్ననాటి స్నేహితులు ఆపన్నహస్తం అందించారు. గ్రామానికి చెందిన సబ్బెర చంద్రయ్య ఇటీవల మృతి చెందారు. చంద్రయ్య మొదటి నుంచి పేద కుటుంబానికి చెందిన వ్యక్తిగా స్నేహితులు తెలిపారు. ఆయన మృతితో కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయం తెలుసుకున్నారు. దీంతో చిన్ననాటి స్నేహితులు బుధవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం తమ వంతుగా 20 వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి అధైర్యపడవద్దని సూచించారు. చంద్రయ్య కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఆపద సమయంలో తమకు అండగా నిలిచిన స్నేహితులకు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

మానవత్వం చాటుకున్న గ్రామస్తులు

బాధిత కుటుంబానికి 90 వేల ఆర్థిక సాయం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని అనంతారం గ్రామస్తులు మానవత్వం చాటుకున్నారు. గ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణ కుటుంబానికి చెందిన బత్తిని లలిత ఏడాది కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఆమె భర్త తిరుపతి రోజువారీ కూలీ పనులు చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నారు. భార్య అనారోగ్యానికి చికిత్స చేయించేందుకు ఆర్థిక ఇబ్బందులు ఎదురవడంతో కుటుంబ సభ్యులు గ్రామ పెద్దలను ఆశ్రయించారు. దీంతో స్పందించిన గ్రామ పెద్దలు గ్రామానికి చెందిన నాయీ బ్రాహ్మణ పేద కుటుంబానికి చెందిన బత్తిని తిరుపతి భార్య లలిత అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని గ్రామంలోని వివిధ గ్రూపుల్లో సమాచారం అందించారు. తోచినంత ఆర్థిక సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామ పెద్దల విజ్ఞప్తికి స్పందించిన గ్రామస్తులు, యువత, వివిధ వర్గాల ప్రజలు తమకు తోచినంత ఆర్థిక సహాయాన్ని అందించారు. ఇలా సేకరించిన రూ. 90 వేల మొత్తాన్ని బుధవారం గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ వోల్లాల రజిత వెంకటేశం ఆధ్వర్యంలో బాధిత కుటుంబానికి బుధవారం అందజేశారు. ఈ కార్యక్రమంలోఉప సర్పంచ్, మాజీ సర్పంచులు, మాజీ ఉప సర్పంచులు, మాజీ ఎంపీటీసీ సభ్యులు, వివిధ కుల సంఘాల అధ్యక్షులు, గ్రామస్తులు, యువత తదితరులు పాల్గొన్నారు.

ఫోటోగ్రాఫర్లకు ఘన సన్మానం

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం చొప్పదండి లయన్స్ క్లబ్ అధ్యక్షుడు వల్లాల జగన్ ఆధ్వర్యంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ అసోసియేషన్ అధ్యక్షులు బొడిగె అజయ్, ఉపాధ్యక్షులు నెల్లి శేఖర్, ప్రధాన కార్యదర్శి అనుమల్ల మహేష్, కోశాదికారి సింహాచలం కన్నా సభ్యులను ఘనంగా సన్మానం చేశారు కార్యక్రమానికి హాజరైన లయన్స్ క్లబ్ సభ్యులు సెక్రటరీ దూస రాము, డిస్ట్రిక్ట్ క్యాబినేట్ ట్రెజరర్ కొల్లూరి ఆనందం డిస్ట్రిక్ట్ క్యాబినేట్ సెక్రటరీ వల్లాల కృష్ణహరి మాట్లాడుతూ ఫోటోగ్రఫీ రంగంలో ఎందరో యువకులు జీవనం సాగిస్తున్నారని పెరుగుతున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానానికి అనుగుణంగా ఫోటోలు తీస్తూ చిరస్థాయి జ్ఞాపకాలుగా తీస్తున్న చిత్రాలు ఎంతో మధుర జ్ఞాపకాలను మిగులుస్తున్నాయని పేర్కొన్నారు. ఫోటోగ్రఫీ రంగంలో వారు చేస్తున్న సేవలు గుర్తింపుగా సన్మానించుకోవడం ఆనందంగా ఉందని పేర్కొన్నారు. ఇ కార్యక్రమంలో పాస్ట్ ప్రెసిడెంట్ తొడుపునూరి సత్యానారాయణ, డిస్ట్రిక్ట్ మైక్రో మెంబర్స్ మహేశుని మల్లేశం, కొల్లూరి జితేందర్, పాస్ట్ జెడ్ సి చింతల రవి, ఫోటో అసోసియేషన్ సభ్యులు వడ్లూరి శశి సిరిపురం శ్రీనివాస్, సామల కిషోర్, బొడిగె వెంకటేష్, సుధాకర్, ప్రవీణ్, తదితరులు పాల్గొన్నారు.

సహకార సంఘ సభ్యునికి ఆర్థిక సహాయం

చొప్పదండి,ప్రభాతవార్త:



ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం లిమిటెడ్ చొప్పదండి యొక్క సంఘ సభ్యుడైన బత్తిని రవి ఇటీవల అనారోగ్యంతో మరణించినందున అతని కుటుంబ సభ్యులను పరామర్శించి సంఘం తరపున అతని భార్యకు 15 వేల రూపాయలు ఆర్థిక సహాయం సంఘ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాసరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో పాలకవర్గ సభ్యులు నిజానపురం చందు, కొట్టే చందు, లింగంపల్లి దేవదాస్, మారు తిరుపతిరెడ్డి తో పాటు నాయకులు పాల్గొన్నారు.

సర్పంచుల ఫోరమ్ అధ్యక్షునికి సన్మానం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నికైన ఇల్లంతకుంట గ్రామ సర్పంచ్ మామిడి రాజును గ్రామస్తులు ఘనంగా సన్మానించారు. బుధవారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు సర్పంచ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. మండల సర్పంచుల ఫోరం అధ్యక్షునిగా ఎన్నిక కావడం గ్రామానికి గర్వకారణమని పేర్కొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు. గ్రామ సమస్యల పరిష్కారంతో పాటు మండల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు సలీం, లక్ష్మ ణ్, మొబిన్, కనుకయ్య, బాలయ్య, శ్రీకాంత్, నర్సింహా రెడ్డి, నర్సయ్య, శ్రీనివాస్ ఉన్నారు.



శ్రీ మహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి భూమి పూజ

చందుర్తి,: ప్రభాతవార్త



చందుర్తి మండలం మల్యాల గ్రామంలో శ్రీ మహాలక్ష్మి ఆలయ పునర్నిర్మాణానికి గ్రామస్తులు బుధవారం భూమి పూజ చేశారు. అర్చకులు కందాలై వెంకటరమణా చార్యులు వేదమంత్రోచ్ఛారణాల మధ్య బుధవారం వేకువ జామున శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ ఎన్నో సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ మహాలక్ష్మి ఆలయం వెంగళరావు చెరువు కట్ట సమీపంలో ఉంది. ప్రస్తుతం శిథిలావస్థకు చేరడంతో గ్రామ పాలకవర్గం ప్రజల ఐక్యతతో ఆలయం పునర్నిర్మాణం చేయుటకై వెంకటేశ్వర స్వామి దేవస్థానం దగ్గర మైసమ్మ గుడి పక్కన నూతన మహాలక్ష్మి ఆలయ నిర్మాణానికి భూమి పూజ చేశారు. దేవాలయ నిర్మాణం వేగవంతంగా పూర్తి చేయడం జరుగుతుందని త్వరలోనే దేవుడి ప్రతిష్టాపన కార్యక్రమాన్ని సైతం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాందాల శారద, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ప్రజలు, భక్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు .

పౌష్టికాహారంతోనే చిన్నారులకు ఆరోగ్యం

సర్పంచ్ నరేష్ నాయక్

కోనరావుపేటరూరల్ ప్రభాతవార్త:



చిన్నారులకు పౌష్టికాహారం అందించినప్పుడే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని సర్పంచ్ బానోత్ నరేష్ నాయక్ సూచించారు. బుధవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావుపేట మండలం భూక్యారెడ్డి గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో బాలలకు అక్షర అభ్యాస కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి చదువుతోపాటు అంగన్వాడి కేంద్రంలో బాలలకు పౌష్టిక ఆహారము, బాలామృతం అందిస్తునారన్నారు. బాలలతోపాటు గర్భిణీలు, బాలింతలకు పౌష్టికహారం అయిన పాలు, గుడ్లు ఇతర ఆహారపు పదార్థాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నది, వీటి ద్వారా తల్లి, శిశువులు ఆరోగ్యంగా ఉంటారని, అమ్మ ప్రేమలాంటి అంగన్వాడీ కేంద్రాల్లో మంచి ఆరోగ్యం ఉందన్నారు. అంగన్వాడి టీచర్ లక్కం సంతోష, వార్డు సభ్యురాలు లకావత్ సరిత, సిఏ రాజేశ్వరి, తల్లులు పాల్గొన్నారు.

జమ్మికుంట ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే దీక్ష చేపట్టిన జిపి కార్మికులు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;

తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా బుధవారం రోజున మండల అధ్యక్షుడు ఎండిగా రవీందర్రావు అధ్యక్షతన మండల ఎంపీడీవో కార్యాలయం ముందు రిలే దీక్ష నిర్వహించారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం తమ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన విధంగా పంచాయతీ సిబ్బంది పర్మనెంట్ చేయాలని, పంచాయతీ సిబ్బందిని అందర్నీ రెండో పి ఆర్ సి లో గుర్తించాలని కనీస వేతనం 26వేల రూపాయలు నిర్ణయించాలనీ, జీవో 51 సవరణ మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, ముఖ్యమంత్రి ఇచ్చిన హామీల ప్రకారం గ్రీను ఛానల్ ద్వారా కార్మికుల అకౌంట్లో వేతనాలు ప్రతి నెల 1వ తేదీ నాడు నేరుగా జమ చేయాలనీ, ఆన్లైన్లో నమోదు కాని పేర్లను నమోదు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలని, 20 లక్షల ప్రమాద బీమా కల్పించాలనీ జిపి కార్మికులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవీందర్రావు కోశాధికారి మ్యాకమల్ల రాము గౌరవ అధ్యక్షులు పెరుగు అశోక కమిటీ సభ్యులు సంపత్ రాజయ్య మొగిలి బాబు సంజీవ్ రాజ కొమురయ్య ఉమా వనిత మానస సరోజన సారయ్య సుమారు 50 మంది కార్మికులు పాల్గొన్నారు.